అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం 13-7-2023
www.navatelangana.com
సంపుటి : 9 | సంచిక : 144 | Published fromKarimnagar, Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు | వెల : 6.50



కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దందాను అరికట్టాలి
ప్రభుత్వ విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్
- రాష్ట్ర వ్యాప్త బంద్ విజయవంతం
- మంత్రుల నివాస సముదాయాల ముట్టడి ఉద్రిక్తం
- నాయకులను అరెస్టు చేసిన పోలీసులు
- ఖమ్మంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దౌర్జన్యం

అరెస్టులపై నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు

వివరాలు 9లో..

మరోసారి విద్వేష ప్రసంగాలు
ఢిల్లీ స్టేడియం వేదికగా విషం చిమ్మిన హిందూ మతోన్మాదులు



న్యూఢిల్లీ : మైనారిటీ ముస్లింలపై హిందూ మతోన్మాద శక్తులు మరోసారి విషం చిమ్మాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలోని తల్కతోరా స్టేడియం ఇందుకు వేదికైంది. విహెచ్‌పీ నేత తొగాడియా సహా పలువురు నాయకులు ఆ స్టేడియంలో రెచ్చగొడుతూ ఉపన్యాసాలు చేశారు.

'మనం పారిపోకూడదు లేదా చనిపోకూడదు. మన కాలును వారి ఛాతిపై పెట్టి గుణపాఠం చెప్పాలి' అని వీహెచ్‌పీ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా చెప్పారు. సభకు హాజరైన మతోన్మాదులు తొగాడియా ప్రసంగాన్ని హర్షధ్వానాలతో స్వాగతించారు. దేశంలో ముస్లింల జనాభాను పెరగనివ్వబోమంటూ నినాదాలు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంపై తొగాడియా విశ్వాసం ప్రకటించారు. రామమందిర నిర్మాణం జరుగుతోందని, ఉమ్మడి పౌరస్మృతి బిల్లు ఒక రూపం సంతరించుకుంటోందని, లోక్‌సభ ఎన్నికలకు ముందే జనాభా నియంత్రణ బిల్లు కూడా సిద్ధమవుతుందని ఆయన తెలిపారు.

ఈ నెల 9న స్టేడియంలో అంతరక్షత్రియ హిందూ పరిషత్ ఏర్పాటుచేసిన విరాట్ హిందూ సమ్మేళన్‌లో కరడుకట్టిన హిందూత్వ వాదులు ప్రసంగిస్తూ ముస్లింలు జిహాద్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. హిందువులు పోరాడితే జిహాదీ పరాజయం పాలవుతుందని చెప్పారు. అయితే మానవత్వం, క్షమాగుణం హిందువుల బలహీనతలని తెలిపారు. ఎవరైనా మన చెంప మీద కొడితే కొట్టిన చేతులు నరకాలని సమీక్షా సింగ్ పిలుపునిచ్చారు. ముస్లింలను పరోక్షంగా ప్రస్తావిస్తూ భారత లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను పునర్నిర్మించాలన్నది వారి దురుద్దేశపూరిత లక్ష్యమని చెప్పారు. అయితే అఖండ హిందూ భారత్ ఏర్పాటు మన లక్ష్యమని హిందువులను ఉద్దేశించి అన్నారు.

పల్లెలు కంపు కొడుతున్నాయ్
ఆ పనికెవ్వరూ రావట్లేదు

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి
- సమ్మె విరమించేలా చూడండి
- తీర్మానాలు చేస్తున్న గ్రామ పంచాయతీలు
- అధికారులకు, కలెక్టర్లకు సర్పంచుల లేఖలు
- ప్రమాదాల బారిన తాత్కాలిక సిబ్బంది

'గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నారు. పల్లెలు కంపుకొడుతున్నాయి. అధికారులేమో ప్రత్యామ్నాయంగా తాత్కాలిక సిబ్బందిని పెట్టి పనిచేయించాలని ఆదేశిస్తున్నారు. ఊర్లల్లోనేమో ఆ పని చేసేందుకు ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదు. ఒక్కరిద్దరు ముందుకొచ్చినా రోజుకు వెయ్యి రూపాయల దాకా అడుగుతున్నరు. అంత ఇచ్చే స్థితిలో పంచాయతీలు లేవు. దయచేసి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడండి. వారిని వెంటనే విధుల్లో చేరేలా చూడాలని మనవి చేసుకుంటాము' అని నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం యన్మనబెట్ల సర్పంచి ఎంపీడీఓకు లేఖ రాశారు. అలాంటి అంశాలతోనే నల్లగొండ జిల్లాలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన నేలకొండపల్లి సర్పంచి కుంభం శ్రీనివాస్‌గౌడ్ ఏకంగా ఆ జిల్లా కలెక్టర్‌కే లేఖ రాశారు. ఆ పంచాయతీలోని కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ తీర్మానం చేశారు. మరోవైపు అక్కడక్కడా నియమించిన తాత్కాలిక సిబ్బంది ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ కార్మికులను పిలిచి చర్చించాలి.. సమస్యలను పరిష్కరించాలి అనే సోయి మరిచి రాష్ట్ర సర్కారు వ్యవహరిస్తున్నది. గత సమ్మెల సందర్భంగా వ్యవహరించిన ఒంటెద్దు పోకడనే ప్రదర్శిస్తున్నది. సర్కారు ఇట్లాగే వ్యవహరిస్తే పోరాటాన్ని ఉధృతం చేస్తామనీ, చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తామని జేఏసీ హెచ్చరిస్తున్నది.



చేత్త ఎత్తుతున్న సర్పంచ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలున్నాయి. రాష్ట్ర సర్కారు జీతాలు చెల్లిస్తున్న లెక్కల ప్రకారం 36,500 మంది గ్రామపంచాయతీ కార్మికులున్నారు. కానీ, 50 వేలకుపైగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో 90 శాతానికిపైగా దళితులే ఉన్నారు. మోరీలు ఎత్తిపోయడం, చెత్త సేకరించడం, తడి, పొడి చెత్తలను వేరుచేయడం, కంపోస్టు ఎరువు తయారీ, రోడ్లు ఊడ్చటం, మొక్కలకు నీళ్లు పట్టడం, కుక్కలు, పిల్లులు చనిపోతే తీసుకెళ్లి ఊరుబయట పడేయటం లాంటి పనులెన్నింటినో చేస్తున్నారు. ఒక్కరి పేరుతో వస్తున్న రూ.9,500 వేతనాన్ని ఇద్దరు, ముగ్గురు పంచుకుంటున్నారు. దీంతో వారికి వేతనం నాలుగైదువేల రూపాయలకు మించడం లేదు. అంటే రోజుకు వారీ కూలి రూ.200 కూడా గిట్టడం లేదు. దీంతో పూటగడవటం కష్టమవుతున్నది.

జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ.19,500 ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ ...2లో

తాత్కాలికం..ప్రమాదభరితం

పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల రాష్ట్ర సర్కారు కఠినంగా వ్యవహరిస్తున్నది. కొన్ని గ్రామాల్లో ప్రత్యామ్నాయ సిబ్బందికి రోజువారీగా ఎక్కువ కూలీ ఇస్తామని చెప్పి పనుల్లోకి తీసుకుంటున్నారు. అయితే, ఆ పనుల పట్ల అవగాహన లేని వాళ్లు ప్రమాదాల బారిన పడుతున్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం దేశాయిపేటలో తాత్కాలిక సిబ్బంది అయిన నల్లవెల్లి సురేశ్ ట్రాక్టర్‌ను సైడ్‌కాలువలో పడేశాడు. దీంతో అతని ఛాతీకి బలమైన గాయం అయింది. అతన్ని హుటాహుటిన హన్మకొండ ఆస్పత్రికి తరలించారు. ఆదిలాబాద్ జిల్లా వాంకిడి మండలం చౌహాన్‌గూడలోనూ తాత్కాలిక సిబ్బందిలో ఒకరు కరెంట్‌షాక్‌కు గురయ్యాడు. అతని పరిస్థితి విషమంగా ఉంది. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కృష్ణాపురం గ్రామంలో డ్రైవర్ ట్రాక్టర్‌ను చెరువులోకి తీసుకెళ్లాడు. ఇవి కొన్ని మాత్రమే. పనిపై అవగాహన లేని తాత్కాలిక సిబ్బందితో ప్రమాదాలు కోకొల్లలుగా జరుగుతున్నాయి.



మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాల్సిందే
చాకిరీకేనా.. పర్మినెంట్‌కు వాళ్ళ అర్హులు కారా?
- ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలి
- కార్మికుల కష్టార్జితంతోనే తెలంగాణకు పేరు, పట్టణాలకు అవార్డులు
- హక్కులు కాలరాస్తున్న ప్రధాని మోడీకి గద్దెదిగే రోజులు దగ్గరపడ్డయ్ : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- మున్సిపల్ కమిషనర్, డైరెక్టరేట్ వద్ద భారీ ధర్నా
- వేలాదిగా తరలొచ్చిన కార్మికులు, వర్షంలోనూ ఆగని పోరు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'పట్టణాల్లో చెత్త ఊడుస్తున్నాం..కాల్వల్లోని మురుగు తీస్తున్నాం. ట్రాక్టర్లలోకి చెత్త ఎత్తుతున్నాం. పట్టణాలను శుద్ధి చేస్తున్నాం. ఢిల్లీ, గల్లీ నుంచి ఎవరొచ్చినా ఆ ప్రాంతాన్ని అలంకరిస్తున్నాం. మొక్కలు నాటి వాటిని రక్షిస్తున్నాం. అర్ధరాత్రి నుంచే పనిచేస్తూ ప్రజలు లేచేసరికే పట్టణాలను అద్దం లెక్క చేస్తున్నాం. మా కష్టార్జితం వల్లనే దేశంలోనే తెలంగాణకు మంచి పేరు వచ్చింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులొచ్చినయ్. ఇంత జేస్తున్నా మున్సిపల్ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు పట్టరు?' అని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ నిలదీశారు. 'గొడ్డు చాకిరీకేమో మున్సిపల్ కార్మికులా? పర్మినెంట్‌కు అర్హులు కాదా? ఉద్యోగులకు వేతనాలు పెంచుతరు? సఫాయోళ్లకు ముష్టివేస్తరా? వాళ్లలెక్కకాకపోయినా కనీస వేతనానికైనా నోచుకోవడానికి అర్హులు కారా?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ధర్నా శాంపిల్ మాత్రమేననీ, మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచి పర్మినెంట్ చేయకపోతే ...9లో

మోడీ ఓ నియంత
హిట్లర్‌ను మించి ప్రవర్తిస్తున్నారు
- రాహుల్‌గాంధీపై బీజేపీ సర్కారు కక్షసాధింపు చర్యలు
- సత్యాగ్రహ మౌన దీక్షలో కాంగ్రెస్ నేతల ఆగ్రహం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రధాని మోడీ ఓ నియంతలా వ్యవహరిస్తున్నారని టీపీసీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్‌ను మించి ఆయన ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. రాహుల్‌గాంధీపై బీజేపీ సర్కారు కక్షసాధింపు చర్యలకు నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బుధవారం సత్యాగ్రహ మౌన దీక్షను చేపట్టారు. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షులు శైలజానాథ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, పొన్నాల లక్ష్మయ్య, మల్లు రవి, పొన్నం ప్రభాకర్, రాజయ్య, కోదండరెడ్డి, సునీతారావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సంగిశెట్టి జగదీష్, కుసుమ కుమార్‌తోపాటు డీసీసీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల చైర్మెన్లు, అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలను ఐక్యం చేస్తుంటే, బీజేపీ ప్రభుత్వం బెంబేలెత్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై తమ పార్టీపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఈ రెండు పార్టీలు లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలపడుతున్న తరుణంలో బీజేపీ ఒక కుట్ర పూరితంగా రాహుల్‌గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసిందన్నారు. బీజేపీ వైఖరి ఇలాగే ఉంటే దేశ ప్రజలు సరైన బుద్ధి చెవుతారని హెచ్చరించారు. పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. చిన్న తప్పుకు రెండేండ్ల శిక్ష వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార ...9లో

అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పదోన్నతులు
వారం రోజుల్లో పూర్తి...
- 15 రోజుల్లోగా డిప్యూటీ సివిల్, సివిల్ సర్జన్లకు...
- నెల రోజుల్లో టీవీవీపీ నర్సులకు కూడా ప్రమోషన్లు : అధికారులకు మంత్రి హరీశ్ రావు ఆదేశం
- అడిషనల్ డీఎంఈ పదోన్నతి వయోపరిమితి 64 ఏండ్లకు పెంపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలోని పలు విభాగాలు, పలు కేడర్లలో పనిచేస్తున్న వారికి నిర్దేశించిన వ్యవధిలో పదోన్నతులను కల్పించాలని ఆ శాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బోధనాస్పత్రుల్లో ...9లో

యమున ఉగ్రరూపం
ఢిల్లీలో ఉధృతంగా ప్రవహిస్తున్న నది
- 45 ఏండ్ల తర్వాత ప్రమాదకర స్థాయికి
- అధికారులతో ఢిల్లీ సీఎం అత్యవసర సమావేశం
- ముందు జాగ్రత్త చర్యగా 144 సెక్షన్ విధించిన నగర పోలీసులు

వివరాలు 2లో..



రైతులు ఆలోచించుకోవాలి
ధరణి రద్దన్నరు...మూడు గంటల కరెంట్ చాలన్నరు : మంత్రి కేటీఆర్ ట్వీట్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'కాంగ్రెస్ నోట..రైతులకు రెండో ప్రమాద హెచ్చరిక! కాంగ్రెస్ వస్తే... నిన్న ధరణి తీసేస్తం అన్న రాబందు నేడు మూడు గంటల కరెంట్ చాలు అంటున్నడు. నాడు వ్యవసాయం దండగ అన్నడు చంద్రబాబు..నేడు మూడుపూటలు దండగ అంటున్నడు ఛోటా చంద్రబాబు. మూడు ఎకరాల రైతుకు.. మూడుపూటలా కరెంట్ ఎందుకు అనడం..ముమ్మాటికీ సన్న, చిన్నకారు రైతును అవమానించడమే' అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా బుధవారం ఆయన ట్వీట్ చేశారు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ.. చిన్నకారు రైతు అంటే చిన్నచూపు, సన్నకారు రైతు అంటే సవతిప్రేమ అని ఎద్దేవా చేశారు. నోట్లు తప్ప... రైతుల పాట్లు తెల్వని రాబందును నమ్మితే రైతు నోట్లో మట్టికొట్టుడు ఖాయం.. అన్నదాత నిండా మునుగుడు పక్కా అని ఘాటు విమర్శలు చేశారు. నాడు.. ఏడు గంటలు ఇవ్వకుండా ఎగ్గొట్టిన కాంగ్రెస్, నేడు ఉచిత కరెంట్‌కు ఎగనామం పెట్టేందుకు కుట్రలు చేస్తున్నది. మూడు గంటలతో మూడెకరాల పొలం పారించాలంటే బక్కచిక్కిన రైతు బాహుబలి మోటార్లు పెట్టాలన్నారు. అరికాలిలో మెదడు ఉన్నోళ్లను నమ్ముకుంటే రైతుల బతుకు ఆగమేనని, మరోసారి రాబందు మూడు గంటల మాటెత్తితే..రైతుల చేతిలో మాడు పగలడం ఖాయమన్నారు. 'తెలంగాణ రైతన్నలకు ఇది పరీక్షా సమయం! రైతును రాజును చేసే మనసున్న సీఎం కేసీఆర్ కావాలా? మూడు గంటలు చాలన్న మోసకారి రాబందు కావాలా? తెలంగాణ రైతుల తేల్చుకోవాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

పసలేని వాదనలతో కాలయాపన
ఈడీ చీఫ్‌ను కొనసాగించేందుకు తంటాలు



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు నుండి ఎదురు దెబ్బలు తగిలినప్పటికీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధిపతి ఎస్‌కే మిశ్రాను పదవిలో కొనసాగించేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తోంది. ఇందుకోసం గత రెండు సంవత్సరాలుగా సర్వోన్నత న్యాయస్థానంలో పసలేని వాదనలు వినిపిస్తోంది. తాజాగా ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్)పై సమీక్ష చేయాల్సి ఉన్నదని, ఇందులో మిశ్రా కీలక వ్యక్తి అని, కాబట్టి ఆయన పదవీకాలాన్ని పొడిగించాల్సిన అవసరం ఉన్నదని వాదించింది. ఎఫ్ఏటీఎఫ్ అనేది అంతర్జాతీయ ఉగ్రవాదులకు అందుతున్న ఆర్థిక సాయంపై కన్నేసి ఉంచే విభాగం. ఎఫ్ఏటీఎఫ్‌పై సమీక్ష ఈ సంవత్సరం ప్రారంభంలో మొదలైంది. వచ్చే సంవత్సరం చివరి వరకూ అది ...9లో

బీజేపీ చేతిలో కీలుబొమ్మ
- అది విశ్వసనీయత కోల్పోయింది
- ఈడీపై కాంగ్రెస్ ఎంపీ సుర్జేవాలా మండిపాటు



వివరాలు 9లో..

నవతెలంగాణ

బీజేపీకి విరాళాల వరద

- ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.5271 కోట్లకు పైగా రాక
- ఇతర జాతీయ పార్టీలకు సమకూరింది రూ.1783 కోట్లు
- మూడు రెట్లు ఎక్కువగా దక్కించుకున్న కాషాయ పార్టీ
- ఆరేండ్ల విరాళాలపై ఏడీఆర్ నివేదిక



ఎలక్టోరల్ బాండ్ల ప్రక్రియ బీజేపీకి ఒక అక్షయపాత్రలా తయారైంది. ఇది కోట్ల మేర విరాళాలను అందేలా చేస్తూ ఎన్నికల బరిలో ఆ పార్టీ బలంగా నిలిచేందుకు దోహదపడుతున్నది. మిగతా జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే బీజేపీకే అత్యధిక మొత్తంలో విరాళాలను తెచ్చిపెడుతున్నది. బీజేపీకి 2016 నుంచి 2022 వరకు మిగతా జాతీయ పార్టీల కంటే దాదాపు మూడు రెట్లు అధికంగా నిధులు సమకూరాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2018లో అప్పట్లో కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు తెచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై అనేక సందేహాలూ ఉన్నాయి. దీనిపై సుప్రీంకోర్టులో సైతం పిటిషన్లు పెండింగ్‌లో ఉండటం గమనార్హం.

న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్లు కేంద్రంలోని అధికార బీజేపీకి నిధుల వరదను కురిపిస్తున్నాయి. ఆ పార్టీకి వచ్చిన రాజకీయ విరాళాలల్లో 52 శాతానికి పైగా ఈ ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే వచ్చి చేరాయి. అంటే, కాషాయ పార్టీకి వీటి ద్వారా అందిన మొత్తం రూ.5,271.97 కోట్లుగా ఉన్నది. ఇతర జాతీయ రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా మొత్తం రూ. 1783.93 కోట్లు సమకూరింది. వీటితో పోల్చుకుంటే బీజేపీకి అందిన మొత్తం మూడు రెట్లు అధికం కావటం గమనార్హం.

అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తాజా నివేదికలో ఈ విషయం వెల్లడైంది. 2016-17 నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరాల మధ్య 31 గుర్తింపు పొందిన నమోదిత రాజకీయ పార్టీలకు (ఇందులో ఏడు జాతీయ పార్టీలు, 24 ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి) అందిన విరాళాల గురించి విశ్లేషించి ఏడీఆర్ ఈ నివేదికను రూపొందించింది.

దేశంలోని రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాలను అందించే ప్రక్రియను మోడీ సర్కారు 2018లో తీసుకొచ్చింది. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చే విధానం సులభతరం అయ్యేలో ఆర్థిక చట్టం 2017లోనూ అప్పటి కేంద్రం మార్పులను తీసుకొచ్చింది. 2019లోనూ ఇతర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. కాబట్టి ఈ ఆరేండ్లు అనేది కీలకమని నివేదిక వివరించింది.

బీజేపీకి 52 శాతానికి పైగా బాండ్ల ద్వారానే విరాళాలు

ఏడీఆర్ నివేదిక సమాచారం ప్రకారం.. ఏడు జాతీయ పార్టీలకు అందిన విరాళాల మొత్తం రూ.13,190.68 కోట్లు. మొత్తం విరాళాల్లో ఇది 80 శాతం కావటం గమనార్హం. ఇక 24 ప్రాంతీయ పార్టీలకు అందిన విరాళాల మొత్తం రూ.3,246.95 కోట్లుగా ఉన్నది. జాతీయ పార్టీలలో కేంద్రంలోనూ, ఇటు అనేక రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉన్న బీజేపీకి.. మిగతా జాతీయ పార్టీలతో పోలిస్తే మూడు రెట్ల కంటే అధికంగా నిధులు వచ్చి చేరాయి. పైన చెప్పిన విధంగా ఈ ఆరేండ్లలో బీజేపీకి వచ్చిన మొత్తం విరాళాల్లో ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే 52 శాతానికి పైగా (రూ.5271.97 కోట్లు) సమకూరాయి.

తర్వాతి స్థానంలో కాంగ్రెస్

బీజేపీ తర్వాతి స్థానంలో కాంగ్రెస్ ఉన్నది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఆ పార్టీకి రూ.952.29 కోట్లుగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి అందిన మొత్తం విరాళాల్లో బాండ్ల ద్వారా అందిన మొత్తం 60 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్నది. కాంగ్రెస్ తర్వాతి స్థానంలో పశ్చిమ బెంగాల్‌లో అధికార పార్టీగా ఉన్న ఆలిండియా తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ) రూ.767.88 కోట్లను బాండ్ల ద్వారా సమకూర్చుకోగలిగింది. ఆ పార్టీకి ఇతర మార్గాల్లో అందిన మొత్తం విరాళాల్లో బాండ్ల ద్వారా అందిన మొత్తం దాదాపు 93 శాతం కావటం గమనార్హం.


కార్పొరేట్ విరాళాల్లోనూ బీజేపీకే ఎక్కువ

బీజేపీకి అందిన కార్పొరేట్ విరాళాలు కూడా మిగతా పార్టీలకు అందిన మొత్తం కంటే ఎక్కువగానే ఉన్నాయి. ఆ పార్టీకి మిగతా జాతీయ పార్టీలకు అందిన కార్పొరేటు విరాళాల కంటే మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువగా అందటం గమనార్హం. 2017-18 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి అందిన ఈ విరాళాలు.. మిగతా అన్ని జాతీయ పార్టీలకు అందిన దాని కంటే 18 రెట్లకు పైగా ఉండటం గమనార్హం. ఇదే సమయంలో ప్రాంతీయ పార్టీలకు అందిన ప్రత్యక్ష కార్పొరేట్ విరాళాలు సైతం 152 శాతం పెరిగాయి. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మాత్రమే తనకు అందిన కార్పొరేటు విరాళాలను వెల్లడించలేదు.

ఉత్తర్వులిచ్చి... ఊరుకున్నారు

● జీఓల గెజిట్‌కు రాజకీయ గ్రహణం ● పదేండ్లుగా సవరించని వైనం

75షెడ్యూల్డ్ పరిశ్రమల్లో 1.20కోట్ల మంది కార్మికులు



మొరపెట్టున్నా పట్టించుకోని సర్కార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణ ప్రధాన వ్యూహమని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో కూడా ఉపాధి అవకాశాలను సృష్టించడం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించింది. 'పరిశోధన నుంచి ఆవిష్కరణ, ఆవిష్కరణ నుంచి పరిశ్రమకు, పరిశ్రమ నుంచి శ్రేయస్సు' అనే లక్ష్యాలతో తెలంగాణలో-ఇన్నోవేట్, ఇంక్యుబేట్, ఇన్‌కార్పొరేట్ అనే నినాదంతో కొత్త 'పారిశ్రామిక విధానం-2015'ను రూపొందించింది. ఈ విధానంతో పారిశ్రామిక అనుమతులు సులభతరమై పరిశ్రమల స్థాపనలో ఉన్న అనవసరమైన అడ్డంకులు తొలిగి రాష్ట్రంలోకి పరిశ్రమలు వెల్లువెత్తుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే పరిశ్రమలు పెట్టడానికి ఏ తరహాలో అనుమతులిస్తున్నామో..అదే తరహాలో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పలుమార్లు ప్రకటించారు. కాని పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీసవేతనాలకు సంబంధించిన ఉత్తర్వులను జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోంది.

75షెడ్యూల్డ్ పరిశ్రమలు

తెలంగాణ రాష్ట్రంలో 75షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ యూనిట్స్ ఉన్నాయి. మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, డిస్టిలరీస్, బ్రేవరీస్, కెమికల్స్, ఫార్మాసూటికల్స్, మెటల్‌ఫౌండరీస్, జనరల్ ఇంజినీరింగ్, కాంట్రాక్టు లేబర్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ, సెక్యూరిటీ సర్వీసెస్, సాఫ్ట్‌డ్రింక్స్, ఎరేటెడ్ వాటర్ మాన్యుఫ్యాక్చరింగ్, స్పినింగ్‌మిల్స్, స్టీల్‌మిల్స్, స్టీల్‌రోలింగ్‌మిల్స్122, పెట్రోల్‌బంకులు, రైస్/దాల్/రోలర్‌ఫ్లోర్ మిల్లులు, హాస్పిటల్స్, నర్సింగ్‌హోమ్స్, గార్మెంట్స్, నిర్మాణ రంగం, రోడ్లు, భవనాల నిర్వహణ, అయిల్‌మిల్స్, షాప్స్, కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్, పౌల్ట్రీ, బేకింగ్ ప్రాసెస్, బిస్కెట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు ఉన్నాయి. వీటిల్లో 1.20కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో స్కిల్డ్, సెమిస్కిల్డ్, అన్‌స్కిల్డ్ వర్కర్లు ఉన్నారు. ఈ రంగాల్లో రోజుకు 8గంటలు పనిచేస్తే నెలబేసిక్+వీడీఏను కలిపి కనీస వేతనం ఇవ్వాలి. 12గంటలు పనిచేస్తే ఓవర్‌టైం డబుల్ వేతనం ఇవ్వాలి. వార్షిక బోనస్ కూడా ఇవ్వాలి. కానీ వీటిలో ఏఒక్కటీ అమలు చేయడంలేదు.

గెజిట్‌కు రాజకీయ గ్రహణం

కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం పెరిగిన ధరలకు అగుణంగా ప్రతి ఐదేండ్లకొకసారి సవరించి పెంచాలి. ఉమ్మడి రాష్ట్రం నుంచి లెక్కిస్తే మూడు సార్లు సవరించాలి. తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల కాలంలో రెండు సార్లు సవరించాల్సి ఉంది. కానీ ఆ ఊసేలేదు. పైగా కార్మికుల సంక్షేమం గురించి ఊదరగొడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసవేతనాల జీఓలను అటకెక్కించింది. 2021 జూన్‌లో ఐదు రంగాలకు కనీసం వేతనం రూ.18వేలుగా నిర్ణయించి ఉన్నతాధికారులు ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి గెజిట్ చేయకుండా స్వయాన ముఖ్యమంత్రి కార్యాలయమే అడ్డుకున్నది. రాష్ట్ర ప్రభుత్వం మూడు సార్లు కనీసవేతన సలహా మండలిని ఏర్పాటు చేసింది. మండలి సిఫార్సులను అమలు చేయకుండా తొక్కిపెట్టింది.

వలస కార్మికుల దుస్థితి

రాష్ట్రంలో 80శాతం మంది వలసకార్మికులు ఉన్నారు. బీహార్, ఒరిస్సా, బెంగాల్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాలకు చెందినవారనేకులు తెలంగాణలో పనిచేస్తున్నారు. మహిళా కార్మికుల సంఖ్య కూడా గణనీయంగానే ఉందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. కానీ ఈ వలసకార్మికులకు హక్కుల్లేవు. చట్టాలు అమలుకావు. రోజుకు 12గంటలకుపైగానే పనులు చేయిస్తున్నారు. కనీసవేతనాల్లేవు. ఓవర్‌టైం వేతనం చెల్లించడంలేదు. వలసకార్మికులే లేకపోతే రాష్ట్రంలో నిర్మాణరంగం ఒక్కసారిగా పడిపోతుందని అధికారులే చెబుతున్నా కరోనా సమయంలో వీరి బాధతలు వర్ణణాతీతం. వీరు నిర్మాణ రంగంతోపాటు సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల్లో అధికంగా పనిచేస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లో పనులు దొరక్క ఇక్కడికి వలసవస్తున్నారు.

‒| కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలి |‒



షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలను వెంటనే అమలు చేయాలి. కనీసవేతనం రూ.26వేలుగా నిర్ణయించి అమలు చేయాలి. పెరుగుతున్న శాస్త్రసాంకేతికత దృష్ట్యా రోజుకు 7గంటలు, వారానికి ఐదురోజులు పనిదినంగా ఉండాలి. కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్, గ్రాట్యుటీ అమలు చేయాలి.

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్.

యమున ఉగ్రరూపం






న్యూఢిల్లీ : ఉత్తర భారతదేశంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దేశరాజధాని ఢిల్లీ తీవ్రంగా ప్రభావితమవుతున్నది. అక్కడి యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తున్నది. గతంలో ఎన్నడూ లేనంతగా నీరు ప్రమాదకర స్థాయికి చేరుకున్నది. పాత రైల్వే బ్రిడ్జి వద్ద 207.66 మీటర్ల స్థాయికి నీరు చేరుకున్నది. 1978లో ఇది అత్యధికంగా 207.49 మీటర్ల స్థాయికి చేరుకున్నది. దాదాపు 45 ఏండ్ల తర్వాత అంతకు మించి చేరుకోవటం గమనార్హం. నది ప్రవాహం ప్రమాదకర స్థాయికి చేరుకోవటంతో వరద ప్రభావిత ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి అధికారులు చర్యలు తీసుకున్నారు.

నగర యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలకు దిగింది. ఢిల్లీ పోలీసులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు గుమిగూడకుండా నిరోధించేందుకు 144 సెక్షన్‌ను విధించారు. శనివారం నుంచి ఢిల్లీ-దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నీటి స్థాయి పెరుగుదలకు కారణమని అధికారులు తెలిపారు. ఆదివారం నాడు నగరంలో అత్యధికంగా 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 1982 తర్వాత ఒక రోజులో అత్యధిక వర్షపాతం ఇదే కావటం గమనార్హం.

హర్యానా నుంచి యమునా నదిలోకి నీరు విడుదల

అంతేకాకుండా పక్కన ఉన్న హర్యానాలోనూ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో అక్కడి అధికారులు యమునానగర్‌లోని హత్నికుండ్ బ్యారెజీ నుంచి యమునా నదిలోకి నీటిని వదలటమూ ఉధృత ప్రవాహానికి కారణమైంది.

ప్రభావిత ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయక చర్యల్లో భాగంగా నీటి పారుదల మరియు వరద నియంత్రణ విభాగం 45 పడవలను రంగం లోకి దించింది. ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని పాత రైల్వే బ్రిడ్జిని మూసేసినట్టు ఈ విభాగం అధికారులు వెల్లడించారు. అధిక నీటి స్థాయిని నిరోధించి, ఎక్కువైన నీటిని విడుదల చేసేందుకు ఓఖ్లా బ్రిడ్జి అన్ని గేట్లనూ ఎత్తినట్టు వివరించారు.



ఢిల్లీ సర్కారు అప్రమత్తం

యమునా నది ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తుండటంతో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేంద్రం జోక్యాన్ని ఆయన కోరారు. ఈ రాత్రి యమునా నదిలో నీటి స్థాయి 207.72 మీటర్లుగా సెంట్రల్ వాటర్ కమిషన్ అంచనా వేసిందని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. " ఢిల్లీకి ఇది మంచి వార్త కాదు. గత రెండ్రోజులగా ఢిల్లీలో వర్షాలు లేవు. అయినప్పటికీ.. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీ వద్ద అత్యధిక స్థాయిలో నీటిని విడవటంతో యమునా నది ప్రవహిస్తున్నది" అని వివరించారు. పరిస్థితులను ఎదుర్కోవటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఢిల్లీ జల మంత్రి సౌరభ్ భరద్వాజ్ అన్నారు. యమునా నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్ని స్తున్నామని చెప్పారు. వారికి వసతి, ఆహారం కోసం అన్ని చర్యలూ తీసుకున్నట్టు వివరించారు.

పల్లెలు కంపు కొడుతున్నాయ్

(మొదటిపేజీ తరువాయి)

ఐదో తేదీన పంచాయతీరాజ్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. రాష్ట్ర సర్కారు అస్సలు పట్టించుకోలేదు. విధిలేని పరిస్థితుల్లో జులై ఆరో తేదీ నుంచి పంచాయతీ కార్మికులు సమ్మెలోకి వెళ్లారు. రాష్ట్రంలో మొత్తం 553 గ్రామీణ మండలాలుండగా అందులో 482 మండలాల్లో సమ్మె ఉధృతంగా కొనసాగుతున్నది. కార్మికులందరూ విధులను బహిష్కరించి సమ్మెలో ఉన్నారు. ప్రస్తుతం సమ్మెలో 35 వేల మంది కార్మికులు రెగ్యులర్‌గా పాల్గొంటున్నారు. కొందరు ఇండ్ల వద్దనే ఉంటున్నా విధులను మాత్రం నిర్వర్తించడం లేదు. వారి డిమాండ్లన్నీ న్యాయమైనవే. రాష్ట్ర సర్కారే మొండిగా వ్యవహరిస్తూ వారిని పట్టించుకోవడంలేదు. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులన్నీ నిలిచిపోయాయి. ఇంట్లో ఒక్కరోజు చెత్త పేరుకుపోతేనే కంపు వాసన కొడుతుంది. అలాంటిది గ్రామాల్లో వారం రోజులుగా పారిశుధ్య పనులు నిలిచిపోయవడంతో శానిటేషన్ అస్తవ్యస్తంగా తయారైంది. నీటిసరఫరా ఆగిపోయింది. వారం రోజులో, పది రోజులో సమ్మె చేస్తే ప్రజల నుంచి వారి పట్ల తీవ్ర వ్యతిరేకత మొదలవుతుందని భావించి రాష్ట్ర సర్కారు మొండిగా వ్యవహరిస్తున్నది. కానీ, సర్కారు ఆలోచనకు భిన్నంగా గ్రామపంచాయతీ పాలకమండళ్ల నుంచీ, ప్రజల నుంచీ వారి సమ్మెకు రోజురోజుకీ మద్దతు పెరుగుతున్నది. అతితక్కువ వేతనంలో వాళ్ల కుటుంబాలు ఎలా గడుస్తున్నాయనే సానుభూతి ప్రజల్లో వ్యక్తమవుతున్నది.

ఆ పనికి మేం రాం..రాం..

పంచాయతీ కార్మికుల సమ్మెతో గ్రామాల్లో ప్రత్యామ్నాయ సిబ్బందిని నియమించుకుని పనులు చేయించాలని రాష్ట్ర సర్కారు ఆదేశాలు జారీ చేసింది. వీరు కాకపోతే ఇంకొకరు దొరకరా? అన్న సర్కారు ఆలోచన తప్పు అని నేడు క్షేత్రస్థాయిలో రుజువు అవుతున్నది. మోరీల శుద్ధీ, ఇంటింటికెళ్లి చెత్త సేకరణ పనికి రావాలని సర్పంచులు డప్పుచాటింపు వేసినా ఫలితం ఉండటంలేదు. చివరకు సర్పంచులు గ్రామంలో ఎవరిని అడిగినా 'ఎంత కూలిచ్చినా ఆ పనికి మేం రాం' అని బాహాటంగానే చెబుతున్నారు. ట్రాక్టర్లు నడిపేందుకు, కరెంటు పనులు చేసేందుకు, నీళ్లు పెట్టేందుకు కొందరు ముందుకొచ్చినా రోజుకు రూ.800 నుంచి రూ.1000 అడుగుతున్నారు. అంత ఇచ్చి అక్కడక్కడా సర్కారు పనిచేయిస్తున్నది. అంటే నెలకు లెక్కగడితే ఆ వేతనం రూ.24 వేల నుంచి 30 వేల దాకా అవుతున్నది. పంచాయతీ కార్మికులు అంత ఏం అడగట్లేదు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ.19,500 ఇవ్వాలని కోరుతున్నారు. దీన్ని బట్టే పంచాయతీ కార్మికుల డిమాండ్‌లో ఎంత న్యాయం ఉందో అర్థం చేసుకోవచ్చు.

సర్కారు భేషజాలకు పోవద్దు..సమ్మె డిమాండ్లు పరిష్కరించాలి

గ్రామపంచాయతీ కార్మికులవి న్యాయమైన డిమాండ్లు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉంటున్నాయి. విసిగివేసారేసిన గ్రామపంచాయతీ కార్మికులు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, వాటర్‌మెన్లు సమ్మెబాట పట్టారు. ముందస్తు నోటీసు ఇచ్చి చట్టబద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా సమ్మె జరుగుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో చర్చించి సమస్యలు పరిష్కరించాలి. అందుకు విరుద్ధంగా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి, నిర్బంధం ప్రయోగించడానికి పోటీ కార్మికులతో వనిచేయించుకోవడానికి అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నది. ఇది ప్రభుత్వానికి తగదు. కార్మికులు కూడా మునుపెన్నడూ లేనంతగా అపూర్వ ఐక్యతతో సమ్మెలో పాల్గొంటున్నారు. గత్యంతరం లేని స్థితిలో కొన్ని చోట్ల సర్పంచులే పారిశుధ్య పనులు చేస్తున్నారు. ఇతర కార్మికులకు రోజుకు వెయ్యి రూపాయల కూలి ఇస్తామన్న రావడంలేదు. గ్రామాన్ని పారిశుధ్యంగా ఉంచడంలోనూ, ప్రజలు అనారోగ్యాల పాలు కాకుండా కాపాడటంలో జీపీ వర్కర్లే కీలక పాత్ర అనే విషయాన్ని రాష్ట్ర సర్కారు గుర్తించాలి. భేషజాలకు పోవద్దు. డిమాండ్లను పరిష్కరించాలి. లేనిపక్షంలో అత్యవసర పనులను కూడా బహిష్కరిస్తాం.

తంత్రగ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మెన్ పాలడుగు భాస్కర్

దత్తత స్కూల్లో 'హిమాన్షు' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మియాపూర్

సీఎం కేసీఆర్ మనుమడు ఓ క్రిడ్జి పాఠశాల సీఏఎస్ అధ్యక్షులు హిమాన్షు.. బుధవారం తన జన్మదినం సందర్భంగా తాను దత్తత తీసుకున్న గచ్చిబౌలి డివిజన్ కేశవ్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ప్రభుత్వ విఫ్ గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి హిమాన్షు నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే గాంధీ, సీఎస్.. హిమాన్షుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎంత ఎదిగినా.. ఒదిగి ఉండటం.. హిమాన్షు గొప్పతనమని, విద్యార్థులతో ఓ సామాన్యునిగా కలిసిపోయి జన్మదిన వేడుకలు జరుపుకోవడం నేటి యువతకు స్ఫూర్తి అని అభినందించారు. నూతనంగా నిర్మించిన పాఠశాలలో అంగన్‌వాడీ నుంచి డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేసి సకల సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు పేద విద్యార్థులే వస్తారని, వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సీఎం కేసీఆర్ చెబుతుంటారని, అందులో భాగంగా రాష్ట్రంలోని 26 వేల పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించటానికి రూ.7200 కోట్లపై చిలుకు నిధులు కేటాయించారని తెలిపారు. 1000 గురుకులాలు స్థాపించి, వాటిలో పాత వాటితో కలుపుకుని 1200 గురుకులాలు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. అన్ని శాఖల్లో కలిపి 1,450 జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ నా మనుమడు ఏ బియ్యంతో తింటే అదే బియ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తినాలని చెప్పారని, నేటికి అదేవిధంగా అమలు చేస్తున్నారన్నారు.

రోడ్డు కోసం..ఎన్నిక బహిష్కరణాస్త్రం..!

కుండిషేకుగూడ వాసుల ఏకగ్రీవ తీర్మానం ● రోడ్డు కోసమే ఏడాదిన్నర కిందట 9 రోజులు పోరాటం

హామీ పొందినా కనిపించని ఫలితం

- కాగితాలకే పరిమితమైన అధికారుల ప్రతిపాదనలు

అదో మారుమూల ఆదివాసీ పల్లె. అడవి తల్లి ఒడిలో ప్రకృతి అందాల నడుమ ఉన్న ఈ పల్లెకు రోడ్డు సౌకర్యం లేదు. అత్యవసర పరిస్థితిలో అస్పత్రికి వెళ్లాలన్నా అవస్థలు పడాల్సిందే. ఈ దారి తిప్పలు ఎన్నాండ్లు భరించాలని భావించిన ఆ గ్రామస్తులు పోరాటానికి నడుం బిగించారు. సీపీఐ(ఎం) అండతో ఏడాదిన్నర కిందట గ్రామం నుంచి పిల్లాపాపలతో కాలినడకన కలెక్టరేట్‌కు వచ్చి తొమ్మిది రోజులపాటు నిరవధిక దీక్ష కూడా చేశారు. ఆందోళనకు దిగొచ్చిన అధికారులు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి.. నీటి సమస్యను మాత్రమే తీర్చారు. రోడ్డు నిర్మాణాన్ని విస్మరించారు. అధికారుల ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. తమ సమస్యను తీర్చకుంటే రానున్న అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం కుండిషేకుగూడ వాసుల దీనస్థితిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.




నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి (ఎమ్.సురేష్)

ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గాదిగూడ మండలంలోని కుండిషేకుగూడ వాసులు ఇప్పటికీ రోడ్డు సౌకర్యానికి నోచుకోలేదు. కనీసం తాగునీరు, అంగన్‌వాడీ భవనంతోపాటు ఆ గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్నారు. గాదిగూడ మండల కేంద్రం నుంచి కుండిషేకుగూడ వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సి ఉంటుంది. ఈ గ్రామంతోపాటు చిన్నకుండి, మారుతిగూడ, కొలాంగూడ పల్లెలకు సైతం ఈ రోడ్డు గుండానే వెళ్లాల్సి ఉంటుంది. మండలంలోని పిప్రి నుంచి తారురోడ్డు ఉండగా.. అక్కడి నుంచి కుండిషేకుగూడ వరకు అటవీ ప్రాంతం గుండా ఏడు కిలోమీటర్ల వరకు మొరం రోడ్డు ఉంది. అది కూడా గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్నదే. మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో నీటి ప్రవాహంతో పలుచోట్ల తెగిపోతుండటంతో ఈ దారి నుంచి వెళ్లడం కష్టంగా మారుతుంది. బురదమయంగా ఉండటంతో కాలినడకన కూడా వెళ్లడం కష్టంగా ఉంటుంది. అత్యవసర పరిస్థితిలో అస్పత్రికి వెళ్లాలంటే అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. గర్భిణుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. దారిని బాగు చేయాలని ఏండ్ల నుంచి అధికారులకు విన్నవిస్తున్నా ఫలితం లేకుండా పోయింది. గ్రామానికి బీటీ రోడ్డు, తాగునీరు, అంగన్‌వాడీ, అంతర్గత రోడ్లు తదితర వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గతంలో నిరసన చేపట్టారు. ఏడాదిన్నర కిందట ఫిబ్రవరిలో గ్రామం నుంచి పిల్లాపాపలతో ఊరంతా కాలినడకన కలెక్టరేట్‌కు కదిలొచ్చింది. అక్కడే తొమ్మిది రోజులపాటు వంటావార్పు చేసుకుని నిద్రిస్తూ నిరసన తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలతోపాటు ప్రజాసంఘాలు మద్దతు తెలిపి అండగా నిలిచాయి. పోరాటం ఉధృతమైన క్రమంలో దిగొచ్చిన ఐటీడీఏ అధికారులు హామీ ఇచ్చి.. కేవలం తాగునీటి సమస్యను పరిష్కరించారు. పిప్రి నుంచి కుండిషేకుగూడ వరకు ఏడు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మిస్తామని హామీనిచ్చారు. ఇందుకు రూ.7కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని భరోసా ఇచ్చారు. త్రీఫేజ్ కరెంటు సౌకర్యం కల్పిస్తామన్నారు. కానీ ఏడాదిన్నర గడిచినా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. దాంతో ఆగ్రహంతో ఉన్న గ్రామస్తులు రానున్న అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు



పిప్రి నుంచి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఏండ్ల నుంచి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రోడ్డు కోసం ఇది వరకు పోరాటం చేయగా బీటీ రోడ్డు నిర్మిస్తామని అధికారులు హామీనిచ్చారు. ఇప్పటి వరకు నిర్మించలేదు. అత్యవసర పరిస్థితిలో ఆస్పత్రికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

- సుంగు- కుండిషేకుగూడ

ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయం



పిప్రి నుంచి మా గ్రామానికి ఏడు కిలోమీటర్ల దూరం ఉంటుంది. మొరం, మట్టి రోడ్డు మాత్రమే ఉండటంతో వర్షాకాలంలో గ్రామం నుంచి బయటకు వెళ్లడం కష్టంగా ఉంటుంది. ఝరిలోని పీహెచ్‌సీకి వెళ్లాలంటే బాలింతలు, గర్భిణీలు అవస్థలు పడాల్సి వస్తోంది. ఇందుకు నిరసనగా అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించడమే మార్గమని నిర్ణయం తీసుకున్నాం.

- దౌలత్‌రావు, పటేల్- కుండిషేకుగూడ

టీయూలో విజిలెన్స్ తనిఖీలు

- నిధుల దుర్వినియోగంపై మూడో సారి విచారణ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. పరిపాలన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్తా హయాంలో ఈసీ అనుమతి లేకుండా రిజిస్ట్రార్‌గా కొనసాగిన ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధినితో పాటు మరో 8మంది అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, సాయాగౌడ్, సూపరిండెంటెండ్ భాస్కర్, ఏఈ వినోద్, బిక్నూర్ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ కవితా తోరణ్, సీవోఈ ప్రొఫెసర్ అరుణ శాంతాబాయి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ మధులికను విచారించారు. అక్రమ వస్తువుల కొనుగోళ్లు, పాలక మండలి అనుమతులు తీసుకోకుండా నిధులు దుర్వినియోగం చేయడంపై విచారణ చేశారు.రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని.. కొనసాగిన సమయంలో జరిగిన కొనుగోళ్లపై వారిని వేర్వేరుగా సుమారు మూడు గంటల పాటు విజిలెన్స్ అధికారులు విచారించారు. ప్రొఫెసర్ విద్యావర్ధిని కేరీర్ అడ్వాన్స్ స్కీం పేరిట రూ.11లక్షలు డ్రా చేశారన్న ఆరోపణలపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నట్టు విశ్వసనీయం సమాచారం. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్తా నియామకం నుంచి ఆయన ఏసీబీ అధికారులకు పట్టుబడి అరెస్టయి జైలుకు పోయే వరకు యూనివర్సిటీలో జరిగిన వస్తువుల కొనుగోళ్లపై పాలనాపరమైన విధులు నిర్వహించిన అధ్యాపకులను అధికారులు విచారించారు.

కాగా, యూనివర్సిటీలో వీసీ రవీందర్ గుప్తా పాలక మండలి ఆమోదం లేకుండా ఇష్టానుసారంగా అక్రమ వస్తువులు కొనుగోళ్లు చేస్తున్నారని వీసీపై చర్యలు తీసుకోవాలని ఈసీ సభ్యులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో మొదటి సారి జూన్ 6న వర్సిటీలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో పలు విభాగాల్లో సోదాలు నిర్వహించి కంప్యూటర్లు, హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నారు. రెండో దఫా జూన్ 13న వర్సిటీలో సోదాలు నిర్వహించి పలు కీలకమైన వివరాలు రాబట్టారు. మరోసారి జూన్ 17న ఏసీబీ అధికారులు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ డాక్టర్ అరుణ కార్యాలయంలో సోదాలు నిర్వహించి వర్సిటీ పరిధిలోని కళాశాలల వివరాలు, ఇతర విషయాలపై విచారణ చేశారు. తదనంతరం తాజాగా మూడోసారి విజిలెన్స్ అధికారులు బుధవారం ఉదయం 11గంటలకు చేరుకొని అధ్యాపకులను, మాజీ రిజిస్ట్రార్‌లను విచారించారు. ఇందుకు ఒక్క రోజు ముందుగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి విజిలెన్స్ అధికారులు సమాచారం ఇచ్చి ఇద్దరు మాజీ రిజిస్ట్రార్లతో పాటు మరో 8మంది అధ్యాపకులు, అధ్యాపకేతరులను అందుబాటులో ఉండేలా సమాచారం ఇవ్వాలని సూచించారు. దాంతో రిజిస్ట్రార్ యాదగిరి ఫోన్ ద్వారా వారందరికి సమాచారం అందజేశారు. కాగా, విచారణ వివరాలు వెల్లడించడానికి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిరాకరించారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

ఎమ్మెల్సీ కవిత ● విద్యుత్ సౌధ వద్ద ఆందోళన



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉచిత విద్యుత్‌పై వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్ రైతులకు అవసరమా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారని.. మరి వ్యాపారులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వాలా అని ప్రశ్నించారు. రూ.లక్ష కోట్ల పెట్టుబడి పెట్టి విద్యుత్ వ్యవస్థను బాగు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీ రైతులకు ఏం న్యాయం చేయలేదని.. ఆ రెండు పార్టీల్లో రేవంత్ రెడ్డి పనిచేశారని చెప్పారు. రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని ప్రకటించిన రేవంత్ రెడ్డిని తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్లు కవిత, సంగీత, వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలను చెల్లించాలి

- కొత్త మెనూ ప్రకారం విద్యార్థుల మెనూ ఛార్జీలు పెంచాలి
- తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో.. మూడో రోజూ కొనసాగిన టోకెన్ సమ్మె



నవతెలంగాణ - విలేకరులు

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు చెల్లించాల్సి పెండింగ్ బకాయిలను చెల్లించాలని, కొత్త మెనూకి అనుగుణంగా మెనూ ఛార్జీలను పెంచాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ రమ డిమాండ్ చేశారు. యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన మూడు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా బుధవారం పలు జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వందలాది మంది జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట బైటాయించి మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.పద్మ అధ్యక్షతన జరిగిన సభలో రమ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం బతికి ఉండటానికి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చేస్తున్న శ్రమే కారణమని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని అసెంబ్లీలో ప్రకటించిన తేదీ నుంచి ఏరియర్స్‌తో కలిపి పెంచిన రూ.2000 వేతనాన్ని అమలు చేయాలన్నారు. కొత్తగూడెం జిల్లాలో 9 కోట్ల రూపాయల పైచిలుకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు ఉంటే వంటలు ఎలా వండి పెట్టగలరని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజుకి 30 రూపాయల వేతనంతో పనిచేస్తున్న కార్మికులు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మాత్రమేనని, ఇది తెలంగాణ రాష్ట్ర పరిపాలనకు సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని లేకుంటే, పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వందలాంది మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు ఆందోళన కొనసాగగా.. అనంతరం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణు, కల్యాణం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. యూటీఎఫ్ జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నల్లగొండలో జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చేపట్టారు. మహబూబాబాద్ జిల్లాలో స్థానిక ఎంఈఓ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- బీజేపీయేతర పార్టీలన్నీ ఏకం కావాలి : రాజకీయ శిక్షణా తరగతుల్లో జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం సీపీఐ(ఎం) నియోజవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంకుశ పాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే విధానం, ఒకే పార్టీ.. ఒకే ప్రభుత్వం ఉండాలని మోడీ ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే దేశంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజల మధ్య చిచ్చు రేపి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ సంస్థలను, ఆర్ఎస్ఎస్ విధానాలను, కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని రాజ్యాన్ని ఏలుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకపోగా.. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశాన్ని అమ్మకానికి పెడతారని చెప్పారు. మోడీని గద్దె దింపేందుకు ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ ఏకం కావాలని కోరారు. జాతీయ పార్టీలకు ప్రాంతీయ పార్టీలు మద్దతు తెలిపి మోడీ వ్యతిరేక విధానాలను ప్రజలకు గురించి చైతన్యపరచాలని కోరారు. మోడీ అవలంబిస్తున్న విధానాలను ప్రజలు అర్థం చేసుకున్నారని, ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్టీ- ప్రజాసంఘాల నిర్మాణం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక విధానాలు-పర్యవసానాలుపై సోమయ్య, మిరియం వెంకటేశ్వర్లు బోధించారు. ప్రిన్సిపాల్‌గా వీరేపల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించగా.. రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, డా. మల్లు గౌతమ్‌రెడ్డి, భావండ్ల పాండు, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, పరుశరాములు, రాగిరెడ్డి మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతుకు మద్దతేదీ..!

ఐదేండ్ల కాలంలో క్వింటాల్‌కు రూ.40 పెంపు

- జహీరాబాద్‌లో ట్రైడెంట్ షుగర్ ప్యాక్టరీ మూసివేత
- రైతులకు రూ.12.05 కోట్ల బకాయిలు
- రైతుల్ని ఆదుకోవాలి: రైతు సంఘం

తీపిని పండించే చెరకు రైతుల బతుకు చేదెక్కు తోంది. రైతు వ్యతిరేక విధానాలు అనుసరి స్తున్న కేంద్ర ప్రభుత్వం చెరకుతో పాటు వివిధ పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమయింది. కేంద్ర ప్రభుత్వం గడిచిన ఐదేండ్ల కాలంలో చెరకు మద్దతు ధర కేవలం క్వింటాల్‌పై రూ.40 మాత్రమే పెంచింది. ఒక పక్క పంట సాగు పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నా.. కేంద్రం రైతుకు కనీస మద్దతు ధర పెంచకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి. మరో పక్క స్థానికంగా షుగర్ ఫ్యాక్టరీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల్ని దోపిడి చేస్తున్నాయి.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సంగా రెడ్డి జిల్లాలోనే రెండు షుగర్ ఫ్యాక్టరీ లున్నాయి. జహీరాబాద్‌లోని ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ జోన్ పరిధిలో జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరా సంఘం, కోహీర్, రాయికోడ్, మొగు డంపల్లి ప్రాంతాల్లో 8568 మంది రైతులు, 7159.60 మెట్రిక్ టన్నుల చెరకును దిగుబడి చేస్తు న్నారు. అలాగే, సంగారెడ్డి లోని గణపతి షుగర్ ఫ్యాక్టరీ జోన్ పరిధిలో సంగారెడ్డి, సదాశివపేట, కంది, కొండాపూర్, మునిపల్లి, వట్‌పల్లి, చౌటకూర్, హత్నూర ప్రాంతాల్లో 5600 మంది రైతులు.. 5680.20 మెట్రిక్ టన్నుల చెరకు దిగుబడి చేస్తున్నారు. మొత్తంగా ఈ రెండు ప్యాక్టరీల పరిధిలో సుమారు 14 వేల మంది రైతులు చెరకు సాగు చేస్తు న్నారు. ప్రతి ఏటా నవంబర్ మాసంలో క్రషింగ్ చేస్తారు. చెరకు సాగు చేసేందుకు షుగర్ ఫ్యాక్టరీలు ముందే రైతులతో ఒప్పందం చేసుకుని క్రషింగ్ చేస్తారు.

పెరిగిన ఖర్చులు.. పెరగని మద్దతు ధర

కేంద్రం విధానాలతో ముడిసరుకు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. డీజిల్ ధరలు పెరిగాయి. దాంతో పంట సాగు పెట్టుబడులూ పెరి గాయి. ఖర్చుకు తగ్గట్టుగా చెరకుకు మద్దతు ధర మాత్రం పెరగడం లేదు. కేంద్రం ప్రకటి స్తున్న కనీస మద్దతు ధర నామ మాత్రంగా పెంపుదల ఉంటుం డటంతో రైతు లు తీవ్రంగా నష్టపోతు న్నారు. కేంద్రం ఈ ఐదేండ్ల కాలంలో చెరకు పై ప్రకటించిన ఎఫ్ఆర్పీని పరిశీలిస్తే ఐదేండ్ల క్రితం క్వింటాల్ చెరకు ధర రూ.275 ఉండగా.. అంటే టన్ను ధర రూ.2750 ఉండేది. ఇటీవల ప్రకటించిన క్వింటాల్ ధర రూ.315 ఉంది. అంటే టన్ను ధర రూ.3150 మాత్రమే రైతుకు వస్తుంది. ఇలా ఐదేండ్లలో చెరకు పంటకు క్వింటాల్‌కు రూ.40 మాత్రమే కనీస మద్దతు ధరను కేంద్రం పెంచింది. టన్ను చొప్పున చూస్తే కేవలం రూ.400 మాత్రమే ధర పెరిగింది. కానీ.. రైతుకు పంట సాగుకు అయ్యే ఖర్చు మాత్రం విపరీతంగా పెరిగింది. మరో పక్క స్థానికంగా షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెరకు నాణ్యతను బట్టి ధరను నిర్ణయించి చెల్లిస్తాయి. వాతావరణ మార్పులు, చీడపీడల వల్ల పంట నాణ్యత లేదనే పేరుతో ధరలో కోత పెడుతున్నాయి. అటు కేంద్రం ధర పెంచకపోవడం, ఇటు షుగర్ ఫ్యాక్టరీలు ఇష్టానుసారంగా ధరను నిర్ణయించడం వల్ల చెరకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

20న జాతీయ నిరసన దినంగా ఆందోళనలు

చెరకు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా రైతులు ఈ నెల 20న దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయనున్నారు. ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) అనుబంధ సంస్థ ఆలిండియా షుగర్‌కేన్ ఫార్మర్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్ఎఫ్) ఆధ్వర్యంలో రైతులు దేశవ్యాప్తంగా ఉద్యమించనున్నారు. జాతీయ నిరసన దినంగా పాటిస్తూ షుగర్ ప్యాక్టరీలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించనున్నారు.

సంవత్సరం	చెరకు సాగు విస్తీర్ణం	మద్దతు ధర టన్నుకు
2017-18	11240.90	2750
2018-19	7492.10	2850
2019-20	6474.54	2950
2020-21	971.41	క్రషింగ్ నిలిపేశారు
2021-22	7159.60	3050
2022-23	10121.25	3150

ట్రైడెంట్ షుగర్ మూసివేత

జహీరాబాద్‌లోని ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడింది. నెల రోజు క్రితం చెరకు క్రషింగ్ పనులు నడిచాయి. 2022-23 సంవత్సరంలో చేసిన క్రషింగ్‌కు టన్ను చెరకు రూ.3050 మద్దతు ధర చొప్పున రైతులకు ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.12.05 కోట్లు చెల్లించాల్సి ఉన్నా ఇప్పటికీ చెల్లించలేదు. ప్రతి సీజన్‌లో క్రసింగ్ పూర్తవ్వగానే రైతులకు ఫ్యాక్టరీ యాజమాన్యం డబ్బులు చెల్లిస్తుంది. తీరా డబ్బులు చెల్లించే సమయానికి ఫ్యాక్టరీని లాకౌట్ పేరిట మూసేయడంతో రైతులకు డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయి. అదే విధంగా ఆరు నెలలుగా అందులో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతభత్యాలు కూడా చెల్లించలేదు. డబ్బులివ్వకుండా కంపెనీ మూసివేయడంతో తీవ్ర మనోవేదనకు గురైన రైతులు ఆందోళనలకు దిగారు. కలెక్టర్‌ను కలిసి విన్నవించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే మాణిక్యరావు, ఇతర ప్రజా ప్రతినిధులతో పాటు రైతులు మంత్రి హరీశ్‌రావును కలిసి సమస్యను వివరించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కంపెనీ పేరిట ఉన్న 50 ఎకరాల భూమి, రూ.30 కోట్ల విలువ చేసే యంత్రాలున్నాయి. వాటిని వేలం వేసి రైతులకు డబ్బులు ఇప్పిస్తామని కలెక్టర్ ప్రకటించారు. కంపెనీ యాజమాన్యం మాత్రం జులై 15 నాటికి రైతులకు డబ్బులు చెల్లిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. ఇంతలోపు లీగల్‌గా కోర్టును ఆశ్రయిస్తే తమ పరిస్థితి ఏమిటని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెరకు రైతుల్ని ఆదుకోవాలి



చెరకు పండించే రైతుల్ని ప్రభుత్వాలు ఆదుకోవాలి. కేంద్రం ప్రకటించే ఎఫ్ఆర్పీ మద్దతు ధర నామమాత్రంగా ఉంటుంది. కేంద్రమే కొసరి ధర ప్రకటించడం వల్ల స్థానికంగా షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు కూడా ధరను తగ్గిస్తూ దోపిడి చేస్తున్నాయి. ట్రైడెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి రైతులకు రావాల్సిన డబ్బుల్ని వెంటనే ఇప్పించాలి. మంత్రి, కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేయడమే కాకుండా న్యాయపరంగా పోరాడుతాం.

- యాదవరెడ్డి, రైతు సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు

బాలుడిపై వీధి కుక్కల దాడి

ఆస్పత్రికి తరలింపు



నవతెలంగాణ- కొల్చారం

బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన తెనుగు మహేశ్వరి, దత్తాత్రి దంపతుల చిన్న కుమారుడు ఉదయ్ తేజ్ మెదక్‌లోని ఓ ప్రయివేటు పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుండి తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత బాలుడి ముఖంపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. గమనించిన కుటుంబీకులు వెంటనే బాలుడిని హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మైనర్ ప్రేమికుల ఆత్మహత్య

దుబ్బాకలో విషాదం




నవ తెలంగాణ-దుబ్బాక

తెలిసీ తెలియని వయసులో ప్రేమలో పడ్డ మైనర్లు.. తమ పెళ్లికి పెద్దలు ఒప్పుకోరేమోనన్న భయంతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 10వ వార్డులో బుధవారం వేకువజామున జరిగింది. స్థానికులు, దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన తొట్ల రేణుక వెంకటేశం దంపతుల కూతురు నేహ(16), దుబ్బాకలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. పురపాలికలోని లచ్చపేట పదో వార్డ్ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య పెద్ద కుమారుడు వనప్రియ రవికాంత్ దంపతుల కుమారుడు భగీరథ్(17) అదే కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య ప్రేమవ్యవహారం నడుస్తోంది. విషయం తెలుసుకున్న ఇరువురి తల్లిదండ్రులు ప్రేమ వ్యవహారం ఇప్పుడే వద్దని, చదువుపై దృష్టి పెట్టాలని నచ్చజెప్పారు. దాంతో తమను విడదీస్తారేమోనని మనస్తాపం చెందారు. లచ్చపేటలో భగీరథ్ ఇంట్లోని ఓ దూలానికి ఇరువురు తమ మెడకు చున్నీలు బిగించుకుని ఉరేసుకున్నారు. విషయం తెలిసిన ఇరువురి తల్లిదండ్రులు బోరున విలపించారు. రెండు కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. ఇరువురి మృతదేహాలను పోస్టుమార్టం కోసం దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఇరువురి కుటుంబాలను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పరామర్శించారు.

విద్యుత్ సిబ్బందిపై రైతుల దాడి

- సిబ్బందికి తీవ్ర గాయాలు
- రైతులపై పోలీసు కేసు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

వ్యవసాయ పొలంలోని చెట్టు విద్యుత్ లైన్‌కు అడ్డంగా ఉండటంతో సిబ్బంది కట్ చేస్తున్నారు. దాంతో విద్యుత్ అధికారులు, సిబ్బందిపై రైతులు దాడికి పాల్పడిన సంఘటన మనోహరాబాద్ మండలం రంగాయిపల్లిలో బుధవారం జరిగింది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం, స్వామి, కనకయ్యకు చెందిన వ్యవసాయ పొలంలో పెద్ద మామిడి చెట్టు ఉంది. కాగా, గ్రామంలోని ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమకు విద్యుత్ లైన్ వేయడానికి వ్యవసాయ పొలంలోని మామిడి చెట్టు అడ్డంగా ఉందని.. దాన్ని నరకటానికి గజ్వేల్ ఏడీ నర్సయ్య రైతులను అడిగి అనుమతి తీసుకున్నారు. అనంతరం చెట్టు నరికివేయడానికి పొలంలోకి విద్యుత్ సిబ్బంది జేఎల్ఎంలు మహేందర్, ఎల్లం, యాదగిరి, ఆర్టిజన్‌లు బాబు, మల్లేశం, కనకయ్య, గిరిబాబు వెళ్లారు. ఇప్పటికే పరిశ్రమతో ఇబ్బందులు పడుతున్నామని, విద్యుత్ లైన్ కోసం చెట్లను నరుకుతారా అంటూ ఆ భూమికి చెందిన రైతులు శ్రీశైలం. స్వామి, కనకయ్య కలిసి ఏడీతో పాటు సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. విద్యుత్ అధికారులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే విద్యుత్ సిబ్బంది మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్టు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సందీప్‌రెడ్డి తెలిపారు.

సంపాదకీయం

రాష్ట్రాలపై ఆర్థిక దిగ్బంధనం

దేశంలో ప్రజాస్వామ్యం..లౌకికత్వం.. సామాజిక న్యాయం.. ఆర్థిక స్వావలంబనకు విఘాతం ఏర్పడుతోందంటూ మేధావులు, అభ్యుదయవాదులు.. సామాజికవేత్తలు కొన్నేండ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఇలా రాజ్యాంగంలోని కీలకాంశాలను క్రమక్రమంగా ధ్వంసం చేస్తూ వస్తున్న మోడీ సర్కార్...ఆ క్రమంలో

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) కింద తెలంగాణకు రూ.700 కోట్లు రావాల్సి ఉన్నా దాని గురించి మోడీ సర్కార్ నోరు మెదపకపోవటం అత్యంత శోచనీయం. రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఇతోధికంగా నిధులిచ్చి సహకరించటమనేది దాని బాధ్యత. బీఆర్‌జీఎఫ్ (బ్యాక్‌వర్డ్ రీజియన్స్ గ్రాంట్స్ ఫండ్) కింద ఆ నిధులను కేంద్రం సమకూర్చాలి. కానీ 2014-15, 2019-20, 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఢిల్లీ నుంచి మనకు ఒక్కపైసా రాకపోవటం విస్తుగొలిపే అంశం.

రాష్ట్రాలకు ఆయువుపట్టు లాంటి ఆర్థిక స్వావలంబన మీద పెద్ద దెబ్బే కొట్టింది. 2014 నుంచి ఇప్పటిదాకా నిధులు, గ్రాంట్ల విషయంలో కేంద్రం మొండి వైఖరిని అనుసరిస్తూ తెలంగాణకు తీరని అన్యాయం చేసింది. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జీఎస్టీ కౌన్సిల్‌లో కేంద్ర విత్త మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావించిన అంశాలు.. ఆ సందర్భంగా 'తెలంగాణకు ఆర్థికంగా చేయూత నివ్వండి...' అంటూ మన ఆర్థికామాత్యులు తన్నీరు హరీశ్‌రావు వేడుకున్న తీరు ఇదే విషయాన్ని రూఢీ చేస్తున్నది. వాస్తవానికి హరీశ్ కంటే ముందే, 2014 నుంచి 2018 వరకూ ఉన్న బీఆర్‌ఎస్ తొలి ప్రభుత్వం సైతం ఇదే అంశంపై విన్నపాల మీద విన్నపాలు.. విజ్ఞాపనల మీద విజ్ఞాపనలు అందజేసింది. కానీ కేంద్రం కనికరించకపోవటం దాని బాధ్యతా రాహిత్యానికి, రాష్ట్రాల పట్ల అది అనుసరిస్తున్న ధోరణికి ప్రబల తార్కాణం.



నిజానికి తెలంగాణ ఆవిర్భావం తర్వాత... పన్నుల రూపంలో రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లింది ఎక్కువ, అక్కడి నుంచి పన్ను వాటాల రూపంలో ఇక్కడికి వచ్చింది చాలా తక్కువ. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) కింద తెలంగాణకు రూ.700 కోట్లు రావాల్సి ఉన్నా దాని గురించి మోడీ సర్కార్ నోరు మెదపకపోవటం అత్యంత శోచనీయం. రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఇతోధికంగా నిధులిచ్చి సహకరించటమనేది దాని బాధ్యత. బీఆర్‌జీఎఫ్ (బ్యాక్‌వర్డ్ రీజియన్స్ గ్రాంట్స్ ఫండ్) కింద ఆ నిధులను కేంద్రం సమకూర్చాలి. కానీ 2014-15, 2019-20, 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఢిల్లీ నుంచి మనకు ఒక్కపైసా రాకపోవటం విస్తుగొలిపే అంశం. ఫలితంగా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలైన ములుగు, ఏటూరు నాగారం, మహబూబాబాద్, దేవరకొండ, భూపాలపల్లి, ఆసిఫాబాద్, భద్రాచలం తదితర మారుమూల, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన మృగ్యంగా మారింది. ఆంధ్రప్రదేశ్ పునర్ విభజన చట్టంలో సైతం వెనుకబడిన ప్రాంతాలకు నిధులివ్వాలంటూ స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కేంద్రం పెడచెవిన పెట్టడం గమనార్హం.

ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. కేంద్రం రాష్ట్రాల పట్ల, ముఖ్యంగా తెలంగాణ పట్ల అనుసరిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యానికి ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయి. రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్ ద్వారా అందించాల్సిన సాయాలు, గ్రాంట్లు, నిధులకు మొండిచేయి చూపటం ద్వారా వాటి వెన్నెముకను విరవాలన్నది కేంద్రం ఎత్తుగడ. బలమైన రాష్ట్రాలు ఉంటేనే బలమైన కేంద్రం సాధ్యమవుతుందనే రాజ్యాంగ మౌలిక సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం. రాష్ట్రాలను తమ ముందు మోకరిల్లేలా.. బిచ్చగాళ్ల మాదిరిగా అడుక్కుతినేలా చేయాలన్న ఆరెస్సెస్ బుర్రలోంచి పుట్టిన దుర్మార్గపు ఆలోచనా విధానానికి అసలు సిసలు స్వరూపమే ఇది. అందుకే మోడీ ప్రభుత్వం రాష్ట్రాలను కనికరించదు.. అదనంగా ఒక్క పైసా ఇవ్వదు.

ఈ క్రమంలో ఆర్థికంగా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు వీలుగా రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు సాగాల్సిన తరుణం ఆసన్నమైంది. వామపక్షాల ఏలుబడిలో ఉన్న కేరళ ప్రభుత్వం ఇందుకోసం గతంలో కొంత ప్రయత్నించింది. అప్పట్లో ఆ రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి థామస్ ఐజాక్... వివిధ రాష్ట్రాల, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ఆర్థికశాఖ మంత్రులతో సమావేశాలు నిర్వహించారు. కేంద్రం అనుసరిస్తున్న ధోరణిపై చర్చలు, సమాలోచనలు చేశారు. ఆ క్రమంలో ఆయన తెలంగాణ ప్రభుత్వంతోనూ సంప్రదింపులు నెరిపారు. మళ్లీ అలాంటి వాతావరణమే ఇప్పుడు రావాలి. తమను ఆర్థికంగా అష్ట దిగ్బంధనం చేస్తున్న మోడీ సర్కారు వైఖరిపై నిరసన గళాలు విప్పాలి. ఈ ఆందోళన, పోరాటాల్లో ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిన గురుతర బాధ్యతను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తెరగాలి. అప్పుడే కేంద్రం మెడలు వంచటం సాధ్యమవుతుంది. లేదంటే షరా మామూలుగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయి.. రాష్ట్రాలు సమర్పించిన విజ్ఞాపనా పత్రాలు బుట్టదాఖలవుతాయి.

తలసరి, స్థూల ఉత్పత్తి పెరుగుదల దారిద్ర్యాన్ని నిర్మూలిస్తుందా?



సారంపల్లి మల్లారెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో తలసరి ఆదాయం రూ.1,24,104 ఉండగా 2023-24లో ఇది రూ.3,17,115లకు పెరిగినట్లు 2023 ఫిబ్రవరి 6న ఆర్థికమంత్రి హరీష్‌రావు తన బడ్జెట్ ఉపన్యాసంలో ప్రకటించారు. భారతదేశంలోనే తలసరి ఆదాయం పెరుగుదలలో రాష్ట్రం 3వ ర్యాంకులో ఉందని, ఇంత పెద్దఎత్తున ఆర్థిక వనరులు పెరిగిన రాష్ట్రం, స్థూల ఉత్పత్తి పెరిగిన రాష్ట్రం మరొకటిలేదని సగర్వంగా ప్రకటించారు. 2020-21లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ.13.59లక్షల కోట్లు కాగా 2021-22లో రూ.11.48లక్షల కోట్లకు తగ్గిపోయింది. తిరిగి 2022-23 సంవత్సరానికి రూ.13.28లక్షల కోట్లకు పెరిగినట్లు స్టాటిస్టికల్ నివేదికలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదలతో ముడిపెట్టి తలసరి ఆదాయం పెరిగినట్లు, తద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగుతున్నట్టు గణాంకాలు చెపుతున్నాయి. తలసరి ఆదాయం పెరిగినపుడు అంతకుముందు ఉన్న దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు ఎగువకు రావాలి. ఆదాయం పెరిగినప్పుడు ఆ కుటుంబం

సాధారణ బిచ్చగాడి ఆదాయం, రిలయన్స్ కంపెనీ ఆదాయం కలిపి సగటు చేస్తే బిచ్చగాడి ఆదాయం పెరిగినట్టు కనిపిస్తుంది. అందువల్ల కనీస అందుబాటులో ఉన్నవారి సగటు ఆదాయాన్ని ప్రకటించాలి తప్ప పొంతనలేని ఆదాయాలను ప్రకటించడం ప్రజలను మభ్యపుచ్చడమే అవుతుంది. ఆ పని చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో తమ ఆర్థిక నైపుణ్యతను ప్రదర్శిస్తుంటారు. కానీ అవి వాస్తవం కాదని ఎందరికి తెలుసు? ఆర్థికవేత్తలు వాస్తవ పెరుగుదలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పే బాధ్యతను వహించాలి.

విద్య-వైద్య సౌకర్యాలకు వ్యయం చేస్తారు. కానీ, గత 10 ఏండ్లుగా రాష్ట్రంలో అక్షరాస్యత 66.6శాతానికి మించలేదు. ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లలేక సాధారణ జబ్బులతో ప్రజలు చనిపోతున్నారు. ముఖ్యంగా గిరిజన, దళిత మహిళలు కనీస వైద్య సౌకర్యాలకు నోచుకోవడం లేదు. దారిద్ర్య రేఖకు ఎగువకు వెళితే తప్పనిసరిగా ఆ కుటుంబం విద్యా, వైద్యం మీద ఖర్చు చేయాలి. కానీ, రంగాలపై వ్యయం పెరిగినట్లు ఎలాంటి గణాంకాలు లేవు. కనీసం ఆవాసం కూడా లేని కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వ సర్వేలో 19శాతం ఉన్నట్లు తేలింది. ఆవాసం కాదుగదా ఆవాసానికి కావల్సిన భూమి కూడా లేని వారి సంఖ్య గణనీయంగా ఉన్నది. రాష్ట్ర ప్రజలను దారిద్ర్యం నుండి ఎగువకు తేవడంతో పాటు ఉపాధి కల్పన జరగాలి. 2014 నుండి నేటివరకు పరిశీలిస్తే, దారిద్ర్యరేఖకు ఎగువకు చేరినవారి సంఖ్య లేకపోగా దారిద్ర్యరేఖకు దిగువకు వెళ్ళినవారి సంఖ్య ఎక్కువగా ఉంది. 2016లో రాష్ట్రంలో 27.5శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండగా, 2022-23లో 31శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లు గణాంకాలు చెపుతున్నాయి.

ఇందుకు మరో ఉదాహరణను కూడా పరిగణించాలి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి రేషన్‌కార్డులు (తెల్ల కార్డులు) ఇస్తారు. ప్రభుత్వం 2017లో చేసిన సర్వే ప్రకారం రాష్ట్రంలో 1.02కోట్ల కుటుంబాలు ఉన్నాయి. ఇందులో 89.47లక్షల మందికి రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈమధ్య 12లక్షల మందిని డబుల్ కార్డులు ఉన్నాయనే పేరుతో తొలగించి, కొత్తగా 13.57లక్షల మందికి రేషన్‌కార్డులు ఇచ్చారు. ఈవిధంగా దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నపుడు రేషన్‌కార్డులు తగ్గించవచ్చు గదా? రేషన్‌కార్డులు పెంచుతున్నారంటేనే దారిద్ర్యరేఖకు లోబడినవారి సంఖ్య పెరుగుతున్నట్లు గుర్తించాలి.

దారిద్ర్యరేఖ అంటే ఏమిటి?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక వ్యక్తి ఆదాయం సంవత్సరానికి రూ.27,000లకు లోపు ఉన్నట్లయితే, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లు పరిగణించారు. 2013లో ఆహార భద్రతా చట్టం తెచ్చినపుడు, దారిద్ర్యరేఖ ఆదాయాన్ని మార్చారు. గ్రామీణ ప్రాంతాలలో ఒక కుటుంబానికి రూ.1.5లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ.2లక్షలు గీటురాయిగా నిర్ణయించారు. భూమి అయినచో, ఒక కుటుంబానికి 3.5ఎకరాల తరి (మాగాణి) లేదా 7.5ఎకరాల మెట్ట లోపు ఉన్నవారికి జాతీయ ఆహారభద్రతా కార్డు ఇస్తామని నిర్ణయించారు. రేషన్‌కార్డు పొందినవారికి కిలో బియ్యం చొప్పున తలసరి 4కిలోలు, కుటుంబానికి 20కిలోల సీలింగ్ వరకూ బియ్యం ఇవ్వవచ్చు. జాతీయ ఆహార భద్రతలో 10మంది కుటుంబసభ్యులకు 60కిలోల బియ్యం ఇవ్వాలని నిర్ణయించారు. తెలంగాణ విభజన జరిగిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.76,800 (నెలకు రూ.6400), పట్టణాలలో రూ.1,42,200 (నెలకు రూ.11850) వార్షిక ఆదాయం లోపు ఉన్నవారిని దారిద్ర్యరేఖకు దిగువగా నిర్ణయించారు. ఇంతవరకూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి ఎంత ఆదాయం ఉండాలనే స్పష్టత రాష్ట్రంలోగానీ, దేశంలోగానీ లేదు. ఒక్కో కమిషన్ ఒక్కొక్క నిర్ణయం చేస్తున్నది. టెండూల్కర్ కమిషన్ గ్రామీణ ప్రాంతాలలో రోజుకు తలసరి రూ.24, పట్టణాలలో రూ.36 ఆదాయానికి తగ్గితే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లు ప్రకటించింది. ఈ స్కేల్ ప్రకారం 5శాతం దారిద్ర్యరేఖనుండి ఎగువకు వచ్చినట్లు పేర్కొంది. వాద్వా కమిషన్ రోజుకు రూ.50 ఆదాయాన్ని లెక్కగట్టింది. ఆర్బీఐ మాజీ అధ్యక్షుడు రంగరాజన్ కమిషన్ రోజుకు రూ.100 ఆదాయం ఉండాలని, అంతకులోపు ఉన్నవారు తెలంగాణలో 50శాతం ఉన్నారని ప్రకటించింది. నేటికీ ఈ మూడు కమిషన్లను వివిధ సందర్భాలలో ఉపయోగిస్తున్నారే తప్ప కచ్చితమైన ఆదాయాన్ని మాత్రం నిర్ణయించలేదు. ఆహారభద్రతకు, విద్యాహక్కుకు, హాస్పిటల్ సౌకర్యానికి వివిధ ఆదాయ గీటురాళ్ళను నిర్ణయించి అమలుచేస్తున్నారు. తలసరితో పాటు సగటు నిర్ణయం కూడా భ్రమలు కల్పించేవే.

2020-21లో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 25శాతం ప్రభుత్వ రుణార్హత అనగా, రూ.2.05లక్షల కోట్లుగా ఉంది. 2022-23

ఇంతవరకూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి ఎంత ఆదాయం ఉండాలనే స్పష్టత రాష్ట్రంలోగానీ, దేశంలోగానీ లేదు. ఒక్కో కమిషన్ ఒక్కొక్క నిర్ణయం చేస్తున్నది. టెండూల్కర్ కమిషన్ గ్రామీణ ప్రాంతాలలో రోజుకు తలసరి రూ.24, పట్టణాలలో రూ.36 ఆదాయానికి తగ్గితే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లు ప్రకటించింది. ఈ స్కేల్ ప్రకారం 5శాతం దారిద్ర్యరేఖనుండి ఎగువకు వచ్చినట్లు పేర్కొంది. వాద్వా కమిషన్ రోజుకు రూ.50 ఆదాయాన్ని లెక్కగట్టింది. ఆర్బీఐ మాజీ అధ్యక్షుడు రంగరాజన్ కమిషన్ రోజుకు రూ.100 ఆదాయం ఉండాలని, అంతకులోపు ఉన్నవారు తెలంగాణలో 50శాతం ఉన్నారని ప్రకటించింది.

సంవత్సరానికి జీడీపీలో 24.3శాతం మాత్రమే రుణం తీసుకుని, రూ.3.22లక్షల కోట్లకు పెరిగింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరగడం వలన అందులో సగటు 25శాతం అయినప్పటికీ రాష్ట్ర అప్పులు పెరిగిపోతూనే ఉన్నాయి. రాష్ట్ర బడ్జెట్‌లో 18శాతం వడ్డీల కింద చెల్లిస్తున్నాము. తలసరిగానీ, సగటు కానీ ప్రకటించడం అంటే వాస్తవాలను భ్రమింపజేయడానికే ప్రభుత్వ ఆర్థికవేత్తలు నివేదికలు రూపొందిస్తున్నారు. ఒకవైపు దేశంలోగానీ,




రాష్ట్రంలోగానీ దారిద్ర్యం పెరిగిపోతూనే ఉంది. పట్టణాలలో 8శాతం నిరుద్యోగం ఉండగా నేడు అది 12.92శాతానికి పెరిగింది. గ్రామాలలో 25శాతం నుండి 38శాతానికి నిరుద్యోగం పెరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పాక్షిక ఉద్యోగం అనగా సంవత్సరంలో 120రోజులు మాత్రమే పని లభించే కుటుంబాలు 70శాతం వరకూ ఉన్నాయి. అయినా ప్రభుత్వం తలసరి ఆదాయం పెరుగుతున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దేశంలోనే మెరుగ్గా ఉన్నదని చెపుతున్నారు. అలా మెరుగ్గా ఉన్నపుడు 2014-15లో రూ.77వేల కోట్లు ఉన్న రాష్ట్ర రుణం, 2023-24 నాటికి రూ.4.35లక్షల కోట్లకు ఎలా పెరిగింది. రుణం పెరగడం కూడా దారిద్ర్య నిర్మూలనలో భాగమేనా?

రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదలను కూడా ఉటంకించి అభివృద్ధి జరిగినట్లు ప్రకటించారు. 2021-22లో 11.55లక్షల కోట్లుకాగా, 2022-23లో 13.5లక్షల కోట్లకు పెరిగినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొద్ది మంది పెట్టుబడిదారుల వ్యవస్థలో ఉత్పత్తి పెరగడం - గత సంవత్సరంపై ధరలు పెరగడం వలన స్థూల ఉత్పత్తి రేటు పెరుగుతుంది. దీనిని కూడా తలసరి ఆధాయం లాగా రాష్ట్ర పెరుగుదలకు గుర్తింపుగా ప్రకటిస్తారు. స్థూల ఉత్పత్తి పెరిగినప్పుడు రాష్ట్రంలో దారిద్ర్యం శాతం తగ్గాలి. కానీ దారిద్ర్యం పెరుగుతూనే ఉంది. తలసరి ఆదాయం, రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదల ఈ రెండు అంశాలను ప్రభుత్వాలు పదే, పదే ప్రచారం చేసుకుంటాయి. కానీ వీటివలన రాష్ట్రంలోగాని, దేశంలోకానీ దారిద్ర్య శాతం తగ్గినట్లు ఎక్కడ ఆధారాలు లేవు.

అనుత్పాదక రంగంపైనే వ్యయం

రాష్ట్ర ప్రభుత్వం తన పథకాలను, ప్రణాళికలను ఉత్పత్తి రంగం కాకుండా అనుత్పాదక రంగంపై వ్యయం చేయడంతో ఆశించిన పెరుగుదల రావడం లేదు. వ్యవసాయం, పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు కాగా టూరిజంతో పాటు మిగిలినవన్నీ అనుత్పాదక రంగాలకు చెందినవే. వాటినుండి వచ్చే ఆదాయం ఒక్కోసారి 70శాతంగా ఉండగా మరోసారి 30శాతానికి పడిపోతుంది. అది స్థిరమైన ఆదాయం కాదు. కానీ ఉత్పత్తి రంగం స్థిరంగా పెరుగుదల ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్ర స్థూల ఉత్పత్తికి వ్యవసాయ రంగం నుండి 15శాతం ఆదాయం వస్తుండగా పారిశ్రామిక రంగం నుండి 28శాతం ఆదాయం వస్తున్నది. ఏనాటికైనా వ్యవసాయ రంగంలో ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగినప్పటికీ అందులో ఉపాధి దినదినం తగ్గిపోతున్నది. యాంత్రీకరణ పెరగడం ద్వారా పారిశ్రామిక ఉపాధి శాతం పెరగడంతో పాటు వ్యవసాయ ఉపాధి శాతం తగ్గిపోతున్నది. తమ అవసరాలకు మించి అదనపు ఉత్పత్తి జరిగినప్పటికీ అమెరికా వ్యవసాయ ఉత్పత్తి దేశ స్థూల ఉత్పత్తిలో 1.2శాతం మాత్రమే. మన దేశంలో కూడా వ్యవసాయ యాంత్రీకరణ జరగడం వలన ఉత్పాదకత పెరగడంతో పాటు దేశ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయం కాంట్రిబ్యూషన్ తగ్గుతున్నది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధానాలనే వివిధ పేర్లతో అనుసరిస్తున్నారు తప్ప మౌలిక మార్పులు చేసి వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పాదకతను పెంచి, ఉపాధి కల్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. యాంత్రీకరణ ద్వారా వ్యవసాయరంగంలో ఉపాధి కోల్పోయి దరిద్రనారాయణుల సంఖ్య పెరుగుతున్నది. నేటికీ 40శాతం మంది ప్రజలు ఒక్కపూట భోజనానికి కూడా ఆదాయం సంపాదించుకోలేకపోతున్నారు. ఆర్థికవేత్తలు చెప్పిన గణాంకాల లెక్కలు చూసినపుడు దారిద్ర్యం పెరుగుతున్నది. అయినప్పటికీ తలసరి ఆదాయం పెరుగుతున్నదని, సగటు ఆదాయం పెరుగుతున్నదని బడ్జెట్లలో భ్రమలు కల్పించే పదాలు ఉటంకిస్తున్నారు. సాధారణ బిచ్చగాడి ఆదాయం, రిలయన్స్ కంపెనీ ఆదాయం కలిపి సగటు చేస్తే బిచ్చగాడి ఆదాయం పెరిగినట్టు కనిపిస్తుంది. అందువల్ల కనీస అందుబాటులో ఉన్నవారి సగటు ఆదాయాన్ని ప్రకటించాలి తప్ప పొంతనలేని ఆదాయాలను ప్రకటించడం ప్రజలను మభ్యపుచ్చడమే అవుతుంది. ఆ పని చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో తమ ఆర్థిక నైపుణ్యతను ప్రదర్శిస్తుంటారు. కానీ అవి వాస్తవం కాదని ఎందరికి తెలుసు? ఆర్థికవేత్తలు వాస్తవ పెరుగుదలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పే బాధ్యతను వహించాలి. •



ఇద్దరు నీచులు!

దేన్నీ ధిక్కారించ లేని
ఓ అభాగ్యుడు దారెంటా
చేతులు జోడించి కూర్చున్నాడు
గజ్జి కుక్క కంటే హీనమైన వాడొకడు
నిర్లజ్జగా కాలెత్తిండు!
ఇంత దుర్మార్గం
కళ్ళెదుటే ఇంత జరుగుతున్నా
సూర్యుడు కళ్ళు మూసుకో లేదు
గాలి ముక్కు మూసుకో లేదు
దారెంటా ప్రయాణాలు ఆగిపోలేదు
ఊగిపోతూ నాలో నేనే
భూనభోంతరాలు దద్దరిల్లేటట్లు
ఏదిరా నీ దేవుడని అరిచా!
'దేవుడు నీలా తొందర పడడ'ని
ఓ అశరీరవాణి నిశ్శబ్ద సమాధానం!
నిజానిజాలు తేల్చుకోలేని నేను
రాయి పట్టుకున్న చేతిని
నా వెనకే దాచుకున్న!
వాడి ఇల్లు కూల్చేసినందుకు
ప్రతీకార ఆనందమో
వాడి పాదాలు మరొకడు కడిగి
నెత్తిన చల్లుకున్నందుకు
అంతు లేని విజయ గర్వమో
నా ఆవేశాన్ని చల్లబరచ లేదు!
ఇద్దరు నీచులు
ఇంత పెద్ద దేశాన్నీ
అంతు లేని మానవ సమూహాన్నీ
అధికార మదంతో అవమానించినందుకు
ఆ ఇద్దరు ఎక్కడ కనిపించినా
నాలాగా దాచుకున్న రాళ్ళకు పని చెప్పండి!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
సెల్:9440233261

'ధరణి'పై మాటలు చెప్తే సరిపోదు! పరిష్కరించాలి...



గీట్ల ముకుందరెడ్డి

కాలానికనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను ప్రభుత్వాలు వినియోగించుకోవాలి. ప్రజలకు మరింత సౌకర్యాలు, సేవలందించాలి. ఇందుకు భిన్నంగా ధరణి వ్యవస్థతో అవస్థలు సృష్టించారు. ధరణికి ముందు ఉన్న భూ సమస్యలు పరిష్కారం కాకపోగా 2017-18లో భూ రికార్డుల ప్రక్షాళన సందర్భంగా కొత్తగా సృష్టించబడిన అనేక సమస్యలు ధరణి ద్వారా పరిష్కారం కావడం లేదు. తమ వద్దకు వచ్చిన సుమారు 15వందల కేసులు పరిశీలిస్తేనే 20రకాల సమస్యలు ఉన్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. తహసీల్దార్, జిల్లా కలెక్టర్ స్థాయిలో ఎన్ని కేసులున్నాయో జులై 15లోగా తెలియజేయాలని, పరిష్కార దిశగా తీసుకునే చర్యలపై రిపోర్టు ఇవ్వాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీని, సిసిఎల్ఎ కమిషనర్‌ని హైకోర్టు ఆదేశించింది. సుమారు పది లక్షలు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాల్సి ఉందని, 12లక్షలకు పైగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి.

రైతులు తమ కాళ్ల చెప్పులరిగేలా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ పెద్దలు మాత్రం ధరణి పోర్టల్ ఒక అద్భుతం అని ప్రచార్భాటాలు చేస్తుంటే ప్రధాన ప్రతిపక్షం తాము అధికారంలోకి వస్తే 'ధరణి'ని రద్దు చేస్తామని, బంగాళాఖాతంలో కలుపుతామని ప్రకటించింది. ఈ రెండు ధోరణులు రాజకీయ ప్రయోజనాల కోసం తప్ప సమస్యల పరిష్కారానికి ఉపయోగపడవు. ధరణి లేకుంటే రైతుబంధు రాదని కేసీఆర్ మాట్లాడటం ఓట్ బ్యాంకు రాజకీయాల కోసమే. రైతుబంధు ప్రారంభమయ్యే 2018 నాటికి ధరణి లేనేలేదు. అంతకుముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణమాఫీలు చేసినప్పుడు కూడా ధరణి లేకుండానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యాయి. 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ సర్వే చేపడతామని ప్రకటించినప్పుడు రైతులు, భూ యజమానులు సంతోషించారు. సర్వే నెంబర్ల ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే చేసి భూ హద్దులు నిర్ణయిస్తారని రైతులు భావించారు. నిజాం కాలంలో 1923 సంవత్సరం నుండి 1953 వరకు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో భూకమతాల వారిగా భౌతికంగా సర్వే చేసి భూ హద్దు రాళ్లు పాతారు. నెంబర్లు కేటాయించారు. 'నక్షా' (మ్యాపు)లు రూపొందించారు. అప్పటికి ఎటువంటి శాటిలైట్ వ్యవస్థ, డిజిటల్ పరికరాలు ఊహలో కూడా లేనికాలంలో మాన్యువల్‌గా అద్భుతమైన కచ్చితత్వంతో కూడిన 'నక్షా'లు భూ కమతాల వారిగా రూపొందించారు. గ్రామ పటాలు తయారు చేశారు. కొలతలు, స్కెలింగ్ నేటికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. మూడంచెల వ్యవస్థలో రికార్డులు భద్రపరిచారు. జిల్లా, తాలూకా, గ్రామం, పట్టాదారు పేర్లు, భూ విస్తీర్ణం, భూ స్వభావం రికార్డు చేశారు. ప్రభుత్వ భూములు, ఇనాం భూములు, బంజర, పోరంబోకు, గైరాన్ భూములు, గ్రామ కంఠం, సర్పేఖాస్ తదితర అనేక భూముల వివరాలు పొందుపరిచారు.

ఈ 8, 10 దశాబ్దాల కాలంలో అనేక మార్పులు జరిగాయి. ముఖ్యంగా భూ ఖండాల విభజన జరిగింది. వారసత్వ పంపకాలు, క్రయ విక్రయాలు, ప్రభుత్వ భూముల అసైన్‌మెంట్ వంటి అనేక మార్పులు వచ్చాయి. రెవెన్యూ రికార్డుల్లోని సర్వే నెంబర్లలో బై నెంబర్లు వేసి విభజించారు. కానీ బై నెంబర్లు, విభజన జరిగిన ప్రకారం 'నక్షా' (టిపన్)లో మార్పులు చేయలేదు. ఎక్కువ శాతం హద్దు రాళ్లు చెదిరిపోయాయి. క్షేత్ర స్థాయిలో భూ భౌతిక సర్వే నిర్వహించి, కాగితాల్లో రికార్డ్ అయిన సర్వే, బై నెంబర్లకు అనుగుణంగా హద్దు రాళ్ళు ఏర్పాటు చేస్తారని, 'నక్షా'లో తగు మార్పులు చేస్తారని తెలంగాణ రైతాంగం, భూ యజమానులు ఆశించారు. కానీ తెలంగాణ ప్రభుత్వం 2017లో భూ భౌతిక సర్వేకు బదులు భూ రికార్డుల ప్రక్షాళన మొదలుపెట్టి కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది. పట్టాదారు పేర్లలో తప్పులు, ఇంటి పేర్లలో తప్పులు, తండ్రి, భర్త పేరులో తప్పులు, భూ విస్తీర్ణంలో తప్పులు, భూ స్వభావంలో తప్పులు ఇలా అనేక తప్పులు చేసి రైతులకు వెతలు మిగిల్చింది. తెలంగాణ ప్రభుత్వం అధికార యంత్రాంగం సృష్టించిన తప్పులను సరి చేయకుండా 2020లో పట్టాదారు పాస్‌బుక్, భూ యజమాన్య హక్కుల సవరణ చట్టం తీసుకొచ్చింది. కౌలుదారు 'కాలమ్'తో సహా కొత్త పట్టాదారు పాసుబుక్‌లో అనేక 'కాలమ్స్' ఎత్తివేశారు. కౌలు రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కౌలు రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. బ్యాంకు రుణాలు, పంట నష్టపరిహారం పొందడం లేదు. బీమా సౌకర్యం కల్పించబడడం లేదు. పంటల పెట్టుబడి పతకమైన రైతుబంధు భూ యజమానులకే చెల్లించబడుతున్నది. డిజిటల్ రికార్డులు మాత్రమే ఉండే విధంగా సవరణలు చేసింది. ధరణి పోర్టల్ తీసుకువచ్చింది. ఆఫ్ లైన్ (భౌతిక) రికార్డుల కన్నా ఆన్‌లైన్ రికార్డులు చాలా భద్రంగా ఉంటాయి అన్నట్లుగా కేసీఆర్ మాట్లాడుతున్నారు. సైబర్ దాడులు, ఆన్‌లైన్‌లో డేటా చోరీలు అనేకం చూస్తున్నాం. పైగా ధరణిని ప్రయివేట్ కంపెనీ నిర్వహిస్తున్నది. గతంలో మూడు స్థాయిల్లో రికార్డులు భద్రపర్చేవారు. తీవ్రవాద దాడులు, వరద లాంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగిన ఒకచోట ధ్వంసమైన ఇంకోచోట భద్రంగా ఉండేది, ఇప్పుడు అలా కాదు.

రూల్ ఆఫ్ రైట్ (ఆర్ఓఆర్) చట్టం-1971 చాలా స్పష్టమైన గైడ్‌లైన్స్‌తో ఉన్నది. అర్థం పర్థం లేని పనికిరాని చట్టం 2020 ఆర్ఓఆర్ సవరణ చట్టం. ఒక చట్టం చేసే ముందు అనేక కోణాల్లో పరిశీలించాలి. ముఖ్యంగా భూ చట్టాలకు అనేకమైన, న్యాయపరమైన చిక్కులుంటాయి. రైతు సంఘాలను, క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులను, భూ పరిపాలన నిపుణులు, న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకొని చట్టం తీసుకురావలసింది. కానీ అన్ని ఆయనే (ముఖ్యమంత్రి) చేసినట్లు చెబుతూ ఉంటాడు. అందుకే ఇన్ని సమస్యలు వస్తున్నాయేమో. ఆర్ఓఆర్ సవరణ చట్టం ద్వారా ఉనికిలోకి వచ్చిన డిజిటల్ రికార్డుల 'ధరణి' పోర్టల్ అన్ని రకాల భూ సమస్యలకు పరిష్కారంగా చెప్పబడింది. కానీ అనేక సమస్యల పరిష్కారానికి ధరణిలో ఆకాశమే లేదు. రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకుంటే డబ్బులు రిటన్ రావడం లేదు. పాస్‌బుక్‌లు రెండు, మూడు నెలల నుండి రావడం లేదు. పాస్‌బుక్‌లు రాకుంటే ఎవరిని అడగాలనేది స్పష్టత లేదు. విల్ డీడ్ రిజిస్ట్రేషన్‌కు ఆప్షన్ లేదు. ఒక కుటుంబంలో ముగ్గురు వారసులుంటే ఏ ఒక్కరో విరాసత్ కోసం స్లాట్ బుక్ చేసుకుంటే వారికే వారసత్వ హక్కులు కల్పించబడతాయి. విచారణకు అవకాశం లేదు. ధరణిలో క్రమంగా ఒక్కొక్కటి పెంచుతూ 35మాడ్యూల్స్ చేర్చారు. బాధితులు పెట్టుకున్న పిటిషన్ అంగీకరించబడిందా లేదా రిజెక్ట్ చేశారా? రిజెక్ట్ చేస్తే కారణమేంటి అనేది తెలపడం లేదు. ఎవరిని అడగాలి, ఎవరు జవాబుదారో తెలియదు. నాలా కన్వర్షన్‌కు వెరిఫికేషన్ అవసరం లేదు. రిజిస్టర్ సర్టిఫై కాపీ ఇవ్వడం లేదు. మిస్సింగ్ సర్వే నెంబర్లు చేర్చడానికి సిసిఎల్ఏ ఆమోదించాలి. ధరణికి ముందు అనేక సర్వే నెంబర్లు మిస్సయ్యాయి. పాత రికార్డులు ప్రకారం మిస్ అయిన సర్వే నెంబర్లు అన్ని చేర్చవచ్చును. కానీ వేలకొద్దీ అప్లికేషన్స్ వస్తున్నప్పటికీ పెండింగ్‌లో పెడుతున్నారు. ధరణి యాప్‌లో చెప్పుకోదగినది ఏమైన ఉందంటే అది ధరణిలో ల్యాండ్ నమోదై ఉంటే స్లాట్ బుక్ చేసుకొని వెంటనే అమ్మకాలు, కొనుగోలు చేసుకోవచ్చు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్లను సమన్వయం చేసి రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ కావడం ఒక్కటే. అది కూడా పేదల కంటే పెద్దలకు ఎక్కువగా ఉపయోగపడేది. ధరణికి ముందు మ్యుటేషన్ కోసం తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరగాల్సి వచ్చేది. పాస్‌బుక్ కావాలంటే రూ.వెయ్యి, రెండువేలు కిందిస్థాయి సిబ్బంది తీసుకొని పాస్‌బుక్ ఇచ్చేవారు. ఇప్పుడు అధికారికంగానే ఎకరాకు రూ.2500 మ్యుటేషన్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. నాలుగెకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకుంటే రూ.10వేలు మ్యుటేషన్ ఛార్జీల కింద

నిజాం కాలంలో 1923 సంవత్సరం నుండి 1953 వరకు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో భూకమతాల వారిగా భౌతికంగా సర్వే చేసి భూ హద్దు రాళ్లు పాతారు. నెంబర్లు కేటాయించారు. 'నక్షా' (మ్యాపు)లు రూపొందించారు. అప్పటికి ఎటువంటి శాటిలైట్ వ్యవస్థ, డిజిటల్ పరికరాలు ఊహలో కూడా లేనికాలంలో మాన్యువల్‌గా అద్భుతమైన కచ్చితత్వంతో కూడిన 'నక్షా'లు భూ కమతాల వారిగా రూపొందించారు. గ్రామ పటాలు తయారు చేశారు. కొలతలు, స్కెలింగ్ నేటికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. మూడంచెల వ్యవస్థలో రికార్డులు భద్ర పరిచారు. జిల్లా, తాలూకా, గ్రామం, పట్టాదారు పేర్లు, భూ విస్తీర్ణం, భూ స్వభావం రికార్డు చేశారు. ప్రభుత్వ భూములు, ఇనాం భూములు, బంజర, పోరంబోకు, గైరాన్ భూములు, గ్రామ కంఠం, సర్పేఖాస్ తదితర అనేక భూముల వివరాలు పొందుపరిచారు.

ప్రభుత్వానికి చెల్లించాలి. మ్యుటేషన్ ఫీజు మాత్రమే కాదు, దరఖాస్తుదారులు పెండింగ్ సమస్యలన్నిటికీ వేలల్లో ఫీజులు చెల్లించుకోవాల్సి వస్తుంది. సమస్య సృష్టించింది ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం. ఫీజులు చెల్లిస్తున్నది మాత్రం రైతులు. గ్రీవెన్స్ రోజైన సోమవారం కలెక్టర్లకు వస్తున్న దరఖాస్తుల్లో భూ సమస్యలకు సంబంధించినవే అధికం.

అనేక సమస్యలపై వేసిన మంత్రివర్గ సబ్ కమిటీల లాగానే ధరణి, భూ సమస్యలపై వేసిన మంత్రివర్గ ఉప సంఘం కూడా ఉన్నది. ప్రారంభంలో కొన్ని మాడ్యూల్స్, ఆప్షన్స్ ధరణిలో చేర్చడం కోసం సూచనలు చేసి వదిలేశారు. ధరణికి ముందున్న రెవెన్యూ రికార్డులు పరిశీలించి, రికార్డులు అప్‌డేట్ చేసి ప్రభుత్వమే సమస్యలన్నీ పరిష్కరించాలి. బాధితుల వివిధ రకాల దరఖాస్తులను ఫీజులు లేకుండా నిర్దిష్ట పిరియడ్‌లో పరిష్కరించాలి. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమయ్యేవరకు తహసీల్దార్లకు అధికారమివ్వాలి. ప్రభుత్వ పెద్దలు ఇవి చేసిన తర్వాతే ధరణి గురించి మాట్లాడితే బాగుంటుందేమో!

సెల్:9490098857



చినుకులతోనే సరి...

కరీంనగర్ జిల్లా 16మండలాల్లోనూ వర్షాభావమే!

- గతేడాది సాధారణాన్ని మించి వర్షాలు పడితే...
- ఈ ఏడాది -37శాతమే కురిసిన వాన... ఆరుతడి పంటలపై తీవ్ర ప్రభావం
- ఇప్పటివరకు 50వేల ఎకరాల్లో వరినార్లుపోస్తే.. నాట్లు వేసింది 18వేల ఎకరాల్లోనే..
- పత్తి విత్తనాలువేసిందీ 29వేల ఎకరాల్లోనే..అందులోనూ 20శాతంసాగులో మొలకెత్తని విత్తులు
- వచ్చే వారం, పది రోజులు కీలకం... ఆగస్టు వరకు నాట్లు వేసే అవకాశం



ఐదేండ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ వానాకాలం తీవ్ర వర్షాభావ పరిస్థితులే కనిపిస్తున్నాయి. గతేడాది ఇదే సమయానికి సాధారణ వర్షపాతానికి రెండింతలు వాన పడితే ఇప్పుడు కనీసం 37శాతం కూడా వానలు పడలేదు. అందులోనూ అడపాదడపా చినుకులతోనే సరిపెడుతున్న వరుణుడు సాగురంగంపై తీవ్ర ప్రభావాన్నే చూపుతున్నాడు. మొత్తంసాగులో సింహభాగంగా 2.72లక్షల ఎకరాల్లో సాగయ్యే వరి ఇప్పటివరకు కేవలం 50వేల ఎకరాల్లోనే నారు పోశారు. 18వేల ఎకరాల్లోనే నాట్లు వేశారు. పత్తి పరిస్థితీ అదే విధంగా ఉండగా.. వచ్చే వారం, పది రోజులు కీలకంగా మారింది. ఆగస్టు వరకు నాట్లు వేసుకునే అవకాశం ఉన్ననేపథ్యంలో పక్షం రోజులుగా కాళేశ్వరం ఎత్తిపోతలతో ఎదురెక్కుతూ ప్రాజెక్టుల్లోకి చేరుతున్న గోదావరినీళ్లు కొంత ఊరటనిస్తున్నాయి.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నైరుతి రుతుపవనాల మందగమనం కారణంగా వర్షాల జాడలేకుండా పోయింది. ఎక్కడో ఓ చో ట అడపాదడప పడుతున్న చిరు జల్లులతోనే రైతులు పంటలు సాగుచేస్తున్నారు. అదునుకు అనుగుణంగా వర్షాలు లేకపోవడం తో పంటల సాగుపై ప్రభావం పడుతోంది. గతేడాది ఇదే సమయానికి సాధారణ వర్షపాతం 205.2మిల్లీమీటర్లకుగాను 454.1 మిల్లీమీటర్ల వర్షం కుసింది. ఈ ఏడాది ప్రస్తుతం 205.6 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికిగాను కేవలం 129.6మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఇందులో గతేడాది సాధారణాన్ని మించి 20శాతం అధికంగా వర్షంపడిన మండలాలు 12వరకు ఉంటే ఈ ఏడాది ఒక్కటీ లేవు. అందులోనూ కనీసం సాధారణ వర్షపాతంలో 20శాతం నుంచి 60శాతంలోపు వర్షాలు కేవలం 10 మండలాల్లోనే పడ్డాయి. ఇక మిగిలిన 6 మండలాల్లో 20శాతంలోపే వర్షం పడింది. వానాకాలం పంటలకు జులై నెల అత్యంత కీలకం కాగా.. 80 శాతానికి పైగా మండలాల్లో వర్షాలు లేక సాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ ఏడాది రుతుపవనాల రాకే ఆలస్యమైంది. తర్వాత కూడా అడపాదడపా కొద్దిపాటి వర్షాలు మాత్రమే కురిశాయి. తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు కష్టాలు తప్పడంలేదు.

పంట రకం	సాగు అంచనా
వరి	2,27,500
పత్తి	48000
మొక్కజొన్న	4500
కందులు	2500
పెసర	1000
పల్లి	300
పసుపు	100
కూరగాయలు, ఇతరములు	10150



ఆగస్టు వరకు నాట్లు వేసుకోవచ్చు

- వాసిరెడ్డి శ్రీధర్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారి

ప్రస్తుతం అడపదడప కురుస్తున్న వర్షాలతో పత్తి విస్తీర్ణం ఆశాజనకం గానే ఉంది. చాలా చోట్ల పత్తి విత్తనాలు నాటే పని వేగం అయింది. మరో నాలుగు రోజు ల్లోపు ఆశించిన మేర వర్షాలు వస్తేనే ప్రస్తుతం ఉన్న పంటలు గట్టెక్కు తాయి. వరి నాట్లు ఆగస్టు వరకు వేసుకోవచ్చు. మరోవైపు కాళేశ్వరం జలాలు ప్రాజెక్టుల్లోకి వస్తున్న క్రమంలో ఆయకట్టు సాగుకు ఢోకా ఉండబోదు.

జూన్ 1 నుంచి బుధవారం నాటికి జిల్లాలో కురిసిన వర్షపాతం వివరాలు

మండలం	సాధారణం (మిల్లీమీటర్లలో)	నమోదైన వర్షపాతం (మిల్లీమీటర్లలో)
గంగాధర	210.07	166.8
రామడుగు	184.4	122
చొప్పదండి	225	128.2
కరీంనగర్‌రూరల్-1	---	----
కరీంనగర్‌రూరల్-2	221	82.4
గన్నేరువరం	181.2	134.2
కరీంనగర్	217.5	92.2
మానకొండూర్	200.09	110.6
తిమ్మాపూర్	222.6	187.8
చిగురుమామిడి	170.6	124.1
సైదాపూర్	183.8	195.4
శంకరపట్నం	198.2	169.8
వీణవంక	207.7	126.6
హుజూరాబాద్	221.7	124.6
జమ్మికుంట	219.3	85.4
ఇల్లందకుంట	219.7	94.0

ఒకటికిరెండుసార్లు విత్తనాలు నాటినా మొలకెత్తకపోవడంతో నష్టపోతున్నారు. పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేసిన రైతులు రోజూ వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రానున్న వారం పది రోజులు రైతులకు అత్యంత కీలకం కానున్నాయి.

కరీంనగర్ జిల్లాలో వరినార్లు పోసింది 50వేల ఎకరాల్లోనే...

ప్రస్తుతం జిల్లాలో కేవలం 50వేల ఎకరాల్లోపే రైతులు వరినార్లు పోశారు. అందులోనూ బావులు, ఇతర నీటి వనరుల కింద 17,980 ఎకరాల్లో నాట్లు వేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. 32,473 ఎకరాల్లో పచ్చిరొట్టను సాగు చేసి పొలాల్లో వాటిని దున్ని నీరు రాగానే నాట్లు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. 1011 ఎకరాల్లో మొక్కజొన్న సాగు, 39 ఎకరాల్లో పెసర సాగు చేశారు. ఇక పత్తి విషయానికొస్తే 29,291 ఎకరాల్లో విత్తనాలు వేశారు. వర్షాభావ పరిస్థితుల్లో 20శాతం పత్తి మొలకెత్తకుండా పోవడంతో మళ్లీ రైతులు ఆ విత్తనాలను విత్తుకోవాల్సి వచ్చింది. వరుసగా నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పత్తి సాగుకు జీవం వచ్చినట్టయింది. మొలకెత్తని చోట రైతులు పెట్టిన కొత్త విత్తనాలు మొలకెత్తడానికి అనువైన పరిస్థితులు నెలకొనఆనయి.

వచ్చే వారం, పది రోజులు కీలకం...
ఆగస్టు వరకు నాట్లు వేసే అవకాశం

భూమిలో పదును రావడం లేదు. దీంతో అక్కడక్కవ వచ్చిన పత్తి మొలకలు ఎర్రబారుతున్నాయి. ప్రధానంగా గంగాధర, రామడుగు మండలాలతోపాటు పలుచోట్ల ఎర్రబారిని మొలకలు కనిపిస్తున్నాయి. మరో నాలుగైదు రోజుల్లో సమద్ధిగా వర్షాలు కురవకపోతే పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నెల 15వ తేదీ వరకు మాత్రమే పత్తి విత్తనాలు విత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కాగా, వర్షాలు కురవకపోతే సాగును మానేయడం ఉత్తమమని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఈ నెల 15 తర్వాత పత్తి విత్తనాలు విత్తితే దిగుబడిపై ప్రభావం చూపుతుందని, తద్వారా రైతులు పత్తి సాగుపై పెట్టిన పెట్టుబడులు రాక నష్టపోయే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాదికి భిన్నంగా వర్షాలు వెనుకపట్టు పట్టడంతో రైతులంతా ఆందోళనకు గురవుతున్నారు. గత ఏడాది వానాకాలంలో పత్తి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సారైనా గట్టెక్కుతామని భావించినా వరుణుడు కరుణించకపోవడంతో రైతుల కంటిమీద కునుకు లేకుండా పోయింది.



తీగలగుట్టపల్లి ఆర్వోబీకి మోక్షం

- నేడు రైల్వేవంతెన పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి గంగుల
- ఆరేండ్లుగా కేంద్ర, రాష్ట్ర సర్కారు మధ్య ఊగిసలాట
- ఎట్టకేలకు నిర్మాణ శంకుస్థాపనకు నేడు ముహూర్తం ఖరారు
- సేతుబంధన్ కింద కేంద్రం రూ.126కోట్లు విడుదల
- శంకుస్థాపనకు కొన్ని గంటల ముందు సమాచారం ఇవ్వడం పట్ల ఎంపీ సంజయ్ ఆగ్రహం

ఏండ్లుగా ఎదురుచూస్తున్న తీగలగుట్టపల్లి ఆర్ఓబీ (రైల్వేవంతెన) పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సేతుబంధన్ కింద కేంద్రం రూ.126కోట్లు నిధులు మంజూరు చేయగా నేడు (గురువారం) రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీసంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆ పనులకు శంకుస్థాపన చేయబోతున్నారు. కరీంనగర్ - మంచిర్యాల ప్రధాన రహదారిపై ప్రయాణికులకు ప్రతిరోజూ పదిసార్లు గేటు పడ్డప్పుడల్లా అష్టకష్టాలు పడుతూ వచ్చారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ప్రతిసారీ అరగంటకుపైగా ఎదురుచూసే ప్రయాణికులు ఒక్క అడుగుతో కరీంనగర్ జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ఆరేండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఊగిసలాటగా మారిన ఈ ఆర్ఓబీ వంతెన పనులు ప్రారంభం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధానంగా చొప్పదండి, ధర్మారం, వెల్గటూర్ మండలాలు సహా లక్షెటిపేట, జన్నారం, నిర్మల్, మంచిర్యాల జిల్లా ప్రజలు కరీంనగర్ చేరుకోవాలంటే ఈ ప్రధాన రహదారి ఒక్కటే మార్గంగా ఉంది. ఇదే సమయంలో నిత్యం వేలాది వాహనాలు, లక్షల్లో జనం ఈ దారి గుండానే ప్రయాణిస్తున్నారు. అయితే కరీంనగర్ జిల్లా కేంద్ర శివారు తీగలగుట్టపల్లికి చేరుకోగానే రైల్వేక్రాసింగ్ వద్ద పడుతున్న గేటు వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. అత్యవసర పనుల కోసం జిల్లా కేంద్రానికి వచ్చే వారికి గేటు పడిన సమయంలో టైం వృథా అవుతోంది. అందులోనూ ప్రాణాపాయ స్థితిలో అంబులెన్సుల్లో వచ్చే వాహనాల్లో రోగులు ప్రాణాలు పోయిన ఘటనలూ ఉన్నాయి. మూడు రోజుల కిందట ఓ వ్యక్తికి గుండెపోటు రావడంతో జగిత్యాల నుంచి కరీంనగర్‌కు అంబులెన్సులో తరలించారు. సరిగ్గా రైల్వే క్రాసింగ్‌కు వచ్చేసరికి గేటుపడింది. సుమారు అరగంటకుపైగా గేటు తెరుచుకోకపోవడంతో సదరు రోగి అక్కడే ప్రాణాలు వదిలాడు. గేటుదాటిన 50 అడుగుల దూరం నుంచే అపోలో మొదలుకుని అనేక ఆస్పత్రులు ఉన్నాయి. పది నిమిషాల ముందే తీసుకొస్తే ప్రాణాలు కాపాడేవారమని వైద్యులు ఇలాంటి ఘటనలో చాలాసార్లు చెప్పారు. ఈ రైల్వే క్రాసింగ్‌ను ఆకునే స్టేషన్ ఉండటం, రైలు ఇంజిన్ మార్చినప్పుడల్లా, లేదా గూడ్స్, ఇతర ప్యాసింజర్ రైళ్లు వెళ్లినప్పుడల్లా ప్రతిరోజూ కనీసం పది సార్లు ఈ గేటు వేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రాసింగ్ వద్ద వంతెన నిర్మించాలని ఎన్నో ఏండ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారు.

ఎట్టకేటలకు శంకుస్థాపన స్థాయికి వంతెన అడుగులు

2014లో కరీంనగర్ ఎంపీగా బి.వినోద్‌కుమార్ ఎన్నోమార్లు ఆర్వోబీ నిర్మించాలని కేంద్రానికి లేఖలు రాశారు. సదరు శాఖ కేంద్ర మంత్రులనూ కలిశారు. శివారు గ్రామపంచాయతీగా ఉన్న తీగలగుట్టపల్లి పంచాయతీని కేవలం ఆర్వోబీ నిర్మాణం సులభతరం చేసేందుకు కార్పొరేషన్‌లో విలీనం చేశారు. అనంతర ఎన్నికల్లో బీజేపీ నుంచి ఎంపీగా బండి సంజయ్ గెలిచారు. మూడేండ్లయినా ఆయన కూడా ఆ నిర్మాణం విషయమై పెద్దగా పట్టించుకోలేదనే విమర్శ ఉంది. ఈ క్రమలో రూ.100 కోట్లతో వర్క్‌షేరింగ్ పద్ధతిన కేంద్రం 80శాతం, రాష్ట్రం 20శాతం నిధుల ఖర్చు భరించాలని చెప్పింది. ఇదే సమయంలో బ్రిడ్జి నిర్మాణ విషయంలోనూ ఇరు ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు వచ్చాయి. ఆ ప్రతిపాదన అటకెక్కిన పరిస్థితి వచ్చింది. ఇటీవల సేతుబంధన్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం ఈ బ్రిడ్జి నిర్మాణానికి రూ.126.74 కోట్లు 2022 నవంబర్‌లో మంజూరు చేసింది. ఈ లెక్కన ఆర్వోబీ నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును కేంద్రమే భరించనుంది. నిర్మాణ బాధ్యతలను మాత్రం రాష్ట్ర సర్కారు చూడనుంది. ఏదేమైనా నేడు మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో పనులకు శంకుస్థాపన చేయడం శుభసూచికంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆహ్వానం పట్ల ఎంపీ సంజయ్ ఆగ్రహం

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు బుధవారం సాయంత్రం ఆర్ఓబీ నిర్మాణ శంకుస్థాపనకు ఆహ్వానించారు. అది కూడా జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ ఎంపీ వ్యక్తిగత సహాయకులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ముందుస్తు షెడ్యూల్ ప్రకారం ఎంపీ వారణాసి పర్యటనలో ఉన్నారని సదరు సిబ్బంది వెల్లడించారు. ఈ క్రమంలో ఉదయం ప్రోగ్రామ్ ఉంటే కొద్ది గంటల ముందు సమాచారం ఇవ్వడం పట్ల ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రికాప్రకటన విడుదల చేశారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ మంజూరు తమ ఘనతేనంటూ నీతులు చెబుతున్న బీఆర్ఎస్ నేతలు 8 ఏళ్లగా పనులెందుకు చేపట్టలేదు? అంటూ ప్రశ్నించారు. ఆర్వోబీ నిర్మాణ వ్యయంలో అసలు రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత ఉందో ప్రజలకు సమాధానం చెప్పాలి?అని డిమాండ్ చేశారు. నయాపైసా కూడా కేటాయించకుండా ఇచ్చిన మాట తప్పిన అధికార పార్టీ నేతలు ఇప్పుడు ఇదంతా తమ ఘనతేనంటూ చెప్పుకోవడం సిగ్గుచేటు.

జీపీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి



సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న గీట్ల ముకుందరెడ్డి

నవతెలంగాణ - మానకొండూర్

గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారం రోజులుగా మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె శిబిరాన్ని బుధవారం సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి, నాయకుడు సిహెచ్.భద్రయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఆర్సిలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌గా వేతనం రూ.19వేలు చెల్లించాలని, జీవో నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15వేలు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. జీవో నెం.51ని సవరించి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, పాత కేటగిరీలన్నింటినీ యథావిధిగా కొనసాగించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారంతో పాటు కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయితీలలో ఆదాయమున్న చోట వేతనాల పెంపునకు అనుమతినివ్వాలని, 2011 జనాభా ప్రకారం కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికుల్ని తీసుకోవాలని, ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని, సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్. సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని వాటికి నగదు రూపంలో అలవెన్సులు చెల్లించాలన్నారు. వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలన్నారు. డిమాండ్ల పరిష్కరం కోసం జెఎసి ప్రతినిధులతో వెంటనే ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అంజయ్య కార్యదర్శి గాడిచర్ల సురేష్, ఉపాధ్యక్షుడు జన్నవరం రమేష్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని మానకొండూర్ నియోజక వర్గ బిజెపి ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, జిల్లా కార్యదర్శి, గంగిపల్లి ఎంపిటిసి రంగు భాస్కరా చారి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



నవతెలంగాణ - శంకరపట్నం

గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె బుధవారం అంబేద్కర్ విగ్రహం ముందు 7వ రోజు కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం : డాక్టర్ సిహెచ్.ప్రదీప్ కుమార్

నవతెలంగాణ-కరీంనగర్



రక్తదానం చేస్తున్న హాస్పిటల్ సిబ్బంది

రక్తదానం ఆపద సమయంలో మరొకరికి ప్రాణదానం చేస్తుందని లైఫ్‌లైన్ హాస్పిటల్ చైర్మెన్, డాక్టర్ సిహెచ్ ప్రదీప్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పుట్టిన రోజు సందర్భంగా తన హాస్పిటల్ సిబ్బంది రక్తదాన చేయడం అభినందనీయమన్నారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహాలను తొలిగిస్తూ వారిని అవసర సమయాల్లో రక్తదానం చేసేలా ప్రోత్సాహించాలన్నారు. శిబిరంలో హాస్పిటల్ సీఈఓ డాక్టర్ కంచన్, డ్యూటీ డాక్టర్లు శ్రీకాంత్, రాజు, సిబ్బంది సాయికృష్ణ, ప్రణయ్, ముజీబ్, సాబీర్, వసీమ్, అనిల్, రమేష్, ఆనంద్, మహేందర్, వేణు, ఆరుణ్, తిరుమల్, అజయ్, శ్రీనివాస్, హాస్పిటల్ నిర్వాహకులు సిహెచ్.ప్రశాంత్ కుమార్, చిట్టుమల్ల కొండయ్య పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై సమగ్ర విచారణ చేపట్టాలి

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ పట్టణ ప్రాంతంలో రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నా సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై పీడీ యాక్టు నమోదు చేయాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్‌లోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్‌తో పాటు సంబంధిత అధికారులు నాలుగు రైస్ మిల్లులపై తనిఖీలు నిర్వహించి తూతూ మంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. పౌరసరపాల శాఖ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఎలాంటి అక్రమాలు జరిగే అవకాశం ఉండదని, శాఖలోని కొందరు అధికారుల అవినీతి మూలంగా పేద ప్రజలకు వెళ్లాల్సిన రేషన్ బియ్యాన్ని దొడ్డిదారిన కొందరు రైస్ మిల్లు యజమానులు రీసైకిలింగ్ చేసి ప్రభుత్వానికి అంటగడుతున్నారని అన్నారు. మంగళవారం జరిగిన తనిఖీల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని బహిర్గతం అవుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు అప్పగిస్తే అదే ధాన్యాన్ని కొందరు రైస్‌మిల్ వ్యాపారులు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తనిఖీలు నిర్వహిస్తున్నంత సేపు అధికారులతో బాగానే ఉన్నా అక్రమాలు బయటపడేసరికి సదరు రైస్ మిల్ వ్యాపారి అక్కడి నుండి జారుకుని అనారోగ్యం పేరుతో జారుకున్నాడని తెలిపారు. విచారణ సమయంలో సదరు రైస్ మిల్లు యజమానికి ఒక ఉన్నత స్థాయి అధికారి సలహా ఇవ్వడంతోనే అక్కడి నుండి జారుకుని హాస్పిటల్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపణలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్న రైస్‌మిల్ వ్యాపారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే వ్యాపారి పలుమార్లు అక్రమ పద్ధతుల ద్వారా రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేస్తూ దొరికిన సందర్భాల్లో కటకటాల్లోకి వెళ్లారని గుర్తుచేశారు. సదరు మిల్లు యజమాని జైలుకు వెళ్లినప్పటికీ తన అవినీతి దందాను ఆపకపోగా మరింత పెద్ద ఎత్తున ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేస్తూ కోట్లు గడిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా రైస్ మిల్లులు నిర్మిస్తున్నాడని, ఆ వ్యాపారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సదరు రైస్ మిల్లు వ్యాపారి ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని సకాలంలో ప్రభుత్వానికి బియ్యం అందించని వ్యాపారులపై కోట్ల రూపాయల ఫైన్ వేసినా ఇప్పటివరకు ఏ ఒక్క రైస్‌మిల్ నిర్వాహకుడు ఫైన్ కట్టలేదన్నారు. అధికారులను మచ్చిక చేసుకొని ఫైన్ ఎగవేసే ప్రయత్నాల్లో ఉన్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు వెల్మారెడ్డి రాజిరెడ్డి, గుండేటి వాసుదేవ్, కదిరే రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

కాంగ్రెస్ పార్టీవి వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలు

రైతులకు కరెంట్ ఎందుకన్న రేవంత్... రేపు రైతుబంధు, బీమా కూడా వద్దంటారు..

బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

నవతెలంగాణ - కరీంనగర్

వ్యవసాయానికి 3గంటల కరెంట్ సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీవి వ్యవసాయ, రైతువ్యతిరేక విధానాలు తేటతెల్లం అయ్యాయని బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. బుధవారం నగరంలోని ఆయన మీసేవ కార్యలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉచిత కరెంటు వద్దనడం రైతులను అవమాన పరచడమేనని, రేవంత్‌రెడ్డి వెంటనే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం ప్రభుత్వం చేయని రైతు సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మొదటి నుంచి తెలంగాణ రైతుల పై చిన్నచూపు చూసిందన్నారు. తెలంగాణలో కరువు పీడిత ప్రాంతాలను చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన లో సాగునీరు, కరంటు ఇవ్వకుండా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి కరువుకు నిలయంగా, వలసలకు మారుపేరుగా చేశారని మండిపడ్డారు. తెలంగాణ వస్తే ఏమొస్తుంది అనే దానికి సమాధానం మొత్తం దేశం యాసంగిలో ఎంత వరి పండిస్తుందో, అంతకు ఎక్కువగా తెలంగాణ వరి పండించే స్థాయికి రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ తీసుకువెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను రైతాంగం తిప్పికొట్టాలన్నారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోభివృద్ధి నచ్చని రేవంత్‌రెడ్డికి ఎంత కండ్ల మంట ఉందో ఆయన మాటలను బట్టి అర్థమవుతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, పార్టీ యూత్ నగర అధ్యక్షుడు దీకొండ కుల్‌దీప్‌వర్మ నాయకులు సాయికృష్ణ, మీర్ షౌకత్ అలీ, వాజిద్, ఆరె చంద్రశేఖర్‌గౌడ్, చేతి చంద్రశేఖర్, మెరుగు శ్రీనివాస్, సత్తినేని శ్రీనివాస్, ఓడ్నాల రాజు, నారదాసు వసంతరావు, అఫ్రోజ్ ఖాన్, గందే కల్పన, కర్రె పావని పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

ప్రభుత్వ స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ జిల్లా ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు జీతాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పఠశాల పరిధిలో 40 సంవత్సరాలుగా నెలకు రూ.5200 నిర్ణీత వేతనంపై పూర్తిస్థాయి పని గంటలు పాఠశాలలో స్వీపర్‌గా పని చేస్తున్నారన్నారు. ఈ జీతాలతో మా కుటుంబ పోషణకు సరిపోవడం లేదని వాపోయారు. జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలన్నారు. కనీస వేతన మంజూరు చేయాలని, బేషరతుగా అందరిని రెగ్యులర్ చేయాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అర్హతను బట్టి స్వీపర అందరిని ప్రమోషన్స్ ఇచ్చి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్, అటెండర్ పోస్టుల్లో భర్తీ చేయాలన్నారు. ఏపీఎస్ రెడ్డి హైపవర్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, 10వ పీఆర్సీ సిఫారసులు అమలు చేయాలని, 2014 జూన్ 2 వరకు పని చేస్తున్న స్వీపర్ల రెగ్యులర్ చేయాలని, లాస్ట్ గ్రేడ్ పే స్కేలు అమలు చేయాలని, 61సంవత్సరం నుంచి రిటైర్డ్ అయిన స్వీపర్లకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించి, పెన్షన్ రూ.10500 ఇవ్వాలని, చనిపోయిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి పాంద్రాల రమేష్, జిల్లా కోశాధికారి సందవేని మొండయ్య, నాయకులు శంకరయ్య, ఎస్డీ అలీం, భూమయ్య రాజమల్లు, లింగయ్య, రాములు, రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

నివేశన స్థలాల కోసం జర్నలిస్టుల ఆందోళన

జమ్మికుంటలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

సంఘీభావం తెలిపిన ప్రతిపక్ష పార్టీలు



దీక్ష చేస్తున్న జర్నలిస్టులు

నవతెలంగాణ - జమ్మికుంట : నివేశన స్థలాల కోసం జర్నలిస్టులు పోరుబాట పట్టారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ జమ్మికుంట పట్టణంలో బుధవారం నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుల బతుకులు స్వరాష్ట్రంలో ఆగమ్యగోచరంగా మారాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జర్నలిస్టులందరికి నివేశన స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం సారంగపాణి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మారెపల్లి మొగులయ్య, కాంగ్రెస్ నాయకురాలు పూదారి రేణుకశివకుమార్, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ కుడితాడి బాపూరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు పంతటి రవీందర్, భూపతి సంతోష్ కుమార్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరకిల్ల భానుచందర్, నియోజకవర్గం అధ్యక్షుడు నేదురు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి సౌడమల్ల యోహన్, వల్సిరెడ్డి శ్రీనివాస్, సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి సీఎస్ఆర్ ఆర్ నిధులతో డిజిటల్ గంథ్రాలయం ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-గోదావరిఖని:



సింగరేణి సిఎస్ ఆర్ నిధులతో డిజిటల్ గంథ్రాలయం... సింగరేణి స్టేడియంలో ఓపెన్ జిమ్, సింథటిక్ వ్యాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సింగరేణి సిఎండి శ్రీధర్‌ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. బుధవారం హైదరాబాద్‌లో సింగరేణి సిఎండిని ఎమ్మెల్యే కలిసారు. సింగరేణి ద్వారా వైద్య కళాశాల ఏర్పాటు సింగరేణి సిఎండి శ్రీధర్ కృషి చేశారని ఎమ్మెల్యే తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో సింగరేణి మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం, కార్మిక పిల్లలకు 5శాతం మెడికల్ సీట్లు కేటాయించడం, సింగరేణి కార్మికులకు 50 బెడ్లతో ప్రత్యేక వార్డు కార్పొరేట్ వైద్యాన్ని అందించడం జరుగబోతుందన్నారు. సహకారం అందించిన సిఎండికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలపారు. డిజిటల్ గంథ్రాలయం, సింగరేణి స్టేడియంలో ఓపెన్ జిమ్, సింథటిక్ వ్యాకింగ్ ట్రాక్ ఏర్పాటుపై సిఎండి సాను కూలంగా స్పందించారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తానిపర్తి గోపాల్‌రావు తదితరులున్నారు.

ధర్నాకు తరలిన మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



తరలివెళుతున్న మున్సిపల్ కార్మికులు

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ సీడీఎంఏ ఆఫీస్ ఎదుట ధర్నాకు పెద్దపల్లి మున్సిపల్ కార్మికులు బుధవారం తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల ను పర్మినెంట్ చేయాలని, 11 పీఆర్సీ ప్రకారం వేతనాలు అమలు చేయాలని, ప్రమాదం బీమా సౌకర్యం కల్పించాలని రూ.25 లక్షలు ఇవ్వాలని ధర్నా చేపడుతున్నట్టు తెలిపారు.

ఘనంగా బిఆర్ఎస్ నేత రాకేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కేక్ కట్ చేస్తున్న నాయకులు

తెలంగాణ ఉద్యమ నేత, టీఎస్టీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్‌కుమార్ జన్మదిన వేడుకలు పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, మిత్రులు,అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఉప్పు శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్ నాయకుడు ఉప్పు రాజు హాజరై కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు మోబిన్, పడాల సతీష్‌గౌడ్, రేవెల్లి స్వామి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఉప్పు శివకుమార్, బొయిని మనోజ్, తిరుమల్‌రావు, విద్యాసాగర్, సుమన్, పుట్ట గట్టయ్య, నాగుల ఓదెలు, ఆసిఫ్, కంది సంపత్, సాయి లక్ష్మణ్, నాగరాజ్, శిరీష్, ఆడపు సంతోష్ పాల్గొన్నారు.

సీపీ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



పాలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పోలీసులు దొంగతనం కేసును చేదించి తమ సొమ్మును అందించిన సందర్భంగా రేగడిమద్దికుంట అల్లీపూర్‌కు చెందిన మల్లమ్మ కుటుంబ సభ్యులు సీపీ రెమా రాజేశ్వరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పోలీసులకు జీవితాంతం రుణపడి ఉంటామని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కథలాపూర్.



తాండ్రియాల గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షుడు గడిలా గంగా ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఇటీవల మరణించిన సూర రాజవ్వ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు గడిలా గంగా ప్రసాద్ అందజేయడం జరిగింది. తండ్రియాల సర్పంచ్ గడిలా గంగా ప్రసాద్ జన్మదిన సందర్భంగా తండ్రియాల బిసి సెల్ అధ్యక్షుడు బైకని మధు సూర రాజవ్వ ఇల్లు పూర్తిగా పాడైపోయిన విషయం తెలుసుకొని ఇల్లు పైకి సరిపడా టార్పాలిన్ కవరును రాజవ్వ కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



ఆర్డీవోను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌గా పని చేసి ఆర్డీవో పదోన్నతిపై వేరే జిల్లాకు బదిలీపై వెళ్లిన కుందారపు మహేశ్వర్‌కు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది మహేశ్వర్‌ను సన్మానించారు. వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ తిమ్మని రాములు, డిప్యూటీ తహసీల్దార్ పద్మ,ఏపీఎం శంకర్, సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు అనురాధ, సబీనా, ఆర్ఐ గంగాధర్, గంట రాజేశ్వర్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ సమీక్షా సమావేశం

నవతెలంగాణ- కరీంనగర్



మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్

ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్ కార్యాలయంలో రీజియన్ సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. రీజియన్‌లోని డిపోల పనితీరు, వాటి ఆర్థిక పరిస్థితి, డిపోల పనితీరు మెరుగుపర్చడానికి చేపట్టవలసిన చర్యలు, ప్రయాణీకులకు కల్పించిన వివిధ రాయితీ పథకాలు, ప్రజలలోకి వాటిని తీసుకెళ్లే చర్యలపై డిపో మేనేజర్లు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు, రీజనల్ మేనేజరు తగు సూచనలు చేశారు. కరీంనగర్ రీజియన్‌లో ఈ ఆర్థిక సంవత్సరం జూన్ మాసానికి 6 డిపోలు (జగిత్యాల, మెట్‌పల్లి, హుజురాబాద్, మంథని, కరీంనగర్ -1, వేములవాడ) లాభాలలో ఉన్నాయని, మిగతా డిపోల సిబ్బంది కూడా లాభాలు ఆర్జించుచున్న డిపోలను ఆదర్శంగా తీసుకొని సమిష్టి కృషితో రానున్న రోజులలో నష్టాల నుంచి లాభాలలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్)ఎన్. చందర్‌రావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్)కె. సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇప్పల్లపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా తాటి నాగరాజు

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలంలోని ఇప్పల్లపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడిగా తాటి నాగరాజును నియమించినట్టు మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తెలిపారు. మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు నస్పూరి సదయ్య పార్టీ కార్యకలాపాలకు పవ్యతిరేకంగా పని చేస్తూ కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, నాయకులు, కార్యకర్తలు తెలుపగా, సదయ్యను తొలగిస్తూ, నూతన అధ్యక్షుడిగా నాగరాజును నియమించినట్టు స్పష్టం చేశారు.

సామాజిక వేత్త దేవీ లక్ష్మీ నరసయ్యకు పరామర్శ

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:



పరామర్శిస్తున్న కోట కుమార్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ పోలీస్, సామాజిక వేత్త దేవి లక్ష్మీ నరసయ్యను అక్షర గ్రూప్స్ చైర్మన్ కోటకుమార్ బుధవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అక్షర గ్రూప్ తరపున తమ వంతు సహకారాలు అన్నివేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు.

లక్ష్య సాధనకు పట్టుదల తోడైతే విజయాన్ని ఆపలేరు

- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కార్యక్రమంలో పాల్గొన్న నైనా జైస్వాల్, మేధా చిరంజీవి

నవతెలంగాణ-వెల్గటూర్



మాట్లాడుతున్న జైస్వాల్



సన్మానిస్తున్న మంత్రి కొప్పుల దంపతులు

మండల కేంద్రంలోని వీఎస్ఆర్ గార్డెన్‌లో ఎల్ఎమ్ కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల స్నేహలత ఆధ్వర్యంలో 'విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై ఉత్తేజ పరిచే' కార్యమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి బలమేధావి నైనా జైశ్వాల్, ప్రముఖ విద్యావేత్త స్పోకెన్ ఇంగ్లిష్ నిపుణులు మేధా చిరంజీవి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జైస్వాల్ మాట్లాడుతూ.. కొండలలో కోకిల పాట ఎంత మధురంగా ఉంటుందో పల్లెల్లో పట్టణాల్లో అక్షర దీపం వెలిగిన రోజు దీపావళి అని భావించి కొప్పుల స్నేహలత ఈశ్వర్ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, మిత్రులు, కులాలు, మతాలు, బంధుత్వాలు తెంచుకోవచ్చు కానీ చదువు ఒక నీడలాంటిది, అటువంటి నీడను ప్రదానం చేస్తున్న పుణ్యాత్ములు మన కొప్పుల దంపతులకు అభినందనలు తెలిపారు. గ్రామాన్ని , మండలాన్ని జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని, ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఆత్మ విశ్వసంతో ముందడుగు వేస్తె ఏదైనా సాధించగలం అనే నినాదానికి పునాది వేయా లన్నారు. అనంతరం మేధా చిరంజీవి మాట్లాడుతూ.. ఏదైనా తీసుకోవడం సులువుగా తీసుకో వచ్చు కానీ ఇవ్వడం చాలా కష్టం అని, పేదవారు ఇవ్వలేరు ధనవంతుడు ఇవ్వగలరు. ధనవంతులు అంటే నా దృష్టిలో డబ్బు కలిగి ఉండటం కాదన్నారు. యూత్ ఎప్పుడు శారీరకంగా, మానసికంగా, భావోద్వేగంగా ఎప్పుడు ధనవంతులూ ఉండాల న్నారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ అతిథు లను సన్మానించారు. సుమారుగా 2000వేల మంది విద్యార్థులు పాల్గొనగా వారికీ ఫైల్ బ్యాగ్‌ను అందించారు. ఈకార్యక్రమంలో ముద్రు ముత్యాల నాయుడు మాజీ వైస్ ఛాన్స్ లర్ అధికవి నన్నయ యూనివర్సిటీ, శరత్‌కుమార్ అద్దంకి శ్రీనివాసన్ , మునిస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ నిర్వాహకులు ఎస్ పి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. .

అన్ని కులాల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

- ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య

నవతెలంగాణ-ముత్తారం:



పంపిణీ చేస్తున్న ఎంపిపి

అన్ని కులాల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య అన్నారు. ముత్తారం మండలం పోతారం గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 12 మందికి 12 యూనిట్లను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో బుధవారం పంపిణీ చేశారు. లబ్ధిదారులు బత్తుల కొమురయ్య, బత్తుల అనిల్, మేకల ఓదెలు, నెత్తెట్ల శ్రీనివాస్, కట్ల మల్లయ్య, నెత్తెట్ల సంతోష్, నెత్తెట్ల శంకరయ్య, బత్తుల శ్రీనివాస్, గోసుకుల రమేష్, చిన్నవేన శ్రీనివాస్, చెనవేన కుమారస్వామి, చెనవేన రవీందర్‌లకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైఎస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మండల పశు వైద్యాధికారి అజయ్ కుమార్, మైదంబండ ఎంపిటిసి బియయ్యాని శ్యామల సదానందం, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు, పారుపల్లి ఎంపిటిసి రామగళ్ల పోచమ్మ మధూకర్, ఉప సర్పంచ్ తాడూరి నరేందర్, బిఆర్ఎస్ ముత్తారం మండల ఉపాధ్యక్షులు బత్తుల అనిల్ కుమార్ తదితరులున్నారు.

రామగుండంలో 10వేల హెల్త్ కార్డులను పంపిణీ చేస్తాం

- బిఎస్‌పి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్

నవతెలంగాణ-గోదావరిఖని:



హెల్త్ కార్డులు అందజేస్తున్న నాయకులు

రామగుండం నియోజకవర్గంలో 10,000 పేద, మధ్యతరగతి కుటుంబాలకు హెల్త్ కార్డులను పంపిణీ చేస్తామని బిఎస్‌పి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్ అన్నారు. బుధవారం అంతర్గాం మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులకు బిఎస్‌పి రామగుండం నియోజకవర్గ ఇచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణానికి చెందిన సిగ్మా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిగ్మా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిఈఓ నరేష్ చేతుల మీదుగా కార్మికులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిగ్మా హాస్పిటల్ సీఈఓ యం.నరేష్, పీఆర్ఓ శ్రీనివాస్, బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు జనగామ మల్లేష్, చిలుక రాంమూర్తి, కాసర్ల పోషమల్లు, ప్రశాంత్, వికాస్ లతో పాటు తూడూరి శ్రీనివాస్, మాలెం సురేష్, మహేష్, తమ్మనవేని శంకర్, కొండ కరుణాకర్ రావు, రాపోలు విద్యాకర్ రావు తదితరులున్నారు

రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం

- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

నవతెలంగాణ-గోదావరిఖని:



మౌన సత్యాగ్రహ దీక్ష చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం పూర్తిగా అప్రజాస్వామికం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. దేశంలో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపిస్తూ, నిరసనగా జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గోదావరిఖని జనక్ భవన్‌లో బుధవారం మౌన సత్యాగ్రహ దీక్షను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీపార్లమెంట్ సభ్యత్వం రద్దు పూర్తిగా చట్టవిరద్ధమని, ప్రజాస్వామ్యం పూర్తిగా కూని చేయబడిందని అన్నారు. ఆనాడు పార్లమెంట్ నిండు సభలో తమ నాయకురాలు రేణుకా చౌదరిని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శూర్పణఖ అని అనలేదా అని ప్రశ్నిస్తూ... మరి దానికి ప్రధాన మంత్రికి ఏం శిక్ష వేయాలో బిజెపి నాయకత్వం తెలపాలని అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సదానందం, ధర్మపురి, వంగలక్ష్మిపతి గౌడ్, ఆరెపల్లి శ్రీనివాస్, బూర జగన్మోహన్, నీరటి సాగర్, గడ్డం వెంకటేశ్వర్లు, తాటి రాజయ్య, అల్లావుద్దీన్, దేవాచారి, గణపతి దామోదర్, ఆంజనేయులు, చంద్రారెడ్డి, వెల్తురు సత్యనారాయణ, కుమారస్వామి తదితరులున్నారు.

టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం



యైటింక్లైన్ కాలనీలో...



రామగిరి మండలంలో..



మల్యాల మండలంలో..



మల్లాపూర్ మండలంలో...

నవతెలంగాణ-కోరుట్ల

టీపీసీసీ రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటు విషయంలో చేసిన వ్యాఖ్యలు కాక రేపుతున్నాయి. రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా మండలంలోని సంగెం గ్రామంలో రేవంత్‌దిష్టి బొమ్మను రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షుడు సుదవేని భూమయ్య ఆధ్వర్యంలో దహనం చేశారు. గ్రామ సర్పంచ్ చెప్యాల నర్సయ్య, గ్రామ మాజీ సర్పంచ్ జక్కని గణేష్, వార్డు మెంబర్‌లు లక్ష్మిరెడ్డి, రాజు, దేవయ్య, సింగిల్‌విండో డైరెక్టర్‌లు శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

రామగిరి :రామగిరి మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడి దిష్టి బొమ్మను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆధ్వర్యంలో దహనం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్ ,యూత్ అధ్యక్షుడు సుధాకర్, బిసి సెల్ అధ్యక్షుడు బుద్దే ఉదయ్,అల్లం తిరుపతి, డైరెక్టర్ సైండ్ల సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సైండ్ల తిరుపతి, కొలిపాక సత్తన్న రొడ్డ శ్రీనివాస్, పాల్గొన్నారు.

మల్యాల:మల్యాల మండల సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి పిండప్రదానం చేశారు. జడ్పీటీసీ కొండపాల్యల రామ్మోహన్‌రావు, మల్యాల మండలం సర్పంచుల ఫోరంల అధ్యక్షుడు మిట్టపెల్లి సుదర్శన్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, చైర్మన్ మధుసూదన్ రావ్, రైతుబంధు అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి. మల్యాల ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

యైటింక్లైన్ కాలనీ: 8వకాలనీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం ఆధ్వర్యంలో 18వ డివిజన్ అల్లూరు సబ్ స్టేషన్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాదే అంజలి దేవీ, గోపాల్‌రావు, దాసరి బాలరాజు, గుడేళ్ళి రాంచందర్, పులి రాకేష్, పోతుల రాజమల్లు పాల్గొన్నారు.

జగిత్యాల : జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టి, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ చంద్ర శేఖర్ గౌడ్, రైతులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మల్లాపూర్ మండల కేంద్రంలో స్థానిక భరతమాత కూడలి వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ముద్దం శరత్‌గౌడ్, ప్రేమ్, డబ్బా రమేష్, క్యాతాం సురేష్, క్యాథాం జీవన్‌రెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఉయ్యాల లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్, తిప్పర్తి సురేష్, పెద్దిరెడ్డి అశోక్, బుచ్చి రమేష్, మేకల సతీష్ ,మహేష్, లక్పతి పాల్గొన్నారు.

పెగడపల్లి:పెగడపల్లి మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అగ్రరాజ్యంలో ప్రెస్‌మీట్ పెట్టి రాజకీయ నాయకులకు రైతులపై అవగాహన లేనట్టుగా రేవంత్‌రెడ్డి మాట్లాడారని. దొడ్డిదారిన అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. రైతులు ఒక్కతాటిపైకి వచ్చి ఆలోచించాలన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కోరుకంటి రాజేశ్వర్ రావు, నందగిరి సింగిల్ విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కరుణాకర్‌రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మెనస్వామి, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు నలువాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీసీలకు జనాభా ప్రతిపాదికన టికెట్లు ఇవ్వాలి

నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్



సమావేశంలో పాల్గొన్న బిసి నాయకులు

బీసీలకు జనాభా ప్రతిపాదికన అన్ని పార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని బిసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్.కె గార్డెన్స్‌లో రౌండ్ టేబుల్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రఘువీర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. బీసీలకు జనాభా ప్రతిపాదికన ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గ టికెట్ బలహీన వర్గాలకు కేటాయించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్ రాజయ్య, మాజీ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ చేతి ధర్మయ్య , ఓదెల జడ్పీటీసీ గంట రాములు, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూషణ వేణి రమేష్‌గౌడ్, కందుల సదానందం, దాసరి ఉష, బోర్ల ధనుంజయ, గుండేటి రాజేష్, ఆకుల వివేక్ పటేల్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్రకు టీఎన్‌జీవో జగిత్యాల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్రకు సంబంధించిన గోడపత్రికను టిఎన్జీఓ జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగశశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ యాత్ర ఈనెల 26న జగిత్యాలలోకి ప్రవేశిస్తుందన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవో జిల్లా నాయకులు షాహిద్ బాబు, రవీందర్, రాజేందర్, హకీం, సుగుణాకర్, శైలజ, మమత, కావ్యశ్రీ, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఉద్యోగులు, టీఎస్‌పీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్, జిల్లా కోశాధికారి గొల్లపల్లి మహేష్‌గౌడ్, జిల్లా నాయకులు బోగ శీను, ఉస్కమల్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవపూర్ రైల్వే ట్రాక్ పక్కన గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవాపూర్ రైల్వే ట్రాక్ పక్కన సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఒక వ్యక్తి మతదేహం గుర్తించడం జరిగిందని బసంతనగర్ ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. మతుడు ప్రమాదవశత్తు ట్రైన్ నుంచి పడిపోయినట్టు కనపడుతుందని, మతుడు స్కై బ్లూ కలర్ టీ షర్ట్, నేవీ బ్లూ కలర్ లోయర్ వేసుకొని ఉన్నాడని తెలిపారు. తల, చేతులపై రక్త గాయాలయి ఉన్నాయని, ఎవరైనా గుర్తించినట్లయితే బసంత్ నగర్ ఎస్సై వెంకటేష్ ఫోన్ నెంబర్ 8712656509కి సమాచారం అందించాలని తెలిపారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోదావరిఖని:



సీఎం కేసీఆర్‌ను రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం తెలంగాణ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రామగుండం మెడికల్ కళాశాలకు సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌గా నామకరణం, సింగరేణి కార్మికులకు 50 బెడ్స్‌తో ప్రత్యేక వార్డు ఏర్పాటు, సింగరేణి కార్మిక పిల్లలకు వైద్య కళాశాలలో 5 శాతం కోటాను కేటాయింపుపై సీఎంకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న కర్సి కమ్మి భూములు సుమారు 1018 ఎకరాలు పెద్దంపేట, రాయదండి ఇతర గ్రామాల రైతులకు పట్టాలు ఇవ్వాలని సిఎంను ఎమ్మెల్యే కోరగా.. రెవెన్యూ సెక్రెటరీ నవీన్ మిట్టల్‌కు ఆదేశాలు జారీ చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సింహపురంలో గ్రంథాలయ వారోత్సవాన్ని పురస్కరించుకొని పుస్తకాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాహితి గ్రంథాలయం, గోదావరిఖని వ్యవస్థాపకులు ఏలేశ్వరం స్నేహ వెంకటేశ్వర్లు ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ... పాఠశాలలోని గ్రంథాలయ పుస్తకాలు సద్వినియోగం చేసుకొని విజ్ఞాన సముపార్జన సాధించాలని తెలిపారు. గ్రంథాలయ ప్రతినిధులు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్. యం. పద్మ ఉపాధ్యాయులు జగదీశ్వర్, సతీష్ రెడ్డి, సొరయ్య, సమ జోతివాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



బోనం ఎత్తుకున్న నల్లమనోహర్

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో ఎస్సీ కాలనీలో బుధవారం పోచమ్మ బోనాల వేడుకలకు వైభవంగా నిర్వహి ంచారు. డప్పు చప్పుళ్ల నత్యాలతో మహిళలు ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లమనోహర్‌రెడ్డి, సర్పంచ్ గాండ్ల మల్లేశం, సామజిక సేవకుడు, విశ్రాంత ఆర్మీ జవాన్ మేకల విజయ్ కుమార్, నారాయణదాసు అశోక్, తోట వెంకన్న, నీలి శ్రీకాంత్, మేకల వంశీ, ఎస్సీ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



విద్యార్థులు బుక్స్ పంపిణీ

ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, కోమటి కొండాపూర్. కోజన్ కొత్తూరులో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు మొత్తం 90 విద్యార్థులకు నోట్ బుక్స్ సామాగ్రిని ఫ్రెండ్స్ ట్రస్ట్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, గౌడ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు రాజన్న, భగత్ తేజ, మణిదీప్, దీపక్, రాజేష్ పాల్గొన్నారు

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే సిఎంలో రామగుండం ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ఉద్యోగులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్.సుమన్ వర్షాకాలంలో దోమల నుంచి సంక్రమించే డెంగీ, మలేరియా, చికున్ గున్య, జపనీస్ ఎంకెఫలైటిస్ వంటి వ్యాధుల గురించి, వాటి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గని మెనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, గని ఫిట్ సెక్రటరీ నేరెళ్ల సదయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ ఎండి.ఫిరోజ్ ఖాన్, ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులున్నారు.

పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



అర్ధనగ్న ప్రదర్శనలు పంచాయతీ కార్మికులు

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది బుధవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మర్రిగడ్డ జగన్, ఉపాధ్యక్షుడు మండల అనంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి జిల్లపెల్లి రమేష్, నిరటి రతన్. కార్యవర్గం సభ్యులు, మధు, గంగాధర్, గంగారాం , శ్రీను, రాజన్న, గంగు, సురేష్, రాజమణి, బుమన్న, పోసన్న, లచ్చన్న ముత్తయ్యా తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విచ్ఛినం చేయడానికి కుట్రలు పన్నుతున్నారు

జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్



సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారానికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ గ్రామపంచాయతీ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్ మాట్లాడుతూ సమ్మె విచ్ఛిన్నం చేయడానికి పై అధికారులు, నాయకులు కుట్ర చేస్తున్నారని, గ్రామంలో పరిశుభ్రత కొరకు ఇతరులను కూలీలను తీసుకువచ్చి మురికి కాల్వలు, రోడ్డు శుభ్రం చేయించాలని చూస్తున్నారన్నారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇదేవిధంగా మీరు చేస్తే త్రాగునీటి సరఫరాకు ఇచ్చిన మినహాయింపును వెనక్కి తీసుకొని త్రాగు నీటి సరఫరా బంద్ చేయటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇట్టి సమ్మెలో మండల గౌరవ అధ్యక్షులు రేసు రాజయ్య, మండల అధ్యక్షులు జక్కుల మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నారాపురం నర్సయ్య, గాదం రాందాసు, బాయికాడి చిన్న లక్ష్మి పండుగ భారతవ్వ, లక్ష్మి నర్సయ్య రాజు, దేవయ్యలు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచి త్వరతి గతిన పూర్తి చేయాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- అధికారుల పనితీరుపై ఆగ్రహం

నవతెలంగాణ - వీర్నపల్లి

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరత గతిన పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. వీర్నపల్లి మండలంలోని కంచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.4లక్షల 15వేలు, బావుసింగ్ తండా పాఠశాలలో రూ.3లక్షల 5వేలతో చేపట్టిన వాటర్ సంప్, తాగునీరు, ఎలక్ట్రిసిటీ, తదితర అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవరం పరిశీలించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో 1.6కిలో మీటర్ల మేర 12మీటర్ల వెడల్పుతో ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్డు ప్రాజెక్టుపై ఫోకస్ చేయాలని ఇంజనీర్‌లను ఆదేశించారు. ఇప్పటికే క్లియర్‌గా ఉన్న 1.2కిలో మీటర్ల మేర రోడ్డుకు సంబంధించి వారం రోజుల్లోగా డిస్ మాంటిల్, ఇరువైపులా విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్, వాటర్ వర్క్‌లు సంబంధిత అధికారులు పూర్తి చేయాలన్నారు. ఆ వెంటనే ఆర్అండ్‌బీ అధికారులు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవో టి.శ్రీనివాసరావుకు సూచించారు. కంచర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు ఆశించిన వేగంగా జరగకపోవడంపై జిల్లా కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు.కంచర్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉద్దేశించిన టాయిలెట్ బ్లాక్ నిరుపయోగంగా ఉండడం, నరెగా కింద కొత్త టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి విద్యాశాఖ అధికారులు, ఎంపీడీవో, ఉపాధి హామీ ఏపీవో ప్రతిపాదనలు పంపక పోవడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి ఆమోదం తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు కలెక్టర్ హుకూం జారీ చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పక్షం రోజుల్లోగా పూర్తి చేయడంతో పాటు పనులు పూర్తయిన వెంటనే నిర్దేశిత



పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పేయింటింగ్ పనులను కూడా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. చివరగా మోడల్ స్కూల్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ చాన్స్ పేరుతో ఇస్తున్న కంప్యూటర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు.కంప్యూటర్ శిక్షణ ఎట్లా ఉంది? అని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏమవ్వాలి అనుకుంటున్నారు? అంటూ ప్రశ్నించారు. శిక్షణను సద్వినియోగం చేసుకుంటే అది విద్యార్థులకు భవిష్యత్తులో అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలంలో రాష్ట్ర మంత్రి శ్రీకే తారక రామారావు ప్రత్యేకత అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి ప్రజలకు, విద్యార్థులకు సదుపాయాలను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌ఓ టి.శ్రీనివాసరావు, జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూలా, సర్పంచ్ పాటి దినకర్, రజిత, జెడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, ఆర్అండ్‌బీ అధికారి ఈఈ శ్యామ్ సుందర్, తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఇన్‌చార్జి ఎంపీడీఓ నరేష్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ డీఈఈ సమ్మిరెడ్డి, ఏఈ నాగరాజు, సెస్ డైరెక్టర్ మల్లేశం, మండల నాయకులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు.



విద్యాశాఖ సూపరిండెంట్ కు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహించే కార్మికుల సమస్యలను పరిష్క రించాలంటూ, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, విద్యాశాఖ సూపరింటెండెంట్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలని పెండింగ్ బిల్లులు విడుదల చేసి తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, మరియు మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, సిఐటియు జిల్లా నాయకులు మోర అజయ్,సూరం పద్మ, చిలుక బాబు, లక్ష్మణ్, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

వీఆర్ఏల క్రమబద్ధీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

సుంకరి ఇస్సాదారుల డిమాండ్



నవతెలంగాణ - వేములవాడయ: రాష్ట్రంలో బీఆర్ఏలుగా విధులు నిర్వహిస్తున్న వారందరినీ క్రమబద్ధీకరణ చేస్తామని సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ప్రకటనను వెంటనే వెనక్కు తీసుకోవాలని సుంకరి ఇస్సాదారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వేములవాడ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఈ సందర్భంగా సుంకరి ఇస్సాదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు సుంకరి ఇస్సాదారులందరూ ఓటబంది విధానములో వంతుల వారీగా విధులు నిర్వహిస్తున్నారని, దీనిపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు 8వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, మంత్రి కేటీఆర్ సైతం తమను ఆదుకుంటామని హామీ ఇచ్చాడని, ఒకవేళ వీఆర్ఏ నియామకాలను ప్రత్యేక్ష పద్ధతిలో, పరీక్షలు నిర్వహించి నియమిస్తే తమకేం ఇబ్బంది లేదని, తమను కాదని క్రమబద్ధీకరణ చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క పర్శరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెరా ప్రభాకర్, వేములవాడ మండల అధ్యక్షుడు ఎరగోక్కుల గట్టయ్య, ఉపాధ్యక్షుడు బూర బాలనర్సు, దామెరా నర్సయ్య, గొట్టే రాజయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండల కేంద్రంలో దోసల గూడెం ఎస్సీ కాలనీలో ఎనిమిది నెలల కిందట అంబేద్కర్ భవన నిర్మాణాన్ని కూల్చివేశారు. కాగా భవనాన్ని పునఃనిర్మించాలని జై భీమ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో దోసల గూడెం కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు జీడి బాల్ కుమార్, జిల్లా నాయకులు దోసల ఉపేంద్ర,మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, టేకుమల్ల బాలయ్య, మల్యాల బాల్ నర్స్, దోసల కార్తీక్, దాసరి సత్యం, గొల్ల నిశాంత్, జక్కుల రాజు, గాదం రాజ నర్సు, దోసల ప్రేమ్ కుమార్, ఎర్రోళ్ల బిక్షపతి, బరిగెల మహేషు, దోసల రామచంద్రం, మద్దెల రాజు, ఏడబోయిన శ్యాం, బరిగే లాలు, దాసరి రామచంద్రం,గంధం శంకర్, తుమ్మల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు



నిరాహారదీక్ష చేపట్టిన దోసల గూడెం కాలనీ వాసులు

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

నవతెలంగాణ - గంభీరావుపేట : గుండె పోటుకు గురైన వ్యక్తికి సత్వరమే సీపీఆర్ అందిస్తే వారికి ప్రాణాలు కాపడవచ్చని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టరు వేణు గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గంభీరావుపేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సీపీఆర్ దశలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచ వ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్టులు, గుండె కేసులు అధికంగా నమోదు అవుతున్నాయన్నారు. ప్రాణానికి మించింది ఏది లేదని వెంటనే 108కు సమాచారం ఇవ్వాలని, వాహనం వచ్చే పది నిమిషాల వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరిని అందిస్తే నిండు ప్రాణాన్ని, కుటుంభాన్ని కాపాడినవారిమి అవుతామ న్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాస్, సృజన్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రమేష్, గంభీరావుపేట ఎస్ఐ బి.మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఇల్లంతకుంట : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పోలీస్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ, సీపీఆర్ పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ రోడ్డు భద్రతా ,ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. గ్రామాల్లో అందరికీ రోడ్ భద్రత మీద అవహన కలిపించాలని కమిటీ సభ్యులను కోరారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ వాడాలని, మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు . క్రమశిక్షణ పాటించాలని సూచించారు. అంతేకాకుండా సీపీఆర్ పై డాక్టర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమేష్ ,శరణ్య పాల్గొన్నారు .

గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి



నవతెలంగాణ - వీర్నపల్లి : రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె బుధ వారంతో 7వ రోజుకు చేరింది. గ్రామపంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితి కార్మిక సంఘం మండల అధ్యక్షులు నర్సయ్య మాట్లడుతూ పర్మనెంట్ చేయాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.19వేలు జీతం ఇవ్వాలనీ, ప్రమాద బీమా రూ.10లక్షలు ఇవ్వాలి, హెల్త్ కార్డ్‌లు అందజేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ను సవరించి మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితి మండల కార్యదర్శి శేఖర్, మండల నాయకులు గుర్రపు సురేష్,నాయకులు కమల్, శ్రీను,నగేష్, రమేష్ ,యాదగిరి , హరీష్, నర్సవ్వ, భూమవ్వ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి వాఖ్యలను వక్రీకరించారు..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన..



రాజన్న సిరిసిల్లలో సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకుల ఆందోళన

నవతెలంగాణ - సిరిసిల్ల : టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా చంద్రంపేట సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు.

తంగళ్ళపల్లి : కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలకు చెప్పుల దండలు వేసి దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. టెక్స్ టైల్ పార్క్ గేటు ముందు మంత్రి కేటీఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు చెప్పుల దండ వేశారు. కాంగ్రెస్ నాయకులు నామాపూర్‌లో సబ్ స్టేషన్ ముందు నిరసన తెలిపి, ధర్నా నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఇల్లంతకుంట : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షుడు వినయ్, మాజీ మండల అధ్యక్షుడు పసుల వెంకట్ , నరేందర్ రెడ్డి, నరేష్ ,మంజూర పాల్గొన్నారు .

రుద్రంగి : మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, జిల్లా ఫిషరిస్ చైర్మన్ సిరికొండ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి : ఓటమి భయంతోనే బీఆర్ఎస్ లీడర్ల అసత్య ప్రచారాలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ అధ్వర్యంలో మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మ దహనాని యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

కొనరావుపేట : రైతులకు ఉచితంగా వ్యవసాయానికి కరెంట్ ఇచ్చింది కేవలం కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్ అన్నారు. మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు.

వేములవాడ : పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నం చేశారుపోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కాంగ్రెస్ శ్రేణులను నిలువరించి దిష్టిబొమ్మను లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని చివరికి తోపులాటకు దారితీసింది. దీంతో కొద్దిసేపు రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్, శ్రీనివాస్ గౌడ్, ముడికే చంద్రశేఖర్, కనికరపు రాకేష్, తోటలహరి, పాత సత్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ - వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ అన్నదాన ట్రస్ట్ సభ్యుడు, కౌన్సిలర్ మారం కుమార్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మారం ప్రశాంత్ అందించిన సహకారంతో బుధవారం వేములవాడ పట్టణంలోని తిప్పా పూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.భాస్కర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందించడం చాలా సంతోషంగా ఉందంటూ ట్రస్ట్ సభ్యులకు, మారం కుమార్ కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వంగల మహేష్, బి.శ్రీనివాస్, టి.శ్రీధర్, ఎం. శ్రీదేవి, జె. సంగీతల తో పాటు మై వేములవాడ అన్నదాన ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ , తాళ్లపల్లి ప్రశాంత్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, చల్లా సత్తయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్రతి సబ్ స్టేషన్‌కు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ వేలాడాలి

- బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య
- నాయకులు, కార్యకర్తలకు పిలుపు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న విద్యుత్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ జిల్లాలో ఉన్న ప్రతి విద్యుత్ సబ్ స్టేషన్కు వేలాడాలని బిఆర్ఎస్ నాయకులకు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులతో బుధవారం ఆయన మాట్లాడారు. ఆయా మండలాల పరిధిలో అందరూ టిఆర్ఎస్ మండల స్థాయి నాయకులు బాధ్యత తీసుకొని ఒక్కొక్క సబ్ స్టేషన్ వద్ద కనీసం 50మందికి పైగా బిఆర్ఎస్ నాయకులు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బస్వాపూర్ గ్రామంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి దహనం చేశారు.



బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

ముస్తాబాద్ : యరేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ముస్తాబాద్ మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, తదితలున్నారు.

ఇల్లంతకుంట : రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ ఎస్ నాయకులు వివిధ గ్రామాల్లో బుధవారం దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతుల సమస్యలు తెలియని కాంగ్రెస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు.

రుద్రంగి : మండలకేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి గంగం స్వరూప మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య మాట్లాడుతూ రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో,సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం,మార్కెట్ వైస్ ఛైర్మన్ కంటే రెడ్డి,ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి : బీఆర్ఎస్ నాయకులు కముటం నాగరాజు అధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూలా తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ : వేములవాడ అర్బన్ మండలంలోని సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారి నంది కమాన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రహదారిపై బైటయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బూర వజ్రమ్మ-బాబు, జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావులు మాట్లాడారు. రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పాక్స్ డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాకు కదలి రండి : ఎమ్మెల్యే రమేష్ బాబు

నవతెలంగాణ - వేములవాడ : రాష్ట్రంలోని రైతులకు 24గంటల పాటు ఉచితంగా అందించే విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన విరుద్ధ ప్రకటనలకు నిరసనగా బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద ఉదయం 11గంటలకు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం సంగీత నిలయంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, ధర్నా విధివిధానాలు, చేపట్టే కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.



పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న రమేష్ బాబు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాలు



బంధ్ సందర్భంగా సిరిసిల్ల బాలికల హైస్కూల్లో విద్యార్థుల తరగతులు బహిష్కరించి ఇంటికి పంపిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు.

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ తెలిపారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్యను గాలికి వదిలేసిందని, పిల్లలు తక్కువ ఉన్నారన్న నెపంతో కొన్ని వేల ప్రభుత్వ పాఠశాలలను మూసేసి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులిస్తూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు అందించాలని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి,మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. మన ఊరు-మన బడి/ బస్తీ పథకాన్ని అన్ని స్కూళ్లకు వర్తింపజేయాలన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్,ప్రైవేటు విద్యా సంస్థలలో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి,ఫీజు నియంత్రణ చట్టం చేయాల న్నారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని, ప్రతి మారుమూల పల్లెకు ఆర్టీసి బస్సులు నడపాలి లేకుంటే భవిష్యత్‌లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, రోహిణి, శ్రీజ, అభిషేక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రావణ్, మధు, గణేష్, భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గంభీరావుపేట : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ అన్నారు. గంభీరావుపేట మండలంలోని పలు విద్యా సంస్థల బంద్ విజయవంతమైనట్లు తెలిపారు. నాయకులు రాహుల్, పవన్, కిరణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీర్నపల్లి : మండల కేంద్రం తోపాటు పలు పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల సమస్యల పరిష్కారానికై పాఠశాలల బంద్ విజయవంతం అయిందన్నరు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాకేష్ మాట్లాడారు. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్నా ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మంత్రులు ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవరిస్తున్నట్లుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడలో చేపట్టిన బంద్ విజయవంతం అయ్యిందని, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు దిలీప్ తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్న పుటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల దిలీప్, పెంట మల్లికార్జున్, సావనపల్లి రాకేష్, నవీన్, ఆశు, జీసస్ పాల్గొన్నారు.



వీర్నపల్లిలో...



ఎల్లారెడ్డిపేటలో ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్తపల్లి పూజ, జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మీడియాతో మాట్లాడారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందన్నారు. నాలుగేళ్ల నుండి ఫీజు రియంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ రూ.5,177కోట్లు పెండింగులో ఉన్నాయి. వాటిని కనీసం విడుదల చేయడం లేదు. గురుకులాలు, కెజిబివిలు, ఇంటర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసిన భవనాలు లేక అరకోక సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వాటికి నిధులు లేవు, లెక్చరర్స్, టీచర్స్ లేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్, నాయకులు సంతోష్, దినేష్, రాకేష్, బన్ని పాల్గొన్నారు.

బీసీలకే బీఆర్ఎస్ పార్టీ టికెట్?

- ఇంటిపోరు ఓవైపు, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు మరోవైపు
- సైలెంట్‌గా దూసుకువస్తున్న డాక్టర్ 'గోలి మోహన్', ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- అదనపు బలం కానున్న ఉన్నత విద్య, సామాజిక సేవ



నవతెలంగాణ - వేములవాడ : రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల వేడి మొదలై...ఇప్పటికే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికల్లో కీలక ఘట్టమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించాయి. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్ పార్టీయితే ఈ విషయంలో అందరికంటే ఒకడుగు ముందు వరసలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో ఈసారి సిట్టింగ్‌లకే సీట్లు అంటూ పార్టీ అధినేత, సీఎం కెసిఆర్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఎంత ప్రకటించినప్పటికి ఈ సారి సిట్టింగ్‌లలో నుండి 10 నుండి 15 మంది అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని, ఈ క్రమంలోనే కొత్త అభ్యర్థులు ఎవరి పనులు వారు చేసుకోవాలంటూ అధిష్టానం ఆదేశించిందని, అభ్యర్థులు సైతం ఏడాది క్రితం నుండే ఎన్నికల కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం.

బీసీలకే బి.ఆర్.ఎస్ పార్టీ టికెట్?

ఎన్నికల సందర్భంగా అన్ని ప్రధాన పార్టీలలో టికెట్ల పంచాయతీ మొదలైన తరుణంలో రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే స్వయనా సీఎం కెసిఆర్ తనయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నియోజకవర్గంపై ఈసారి రాష్ట్ర ప్రజల దృష్టంతా మళ్లింది. వేరే పార్టీలతో పోలిస్తే బీఆర్ఎస్ అభ్యర్థి విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వాస్తవానికి నియోజకవర్గం ఏర్పాటైన 2009నుండి ఇప్పటివరకు వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి జనహృదయ నేతగా పేరుపొందిన సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు ఈసారి కూడా బరిలో నిలిచి మరో(ఐదో)సారి గెలిచి ప్రజల్లో తనకున్న ఆదరణ చూపించుకోవాలనుకుంటున్నాడు. అయితే అంతా సాఫీగా సాగుతోంది అనుకున్న తరుణంలో గతేడాది కాలంగా నియోజకవర్గంతోపాటు బీఆర్ఎస్ పార్టీలో జరగుతున్న పరిణామాలు చూస్తే ఈసారి పార్టీ టికెట్ ఆయనకు ఇచ్చే అవకాశం లేదని, ఆయన స్థానంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికే టికెట్ కేటాయించాలని పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇంటిపోరు ఓవైపు... ప్రతిపక్ష అభ్యర్థులు మరోవైపు..

రోజుకో నాటకీయ పరిణామం చోటుచేసుకుంటున్న వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో ఆశావాహుల సంఖ్య పెరగడంతో పాటు నాయకులు ఒకరిపై విమర్శలు చేసుకోవడంతో పార్టీలో ఇంటిపోరు ఎక్కువై ఇది పార్టీకి తలనొప్పిగా మారుతున్నది. దీనికి తోడు నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు 'వెలమ' సామాజిక వర్గానికి చెందిన వ్యక్తే ఎమ్మెల్యేగా ఉండటం, గతంలో సిరిసిల్ల నియోజకవర్గంలో భాగమైన వేములవాడకు దాదాపు మూడు దశాబ్దాల పాటు వెలమ సామాజిక వర్గాలకే చెందిన వ్యక్తులే ఎమ్మెల్యేలుగా కొనసాగటంతో ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, దీంతో పాటు నూతనంగా తెరపైకి వస్తున్న అభ్యర్థులు సైతం అగ్రకులాలకే చెందిన వారే కావడంతో ఈ సారైన బీసీ నాయకులకు అవకాశం ఇప్పించి, గెలిపించుకోవాలని నియోజకవర్గ ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీటన్నింటికి మించి అవతలి పార్టీలు సైతం ఈసారి ఎన్నికల్లో తమ అభ్యర్థులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులనే బరిలో నిలపనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ పరిగణాలోకి తీసుకున్న బీఆర్ఎస్ అధిష్టానం ఇంటిపోరుకు ముగింపు పలికే క్రమంలో ఈసారి టికెట్ బీసీలకే కేటాయించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుసోంది.

అధిష్టానం మదిలో డాక్టర్ 'గోలి మోహన్'...

వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి బిఆర్ఎస్‌లో బీసీ సామాజిక వర్గంలో ఉద్యమకారుడిగా, సౌమ్యుడిగా మంచి పేరున్న వ్యక్తి 'డాక్టర్ గోలి మోహన్'. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు, ఉద్యోగ మేళాలు నిర్వహించి, ఆపదలో అదుకుంటూ, కష్టాల్లో పాలుపంచుకుంటూ 'యువత ఊర్లో కాదు- ఉద్యోగాల్లో ఉండాలి' అనే నినాదంలో ప్రజల్లోకి వస్తున్నాడు. అన్నింటికి మించి వేములవాడ నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతగా గుర్తింపు పొందిన వ్యక్తి "డాక్టర్ గోలి మోహన్". ఈ సారి టికెట్ కనుక బీసీలకు ఇవ్వాల్సి వస్తే డాక్టర్ గోలి మోహన్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే గోలి మోహన్‌కు అధిష్టానం నుండి, సీఎం కెసిఆర్ నుండి స్పష్టమైన ఆదేశాలు అందాయని, అందుకే ఆయన ఈ మధ్యకాలంలో మరింత దూకుడు పెంచి, సైలెంట్‌గా తన పని తాను చేసుకుంటూ, చాపకింద నీరులా కార్యకాలపాలు విస్తరిస్తూ నియోజకవర్గ ప్రజలకు మరింత దగ్గరవుతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : వామపక్ష విద్యార్థి సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. ప్రయివేట్, కార్పొరేట్, ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం ధ్యేయంగా భవిష్యత్తులో సమరశీల విద్యార్థి ఉద్యమ పోరాటాలకు సిద్ధంగా ఉంటామన్నారు. సమస్యల వలయంలో విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందన్నారు. బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్, ఎస్ఎఫ్ఐ కన్వీనర్ బచల వినోద్, బీసీ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఏఐఎస్ఎఫ్ నాయ కులు వంశీ, సంజయ్, జీవన్, రంజిత్, రమేష్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ మనీషా, సుష్మా, స్వరాజ్, శిరీష ,గౌతమి, హర్షిల్, భుమేష్, అరుణ్, రాకేశ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామగిరి : రామగిరి మండలం కల్వచర్ల గ్రామనికి చెందిన కారు పాకల సతీష్, అతని కుమారుడు సిద్ధార్థ్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు బిజెపి మండల నాయకులు బండి రంజిత్ కుమార్, సోదరుడు మామిడి వేణుకుమార్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణరెడ్డి, బోగే సతీష్, ఎరుకల అవినాష్, తీగల శ్రీధర్, బోనాల సతీష్, అంజి రాజు ,గెల్లు క్రాంతి, సురేష్, హరీశ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-రామగిరి : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్‌కు చెందిన తాపీ మేస్త్రి సంఘం నాయకుడు పీట్ల కనకయ్యను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. బీఆర్ఎస్ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, ఒర్రె సురేష్, మత్తమరి రవి, పీట్ల రాజశేఖర్, దాసరి కొమురయ్య, దేవరాజ్ గౌడ్, వేముల సాగర్ పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ- రామగిరి :

రామగిరి మండలంలోని రత్నాపూర్‌కు చెందిన మేకల స్వరూప-కొమురయ్యల కుమార్తె అనూషకు కల్యాణ లక్ష్మీ చెక్కును బుధవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అందజేశారు.

సెక్యూరిటీ డిస్ట్రిబూషన్ పాయింట్ ఆఫీసుకు భూమి పూజ

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ : ఆర్జీ2 ఏరియాలో బుధవారం జీఎం ఆఫీసుకు ఎదురుగా రూ.15 లక్షలతో నిర్మించనున్న సెక్యూరిటీ డిస్ట్రిబూషన్ పాయింట్ ఆఫీసుకు ఆర్జీ టు ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ భూమి పూజ చేశారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, డీజీఎం సివిల్ ధనుంజయ, డిజిఎం(పర్సనల్) అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, సీనియర్ సెక్యూరిటి అధికారి పీవీ.రమణ, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.



భూమి పూజకై పునాది తవ్వుతున్న జీఎం ఎ మనోహర్

రాజకీయ పార్టీలతో తహసీల్దార్ సమావేశం



నవతెలంగాణ- మల్యాల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ కమిషన్ నూతన నిబంధనలను అమలు చేయడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో తహసీల్దార్ డి. సుజాత సమావేశం నిర్వహించారు. మల్యాల, పోతారం, లంబాడిపల్లి, నూకపల్లి, గుడిపేట గ్రామాలలో మొత్తం 7 పోలింగ్ బూతులను ప్రత్యామ్నాయంగా అన్ని వసతులు ఉన్న గదులను గుర్తించి కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఒకే వద్ద 3 పోలింగ్ కేంద్రాలకు మించకుండా, ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ జారీ చేసిందని తహసీల్దార్ తెలిపారు. మల్యాల హై స్కూల్‌లో అదనంగా ఉన్న 2 పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిని జడ్పీ బాలికల హైస్కూల్‌లోకి మర్చాలని నిర్ణయించినట్టు చెప్పారు. వర్షాలకు పోలింగ్ కేంద్రాలు ఊరుస్తున్న వాటిని గుర్తించి పోతారంలో రెండు గదులను మరొక గదులలోకి, లంబాడిపల్లి, నూకపల్లిలో కూడా అన్ని వసతులు ఉన్న గదులకు మార్చనున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, టీడీపీ మండల అధ్యక్షుడు రామగిరి మునిందర్ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం..

చొప్పదండి ఎమ్మెల్యే సుంకెరవిశంకర్

నవతెలంగాణ- మల్యాల :

చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ పేర్కొన్నారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు మంజూరు చేశారని, మాస్టర్ ప్లాన్‌తో కొండగట్టు రూపురేఖలు మారిపోతాయని తెలిపారు. ఈనెల 15 కొండగట్టుకు రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్, మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ రానున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కొండగట్టు ఆలయాభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో యాదాద్రి, వేములవాడ దేవస్థానాలు అభివృది చెందాయని తెలిపారు. గతంలో వేములవాడలో వాహనాల పార్కింగ్ సమస్య ఉండేదని, సీఎం ప్రత్యేక చొరవతో పార్కింగ్ ఇబ్బందులు తప్పాయని తెలిపారు.



పద్మశాలి సేవా సంఘం భవన నిర్మాణానికి స్థలం ఇప్పించాలి

నవతెలంగాణ- మల్యాల : మండల పద్మశాలి సేవా సంఘం భవన నిర్మాణం కోసం 10 గుంటల స్థలం ఇప్పించాలని మండల అధ్యక్షురాలు మిట్టపేల్లి విమలాదేవి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మిట్టపెలి సుదర్శన్‌ను పద్మాశాలి సంఘం నాయకులు కోరారు. బుధవారం ప్రజాప్రతినిధులకు వినతి పత్రం అందజేశారు. మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ముల్క మల్లయ్య, ఉపాధ్యక్షుడు కస్తూరి విశ్వనాథం, ప్రధానకార్యదర్శి వద్దేపల్లి శశాంక్, కోశాధికారి బొమ్మకంటి గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంట సుధాకర్, మండల కార్యవర్గ సభ్యులు కొండబత్తిని నర్సయ్య, బాలె నవీన్, కట్కం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- మల్యాల : మల్యాల మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ దారం ఆదిరెడ్డి, మాజీ అధ్యక్షుడు లక్ష్మరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచర్ల లక్ష్మణాచారి పాల్గొన్నారు.



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి

పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్

నవతెలంగాణ-పెద్దపల్లి :

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. జూలై 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణపై సీపీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ముస్కాన్ టీమ్ పోలీస్ అధికారులు సిబ్బందితో పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. హాట్ స్పాట్స్‌పై నిఘా ఉంచాలని, గతంలో రిస్క్యూ చేసిన పిల్లల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. 18 ఏండ్లలోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాపులలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పని చేస్తున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించాలన్నారు. బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామన్నారు.

చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

నవతెలంగాణ-సుల్తానాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించి విడుదల చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన కలెక్టరేట్ ధర్నా కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమలోని 73 కనీస వేతనాల జీవోలను 9 సంవత్సరాలుగా సవరించకుండా పెండింగ్‌లో పెట్టిందని, దీని మూలంగా రాష్ట్రంలో సుమారు కోటి మంది కార్మికులు వేతనాలు పెరగకుండా నష్టపోతున్నారన్నారు. పెరుగుతున్న ధరల్లో అతి తక్కువ జీతాలతో దుర్భర జీవితాలు గడుపు తున్నారని అన్నారు. రైస్ మిల్లు ఆపరేటర్స్, గుమస్తాలకు సంబంధించిన జీవో నెంబర్ 82ను 2007లో విడుదల చేశారని, ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరగవలసిన వేతనం 15 సంవత్సరాల నుంచి వేతన సవరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఈ సమస్యలతో పాటు రైస్ మిల్ ఆపరేటర్స్ ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సర్వేలు, సంతకాల సేకరణ, గ్రూప్ మీటింగులు తదితర రూపాల్లో క్యాంపెయిన్ చేస్తున్నామని, ఈనెల 14న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు. రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు సుల్తానాబాద్ మండల నాయకులు చంద్రయ్య, పురం హరికిషన్. బ్రహ్మాచారి, భగవాన్. స్వామి, చంద్రయ్య. మహేందర్. రవి. రాజమౌళి. తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు

నవతెలంగాణ-ఓదెల :

డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వ పూర్తిగా విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణరావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇండ్లు లేక భాధపడుతున్న నిరుపేదలను గుర్తించి వారితో తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. అర్హులైన పేదలకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. 9 సంవత్సరాల పాలనలో ఒక్క పేదవాడికైనా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కానీ గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలలో వేలకు వేలు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి అక్కడి ప్రజలకు ఇచ్చారన్నారు. మరి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఎం పాపం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. నేటికి గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు మాత్రమే కనిపిస్తున్నాయే తప్ప మండలంలో అర్హులైన ఒక్కరికీ కూడా డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్ రెడ్డి,గోపాగాని సారయ్యగౌడ్,అంతటి అన్నయ్యగౌడ్, మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక్ దామోదర్ రావు, వేగోళం అబ్బయ్యగౌడ్, అంబాల కోమురయ్య, పుప్పాల శంకర్,అంకం రమేష్, రాగిడి రవీందర్‌రెడ్డి, తిప్పారుపు సంపత్, బోడకుంట శంకర్, చొప్పరి రాజయ్య,నీర్ల శ్రీనివాస్, పడల రాజు,పంజాల రాజేశం,బైరి రవి, ఆళ్ల సుమన్ రెడ్డి,రెడ్డి రజినీకాంత్, గోపతి సది,చింతం కుమారస్వామి, బొంగోని శ్రీనివాస్,నాగపూరి రవి, కంకనాల భాస్కర్‌రెడ్డి, తీర్దాల వేరన్న, గోశిక రాజేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జగిత్యాల పట్టణంలోని 6వార్డుకు చెందిన చింత రాజు వెన్నెముక సంబంధిత వ్యాధితో బాధపడుతూ చిక్సిత చేయడానికి ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యే ద్వారా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల50వేల రూపాయల ఎల్‌వోసీని రాజు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అందజేశారు.



రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర బోనాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జగిత్యాల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మడలేశ్వర బోనాల పండగ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షులు మతులపురం శంకర్, శ్రీనివాస్, శ్రీను, నారయణ, రాజా గంగారం, మరిపెల్లి శ్రీనివాస్, గణేశ్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్ బండపెల్లి రాజు, రాజుకుమర్, వంశి, లింగం, శశి, రాజేష్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-మల్లాపూర్ : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కారోబార్లు, పారిశుధ్య సిబ్బంది చేస్తున్న సమ్మె 7 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు దుస్తుల ను విప్పి అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. అనంతరం రేగుంట ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ప్రధాన కార్యదర్శి గడచంద శ్రీనివాస్, మామిడి మహేష్, మాట్ల లక్ష్మి, ఎలా నరేష్, అన్నం రజిత, చిన్నరాజం పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ సంజయ్

నవతెలంగాణ-మల్లాపూర్: మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ యువజన విభాగం సీనియర్ కార్యకర్త కొంపల్లి రాజు ప్రమాదవశాత్తు గాయపడగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పరామర్శించారు. వెంట ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జెడ్పిటిసి సందీప్ రెడ్డి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, నాయకులు బండి లింగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మల్లాపూర్: మండలంలోని సాతారం గ్రామంలో టి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేజ్ బస్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ఎన్నో వివిధ రకాల రాయితులు ఆర్టీసీ కల్పించిందని, మీ ఊరికి వచ్చే బస్సుల సమస్యలు కానీ, శుభకార్యాలకు తక్కువ దరలో అద్దెకు బస్సుల గురించి కానీ మమ్మల్ని సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అచ్చ చిన్న రాజం, సోషల్ మీడియా కన్వీనర్ బడే బాలగంగాధర్, మాజీ సర్పంచ్ జెడి. ముత్యం, యువతి యువకులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మల్యాల సర్కిల్ పోలీసు స్టేషన్ తనిఖీ

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ భాస్కర్ బుధవారం తనిఖీ చేశారు. రికార్డ్స్‌ను పరిశీలించి, సర్కిల్ పరిధిలో నమోదు అవుతున్న గ్రేవ్ కేసుల వివరాలను, సర్కిల్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ నిర్వహణ ఎలా అమలవుతుందని తెలుసుకున్నారు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో తదితర వివరాలను సీఐని అడిగి తెలుసుకున్నారు. పోలీసే స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటురు. డిఎస్పీ ప్రకాశ్, సిఐ కోటేశ్వర్, ఎస్సైలు అశోక్, సతీష్, వెంకట్రావు, కుమారస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జగిత్యాల ఎస్పీ

షాదీఖానా నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ -మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలో జరుగు తున్న షాదీఖానా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని మెట్‌పల్లి మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా ప్రభుత్వా న్ని కోరారు. బుధవారం పట్టణంలోని బీడీ కాలనీలో గల షాదీఖానా నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. షాదీఖానా నిర్మాణ పనులను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఏడు నెలలు గడుస్తు న్నప్పటికీ పనులు ముందుకు సాగడం లేదన్నారు. వచ్చే మూడు నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో అంతలోపే నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు ముజిబుల్ రెహమాన్, అబ్దుల్ నయీం, ఫెరోజ్, మొకీం, మదర్, రహీముద్దీన్, సాదక్, మతీన్ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఖుతుబోద్దిన్ పాషా

ఎన్నికలప్పుడే ఓటర్లు గుర్తుకొస్తే ఎలా..?

నవతెలంగాణ సుల్తానాబాద్ : ఓటర్ ఎన్నికల అప్పుడే గుర్తు వస్తారా అని పెద్దపెల్లి బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణం 10వ వార్డ్ గాంధీనగర్‌లో 21వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి క్యాదరి రమేశ్, మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.



రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కథలాపూర్:

జూన్ 18తేదీలోపు పట్టపాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ మండల అధికారి యుగిత ప్రకటనలో కోరారు. 18 నుంచి 58 ఏండ్లలోపు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలతో సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

జీపీ కార్మికులకు కాంగ్రెస్ నాయకుల మద్దతు



సిబ్బందికి సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు,

నవతెలంగాణ-పెగడపల్లి : పెగడపల్లి మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న జీపీ కార్మికులకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్, గోలి మహేందర్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు సంధి మల్లారెడ్డి, పూసల తిరుపతి, తడగొండ రాజు,ప్రధానకార్యదర్శి గోగూరి సతీష్ రెడ్డి, కార్యదర్శులు తడగొండ తిరుపతి, బొమ్మగోని జితేందర్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ డివైడర్‌లో మొక్కలు నాటిన జడ్పీటీసీ

నవతెలంగాణ -పెగడపల్లి : పెగడపల్లి మండల కేంద్రంలో పూర్తయిన నాలుగు వరుసల రోడ్డు మధ్య ఉన్న డివైడర్‌లో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు నాటారు. సర్పంచ్ మెరుగు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మెన స్వామి, పార్టీ సీనియర్ నాయకుడు గోలి సురేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కరుణాకర్ రావు, మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భోగ లక్ష్మీనారాయణ,పాలకవర్గ సభ్యుడు శాంతపు రావు, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం సమ్మెను నిర్వీర్యం చేస్తోంది...

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు

నవతెలంగాణ-పెద్దపల్లి :

రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి.. పోటీ కార్మికులను పెట్టి సమ్మెను నిర్వీర్యం చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు మండిపడ్డారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 7వ రోజుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ అమరవీరుల స్తూపం నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా సమ్మె శిబిరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి.ముత్యంరావు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాల్సిన ప్రభుత్వం పోటి కార్మికులను పెట్టి నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎక్కడ పోటీ కార్మికులను నియమించిన అడ్డుకుంటామని పేర్కొన్నారు. శాంతియుతంగా జరుగుతున్న సమ్మెకు జిల్లా అధికార యంత్రాంగం, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండల అధ్యక్షుడు మామిడిపల్లి తిరుపతి నాయకులు కొత్త సత్యనారాయణ, కూడిక్యాల రాజయ్య కల్వల రాజమౌగిలి, ముస్తఫా, కట్ల శ్రీనివాస్, శారద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గుల్లపేట్‌లో 'సంపర్క్ సే సమర్థన్'

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : 'సంపర్క్ సే సమర్థన్' కార్యక్రమం భాగంగా జగిత్యాలరూరల్ మండలం గుల్లపేట్ గ్రామానికి చెందిన కొంగరి చంద్రశేఖర్‌ను వారి నివాసంలో కలిసి నరేంద్ర మోడీ ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాల గురించి వివరించారు. తొమ్మిదేళ్ల పాలనపై రూపొందించిన పుస్తకాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ శ్రావణి అందజేశారు. కొంగరి చంద్రరెడ్డి, కొంగరి మల్లరెడ్డి, కొమురవెల్లి నారాయణ, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి,హేందర్‌రెడ్డి, మహి, బోడగం మల్లరెడ్డి తదితరులు ఉన్నారు.



టీఆర్‌నగర్ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జగిత్యాల పట్టణలోని టీఆర్‌నగర్‌లో 55 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరిశీలించారు. టీఆర్‌నగర్‌లో ఎన్టీఆర్ హయంలో పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేశారని, జీవో నెం 58 కింద సీఎం చొరవతో 58 మందికి ఇటీవల పట్టాల పంపిణీ చేసినట్టు తెలిపారు. ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ చాంద్ పాషా, డి ఈ రాజేశ్వర్, నాయకులు, కొండ శ్రీనివాస్, సుమన్, బాబాగౌడ్, విఘ్నేష్, కృష్ణమూర్తి, సురేష్, సాయికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బోనమెత్తిన నాయకులు

నవతెలంగాణ-జగిత్యాల : జగిత్యాల పట్టణంలో శ్రీ మడలేశ్వరాస్వామి - వీరమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని బోనం ఎత్తారు. వీరి వెంట ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్స్‌లు, నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్. రమణను పరామర్శించిన మంత్రి వేముల



ఎమ్మెల్సీ ఎల్ రమణ ను పరామర్శించిన మంత్రి వేముల

నవతెలంగాణ-జగిత్యాల : ఇటీవల అనారోగ్యంతో మరణించిన కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ తండ్రి గంగారం (ఎల్ జీరాం) మృతి చెందగా వారి చిత్ర పటానికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత పరామర్శించారు. వీరి వెంట ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, మాజీ ఎమ్మెల్సీ నారధను లక్ష్మణ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్‌రావు, ఇన్‌చార్జి మున్సిపల్‌చైర్మెన్‌గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

నవతెలంగాణ-జగిత్యాల : జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రానికి చెందిన వోజ్జల శ్రీనివాస్ జీవనోపాధి నిమిత్తం సౌది అరేబియా దేశానికి వెళ్లి ప్రమాదవశాత్తు మరణించాడు. ఎంబీసీ ఆఫ్ ఇండియా 8,65,326/- రూపాయలను ఎక్స్ గ్రేషియా కింద మంజూరు చేయడం జరిగింది. ఆ సొమ్మును సంబంధిత రెవెన్యూ నివేదికల ఆధారంగా వోజ్జల శ్రీనివాస్ భార్య వోజ్జల పద్మకు ఎక్స్‌గ్రేషియా చెక్కును జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాష అందజేశారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు.

నవతెలంగాణ -మెట్‌పల్లి : మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట కార్మికులు చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, అందే మారుతి, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, కౌన్సిలర్ షాకీర్, కొమ్ముల సంతోష్ రెడ్డి ,పిడుగు తిరుపతి రెడ్డి, రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, గంగోని క్రాంతి కుమార్, రవీందర్, ఉస్మాన్, హరీష్ ,రాజేష్ ,సంజీవ్ ముఖ్యం, షకీల్, సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గరం గరం పకోడి

ఇప్పుడిప్పుడే వాతావరణం చల్లబడుతోంది... ఈ చల్లని వాతావరణానికి తోడు చిన్న చిన్న తుంపరలు పడుతున్నాయి... సాయంత్రం సమయంలో ఈ కాంబినేషన్‌కు పకోడీలు తోడయితే... ఆ మజానే వేరు... అయితే తినే పకోడీలనే కాస్త ఆరోగ్యంగా చేసుకుంటే రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం కూడా ఉంటుంది కదా.. అందుకే మన శరీరానికి పోషకాలు అందించి రోగనిరోధక శక్తిని పెంచే కొన్ని పకోడీ వెరైటీలను ట్రై చేద్దాం...



మీల్‌మేకర్‌తో

కావాల్సిన పదార్థాలు : మీల్‌మేకర్ గ్రాన్యూల్స్ - అరకప్పు, ఉల్లిగడ్డ (సన్నగా తరగాలి) - మూడు, పచ్చి మిర్చి - ఐదు (సన్నగా తరగాలి), కొత్తిమీర - కట్ట, కరివేపాకు - నాలుగైదు రెబ్బలు, జీలకర్ర - చెంచా, కందిపప్పు పొడి - పావుకప్పు, ఉప్పు - తగినంత, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం : మీల్ మేకర్ గ్రాన్యూల్స్‌ని ఉడికించి నీళ్ల పిండేసి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసుకుని బాగా కలపాలి. అవసరాన్ని బట్టి కొద్దిగా నీళ్లు కూడా చేర్చుకోవాలి. స్టవ్ మీద కడాయిలో నూనె పోసి వేడయ్యాక మంటను మధ్యస్తంగా పెట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న మొత్తంలో పకోడీల లాగా నూనెలో వేసి వేయించుకోవాలి. బాగా వేగాక తీసుకుంటే సరిపోతుంది.



ఆకుకూరలతో...

కావాల్సిన పదార్థాలు : మునగాకు - కప్పు, మెంతి ఆకులు - కప్పు, తోటకూర - కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - రెండు చెంచాలు, పచ్చిమిర్చి ముద్ద - రెండు చెంచాలు, కారం - చెంచా, ఉప్పు - తగినంత, శెనగపిండి - కప్పు, బియ్యప్పిండి - అరకప్పు, ధనియాల పొడి - రెండు చెంచాలు, కరివేపాకు రెబ్బలు - కొన్ని, నూనె - వేయించడానికి సరిపడా.


తయారు చేసే విధానం : ముందుగా మునగాకు, మెంతి ఆకులూ, తోటకూర, కరివేపాకును సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఇందులో నూనె మినహా మిగిలిన పదార్థాలన్నీ వేసుకుని బాగా కలపాలి. అవసరాన్ని బట్టి నీళ్లు చల్లుకుని పిండి కలపొచ్చు. ఇప్పుడు కడాయిలో నూనె వేడి చేసుకొని ఈ పిండిని పకోడీలా వేసుకోవాలి. మంట తగ్గించి ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. ఇవి రుచిగా ఉంటాయి. శరీరానికి కావాల్సిన పోషకాలనూ అందిస్తాయి.



మటన్‌తో...

కావాల్సిన పదార్థాలు : మటన్ - అర కేజీ, పెరుగు - ఒకటిన్నర కప్పులు, బీట్‌రూట్ పేస్టు - కప్పు, ఉల్లిగడ్డలు - నాలుగు, అల్లం వెల్లుల్లి ముద్ద - రెండు చెంచాలు, గరం మసాలా - రెండు చెంచాలు, ఉప్పు - తగినంత, నూనె - వేయించడానికి సరిపడా, కారం - రుచికి సరిపడా.

తయారు చేసే విధానం : ముందుగా మటన్‌కు పెరుగు, బీట్‌రూట్ పేస్ట్, అల్లం వెల్లుల్లి ముద్ద బాగా పట్టించి అరగంట సేపు పక్కన పెట్టుకోవాలి. తర్వాత అందులో కారం, ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఒక పాత్రలో ఈ మిశ్రమాన్ని వేసి 20 నిమిషాల పాటు మధ్యస్తంగా ఉండే మంట మీద అడుగంటకుండా ఉడికించుకోవాలి. చల్లారిన తర్వాత అందులో శెనగపిండి కలిపి మరికొంచెం కారం, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని నూనెలో పకోడీల మాదిరిగా వేసుకొని వేయించుకోవాలి. అంతే... మటన్ పకోడీ రెడీ...



జీడిపప్పు, పల్లీలతో...

కావాల్సిన పదార్థాలు : జీడిపప్పు పలుకులు - కప్పు, పల్లీలు - కప్పు, పట్నాలపప్పు - అరకప్పు, బియ్యప్పిండి - అరకప్పు, శెనగపిండి - కప్పు, కారం, ఉప్పు - తగినంత, వాము - కొద్దిగా, పుదీనా ఆకులు - కట్ట, గరంమసాలా - రెండు చెంచాలు, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం : పుట్నాలపప్పును మరీ మెత్తగా కాకుండా పొడి చేసుకోవాలి. అందులో మిగిలిన పదార్థాలన్నీ ఒక్కొక్కటిగా వేసుకోవాలి. తర్వాత నీళ్ల చల్లుకుంటూ చపాతి పిండి కంటే కొద్దిగా పలచని పిండిలా కలుపుకోవాలి. బాణలిలో నూనె వేడిచేసి ఈ పిండిని పకోడీల్లా వేసుకొని వేయించుకోవాలి. వేడివేడిగా జీడిపప్పు, పల్లీల పకోడీ సిద్ధం.

సిద్ధంగా ఉండాలి...



మహిళలకు పిల్లలు పుట్టి, పెరిగి, పెద్దయ్యే వరకు సమయమే తెలీదు. అలా ఏండ్లు గడిచిపోతాయి. పిల్లలు ఎప్పటికీ తల్లిదండ్రుల దగ్గరే ఉండిపోరు కదా.. ఒక యేజ్ వచ్చేసరికి చదువుల కోసమని, చదువులు ముగించుకుని ఉద్యోగాల కోసమని దూరంగా వెళ్ళిపోతారు. లేదంటే పెండ్లి చేసుకున్నాకైనా సరే వారి పనుల్లో బిజీ అయిపోతారు. అక్కడ నుండి తల్లులకు కాలం నెమ్మదిగా గడుస్తుంది. అప్పటివరకు ఎంతో ఓపికగా, శారీరక ఆరోగ్యంతో, మానసిక ఉల్లాసంతో అన్ని బాధ్యతలు మోసిన తల్లులకు సమయం చేజారిపోతుంది. తర్వాత నుంచి ఇంకేం చెయ్యాలో తోచదు. ఉత్సాహం కూడా రాదు. "ఇప్పుడు మీ కోసం సమయం దొరికింది కదా.. మీకు నచ్చినట్టు దాన్ని మలచుకోండని.. ఇష్టమైనట్టు గడపండి" అని ఎవరైనా చెబితే ఒక రకమైన నిస్తేజం నిరుత్సాహం కూడా వెలిబుచ్చుతారు. అదెలా సాధ్యం? 'ఇష్టం' అనే మాట మరచిపోయి ఏండ్లు గడచిపోయాయి. పైగా ఇప్పుడు కొత్తగా ఏదో చేసి సాధించి, నిరూపించుకునేది ఏముందని కూడా అనిపిస్తుంది. ఈ కాలంలో ఏం చేయాలో ఖాళీ సమయాన్ని ఎలా గడపాలో తెలీక, పిల్లల్ని వదిలి వుండటానికి అలవాటు పడలేక ఎందరో తల్లులు మానసిక సంఘర్షణకు గురవుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే వారు తమని తాము తప్పక మార్చుకోవల్సిందే.. అందుకోసం...

సమయం తెలియకుండా...

పిల్లలు దూరంగా వెళ్ళిన వెంటనే ఏం చేయాలో తోచదు. వారి ఆలోచనలతో గడపటం కంటే వీలయితే దగ్గరి స్నేహితులతో బయటకి వెళ్ళటం, చుట్టాలు, తెలిసిన వారి ఇండ్లకు వెళ్ళి వారిని పలకరించడం వంటివి చేస్తుంటే అందరి మధ్య సమయం గడవటమే కాక, ఉల్లాసం కలుగుతుంది కూడా. ఆ తరువాత కావాలసిన సామగ్రి కొనటానికి స్వయంగా ఒక్కరే మార్కెట్‌కు, బజారుకు వెళ్ళటం, ఇంటిని రీమోడలింగ్ చేయడానికి కొత్త కొత్త ఇంటీరియర్ చిట్కాలు ప్రయత్నించడం వంటివి కూడా సమయాన్ని తెలియనివ్వవు. అలాగే మానసిక స్వాంతన చేకూరడానికి మొక్కల పెంపకం కూడా చక్కగా ఉపయోగపడుతుంది.

ప్రయత్నించాలి

పిల్లలు పెద్దయి దూరంగా వెళ్ళాక తల్లుల మానసిక స్థితిని 'ఎంప్టీ నెస్ట్ సిండ్రోమ్' అంటారని నిపుణులు అంటున్నారు. కొందరు ఆ పరిస్థితిలో తమని తాము ఎలా సంభాళించుకోవాలో ముందుగానే ఆలోచించి పెట్టుకుంటే, మరికొందరు అప్పటి ఆ సమయాన్ని ఎలా గడపాలో మార్గాలు అన్వేషిస్తారు. ఇలా ఆ ఖాళీ సమయాన్ని అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నించే వారికి ఇబ్బంది లేదు. కానీ, ఆ ఖాళీ సమయాన్ని చూసి బాధపడేవారు రోజురోజుకీ శారీరకంగా, మానసికంగా కుంగిపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం, దేనిపైనా మనసు నిలపలేకపోవటం వంటి ఇబ్బందులకు గురవుతున్నట్టు చెబుతున్నారు నిపుణులు. ఆ స్థితి అలాగే కొనసాగితే వారి శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత దెబ్బ తింటుందని, దాని నుంచి బయటకి రావటానికి ప్రయత్నించాలని సూచిస్తున్నారు.

గుర్తిస్తే బెంగ వుండదు

పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడు, బాధ్యతలు ఎప్పుడు తీరతాయి.. పిల్లలు ఎప్పుడు వారి వారి జీవితాల్లోకి అడుగుపెడతారా అని ఎదురు చూస్తుంది తల్లి. తీరా వారు పెద్దయి దూరంగా వెళ్ళినప్పుడు దగ్గర లేరంటూ బెంగ పెట్టుకుంటుంది. అలా కాకుండా ఇప్పుడు పిల్లల పరుగు మొదలైందని గుర్తిస్తే, వారిపై బెంగ కొంచెం తగ్గుతుంది. ఎప్పుడో వచ్చిపోయే అతిథుల్లా పిల్లలు దూరంగా వెళ్ళిపోయారని బాధపడేకంటే, వారితో చక్కటి అనుబంధాన్ని కొనసాగిస్తూ, ఈ సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఆలోచించాలి. దానికి తగ్గట్టు జీవితాన్ని సన్నద్ధం చేసుకోవాలి.

ముల్తానీతో మెరుపు

ముఖారవిందం కోసం లోషన్‌లు అని, కాస్మోటిక్స్ అని ఎక్కువ ఖర్చు చేస్తుంటారు చాలా మంది. అలా కాకుండా సహజ సిద్ధంగా చర్మానికి కాంతినిచ్చి, హాని చేయని ముల్తానీ ప్యాక్‌లు ట్రై చేస్తే డబ్బు ఆదా చేయవచ్చు. ముఖం కూడా కాంతులీనుతుంటుంది. అవెలాగంటే...



- బయట నుంచి వచ్చాక ముల్తానీ మట్టిలో రోజ్‌వాటర్ కలుపుకుని ఫేస్ ప్యాక్‌లా వేసుకుంటే ఎండ ప్రభావం వల్ల చర్మంపై ఏర్పడ్డ టాన్ తొలగిపోతుంది.
- మొటిమలూ, వాటి తాలూకు మచ్చలతో ముఖం కాంతిని కోల్పోతే ముల్తానీ మట్టిని చెంచా తులసి పొడి, చెంచా గంధం పొడి వేసి అన్నింటినీ పచ్చిపాలతో మెత్తని పేస్ట్‌లా కలుపుకోవాలి. దీన్ని రోజూ రాత్రిపూట ముఖానికి పూతలా వేసుకుని గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకుంటే సమస్య దూరమవుతుంది. చర్మం తాజాగా మారుతుంది.
- చర్మం సాగినట్లనిపిస్తే అరకప్పు ముల్తానీ మట్టీ, కోడిగుడ్డులోని తెల్లసొన, చెంచా ఓట్స్, రెండు చెంచాల టమాటా గుజ్జుని కలుపుకుని ఫేస్ ప్యాక్‌లా వేయాలి. పదిహేను నిమిషాల తర్వాత శుభ్రం చేసుకుని ముఖానికి బాదం నూనె పట్టిస్తే చర్మం నిగనిగలాడుతుంది.
- పొడి చర్మం కలవారు ముల్తానీ మట్టిలో చెంచా తేనె, చెంచా బాదం నూనె, అరచెంచా మీగడ, గులాబీ నీరూ కలిపి ముఖానికీ, మెడకీ, చేతులకీ రాసుకోవాలి. పూర్తిగా ఆరకుండానే కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంలోని సహజ నూనె గ్రంథులు బయటికి పోవు. చర్మానికి తగిన తేమ అందుతుంది. కాంతివంతంగా కనిపిస్తుంది.

పసలేని వాదనలతో కాలయాపన

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతుంది. మిశ్రా పదవీకాలం ఈ సంవత్సరం నవంబరుతో ముగియాల్సి ఉంది. దేశంలో 40 పారామితులపై సమీక్షలు జరుగుతాయి. వాటిలో మనీ లాండరింగ్, ఉగ్రవాదులకు ఆర్థిక సాయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపే సమీక్ష ఒకటి. ఈ విషయాన్ని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలియజేయలేదు. వాస్తవానికి ఎఫ్ఏటీఎఫ్ ఆర్థిక మంత్రిత్వ శాఖ అధీనంలో ఉంటుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెవెన్యూ శాఖకు జవాబుదారీగా ఉంటుంది. 2019 నుండి మిశ్రా రెవెన్యూ కార్యదర్శి వద్ద పని చేస్తున్నారు. ఆ శాఖలో ముగ్గురు కార్యదర్శులు ఉన్నారు. ఆర్థిక వ్యవహారాల విభాగంలో కూడా అంతే. ఏదైనా విభాగంలో కార్యదర్శులే కీలక పాత్ర పోషిస్తారు కానీ విచారణ సంస్థ డైరెక్టర్ కాదు. ఎఫ్ఏటీఎఫ్‌పై ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి సమీక్ష జరుపుతారు. నలభై సభ్య దేశాలకు చెందిన బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంటుంది. సంవత్సరంన్నర కాలంలో సమీక్షను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ సంవత్సరం ప్రారంభంలోనే సమీక్ష మొదలైంది. వచ్చే సంవత్సరం చివరి వరకూ తుది నివేదికను సమర్పించరు.

అసలు ఈడీ పనితీరును పరిశీలిస్తే ఆ సంస్థ ఏర్పడినప్పటి నుండి నేటి వరకూ ఆరు వేల కేసులు దాఖలయ్యాయి. వీటిలో మనీ లాండరింగ్ నిరోధక చట్టానికి సంబంధించి 25 కేసుల్లో విచారణ పూర్తయింది. ఇరవై నాలుగు కేసుల్లో శిక్షలు పడ్డాయి. 2018-19 నుండి 2021-22 మధ్యకాలంలో ఈడీ నమోదు చేసిన కేసులు 505% పెరిగాయి. 2018-19లో 195 కేసులు నమోదైతే 2020-21 నాటికి 1,180 కేసులు నమోదయ్యాయి. ఈడీ దాడులు 2004-14 నుండి 2014-22 వరకూ భారీగా అంటే 2,555% పెరిగాయి. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం 2004-14 మధ్య ఈడీ 112 దాడులు చేసి రూ.5,346 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. అయితే ఎన్ని కేసులలో దర్యాప్తు పూర్తయి విచారణ ప్రారంభమైంది? ఎన్ని కేసులు నమోదయ్యాయి? వేర్వేరు కారణాలతో ఎన్ని కేసులను ముగించారు? కోర్టులలో ఫిర్యాదు దాఖలైన తర్వాత ఎంతమంది నిందితులను నిర్దోషులుగా విడిచిపెట్టారు? అటాచ్ చేసిన ఆస్తులలో ఎన్నింటిని జప్తు చేశారు? వంటి ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు లేవు.

బీజేపీ చేతిలో కీలుబొమ్మ

(మొదటిపేజీ తరువాయి)

న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బీజేపీ చేతిలో కీలుబొమ్మ అని, ఆ సంస్థ తన విశ్వసనీయతను కోల్పోయిందని కాంగ్రెస్ ఎంపీ రణదీప్ సింగ్ సుర్జేవాలా విమర్శించారు. ఈడీ అధిపతి పదవీకాలం పొడిగింపు చట్టవిరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈడీ అధిపతి సంజయ్ కుమార్ మిశ్రా పదవీకాలాన్ని 2021 నవంబర్‌లోనూ, తిరిగి 2022 నవంబర్‌లోనూ పొడిగించడం చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. అయితే నూతన అధిపతి నియామకంపై కేంద్రం చేసిన అభ్యర్థన మేరకు మిశ్రా ఈ నెల 21 వరకూ పదవిలో కొనసాగేందుకు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో 2021 తర్వాత మిశ్రా తీసుకున్న నిర్ణయాలన్నీ చట్టవిరుద్ధమేనని సుర్జేవాలా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేస్తూ రెండు పర్యాయాలు పదవీకాలాన్ని పొడిగించినందుకు రాజకీయ నాయకులు, అధికారులు బాధ్యత వహించరా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. వ్యక్తులు ముఖ్యం కానప్పుడు మిశ్రా పదవీకాలాన్ని ఎందుకు పొడిగించారని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ ప్రశ్నించారు.

మోడీ ఓ నియంత

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ చైర్మెన్ మధుయాష్కీ మాట్లాడుతూ ఒకే రకమైన నేరానికి వివిధ రాష్ట్రాల్లో కేసులు వేయడం వాటిని కోర్టు సమర్థించడం సరైందికాదన్నారు. ఉపా కేసులు పెట్టి వరవరరావు లాంటి వారిని జైల్లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ వాట్సాఫ్ యూనివర్శిటీ రాహుల్‌పై అసమర్థుడు అనే ముద్ర వేయడానికే ప్రయత్నం చేసిందన్నారు. అదానికి, మోడీకి సంబంధం ఏంటనే దానికి సమాధానం చెప్పేందుకు మోడీ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.దేశంలో న్యాయ స్థానాలపై నమ్మకం కోల్పోయే పరిస్థితి వస్తోందని చెప్పారు.

మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

కార్మికులు తమ సత్తా ఏంటో చూపిస్తారని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని మున్సిపల్ కమిషనర్, డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాది మంది మున్సిపల్ కార్మికులు పచ్చడి మెతుకులు, రొట్టెలతో సద్దులు కట్టుకుని తరలొచ్చారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి భాస్కర్ మాట్లాడుతూ.. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య, కేసీఆర్ ఇలా సీఎంలందరూ మూడు దశాబ్దాలుగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. వారికి కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలేవీ అమలు కావడం లేదని వాపోయారు. పొద్దస్తమానం మురికికూపంలో పనిచేసి అనారోగ్యాలపాలవుతున్న మున్సిపల్ కార్మికులకు హెల్త్ కార్డులు ఎందుకు ఇవ్వరని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనం, హెల్త్ అలవెన్స్ కలిపి నెలకు రూ.21 వేలు చెల్లిస్తున్నారనీ, ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఆ వేతనం ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. 11వ పీఆర్సీ జీవో నెం.60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీల వారీగా చెల్లించాలనీ, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ హెల్త్ కార్డులు, హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'వాళ్ల డిమాండ్లు నెరవేర్చుకునేందుకు ఐఏఎస్ అధికారులకు సంఘాలుంటాయ్, ఉద్యోగులకు సంఘాలుంటాయ్. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేటోళ్లకు సంఘాలుంటయ్. వ్యాపారులకు సంఘాలుంటాయ్. మరి కార్మికులకు సంఘాలెందుకు వద్దంటున్నవ్' అని ప్రధాని మోడీని ప్రశ్నించారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని కార్మికులు గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ మాట్లాడుతూ..హైకోర్టు ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్మికులకు రూ.24 వేల జీవితాన్ని అమలు చేయాలని కోరారు. హైదరాబాద్ చుట్టూ కొత్తగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులకు కూడా జీహెచ్ఎంసీ కార్మికుల మాదిరిగానే సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టెండర్లను లేబర్ లైసెన్సులు లేని కాంట్రాక్టర్లకు ఇవ్వడంతో కార్మికులు పీఎఫ్, ఈఎస్ఐ లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. అందువల్ల లేబర్ లైసెన్సులు లేని కాంట్రాక్ట్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి పనులు చేసే సమయంలో అతి వేగంగా వచ్చే వాహనాల కింద పడి అనేకమంది కార్మికులు మరణిస్తున్నారనీ, అలాంటి కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు మాట్లాడుతూ..వయస్సు మీరిందనే సాకుతో 30 నుంచి 40 ఏండ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. అటువంటి కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌గా రూ.10 లక్షలు, వారసులు లేని వారికి రూ.15 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఆదివారాలు, పండుగ సెలవులివ్వాలని విజ్ఞప్తి చేశారు. 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి. శ్రీనివాస్‌రెడ్డికి యూనియన్ బృందం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసింది. ఆయన వాటిపై సానుకూలంగా స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. బుజ్జమ్మ, ఉప్పలయ్య, ఎ. వెంకటేష్, బాలనర్సింహా, డి. కిషన్, రాష్ట్ర కార్యదర్శులు రాజనర్సు, ఎస్. వెంకటస్వామి, నవనీత, సత్యం, హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పదోన్నతులు

(మొదటిపేజీ తరువాయి)

190 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రొఫెసర్ నుంచి అడిషనల్ డీఎంఈగా పదోన్నతి పొందేందుకు ఉన్న వయోపరిమితిని 57 ఏండ్ల నుంచి 64 ఏండ్లకు పెంచాలని నిర్ణయించారు. ప్రొఫెసర్ల బదిలీలకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే పంపాలని రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ కె.రమేశ్ రెడ్డిని ఆదేశించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని మొత్తం 112 డిప్యూటీ సివిల్ సర్జన్, సివిల్ సర్జన్ పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టి 15 రోజుల్లోగా పూర్తి చేయాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. ఆ విభాగంలోనే 371 నర్సుల ప్రమోషన్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వచ్చే 10 రోజుల్లో లోకలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, నెల రోజుల్లో ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, రేడియోగ్రాఫర్లకు సంబంధించిన పదోన్నతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని కోరారు.

పీఎంపీ, ఆర్ఎంపీల శిక్షణ అంశంపై కమిటీ

హైకోర్టు ఆదేశాలకు లోబడి పీఎంపీ, ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చే విషయంపై పూర్తి నివేదిక రూపొందించేలా కమిటీని ఏర్పాటుచేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆ కమిటీ వారం రోజుల్లో తన నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

32 సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ మిషన్ల కొనుగోలు

డెంగ్యూ వ్యాధి చికిత్సలో ఉపయోగించే 32 సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ల మిషన్లను రూ.10 కోట్లతో కొనుగోలు చేయాలని హరీశ్ రావు ఆదేశించారు. వాటిని అన్ని జిల్లా ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయాలని కోరారు. వీటితో సకాలంలో రోగనిర్ధారణ జరిగి సత్వర చికిత్స చేసేందుకు వీలవుతుందని తెలిపారు.ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన నూతన వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. నిమ్స్ నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. కొత్తగా సమకూర్చుకున్న 228 అమ్మఒడి వాహనాలు, రెండు వందల నాలుగు 108 వాహనాలు, 34 హార్సే వాహనాలను ఆగస్టు ఒకటో తేదీన ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దందాను అరికట్టాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్/విలేకరులు



విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని నియంత్రించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతమైంది. హైదరాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, హన్మకొండ, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో శాంతియుతంగా బంద్ కార్యక్రమం చేస్తున్న విద్యార్థులను పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో మంత్రుల నివాస ముట్టడికి వెళ్లిన నాయకులు, విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేసి.. చొక్కాలు చింపి లాక్కెళ్లారు. ఈ క్రమంలో ఉద్రిక్తత ఏర్పడింది. ఖమ్మం జిల్లా కేంద్రంలో బంద్ పాటించాలని కోరిన వామపక్ష విద్యార్థి సంఘాల నాయకత్వంపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బౌన్సర్లతో దాడి చేయించడాన్ని విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీలు ఖండించాయి. అరెస్టులను ఖండిస్తూ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయి.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయాల ముట్టడికి ప్రయత్నించిన వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు నాయకులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు(ఎస్ఎఫ్ఐ), పుట్టా లక్ష్మణ్(ఏఐఎస్ఎఫ్), పరుశరాం, ఎస్.నాగేశ్వరరావు, రామకృష్ణ, మహేష్ (పీడీఎస్‌యు), మల్లేష్ (ఏఐడీఎస్ఓ), గవ్వ వంశీధర్‌రెడ్డి(ఏఐఎస్‌బి), మురళీ (ఏఐఎఫ్‌డీఎస్), విజయ్(పీడీఎస్‌యు(వి)) మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం సక్రమంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో సౌకర్యాలు లేవన్నారు. నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో టీచర్స్ లేరని, రాష్ట్రంలో 24 వేల టీచర్స్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని చెప్పారు. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మన ఊరు -మన బస్తీ - మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలని కోరారు.

రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దందాను అరికట్టేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదని విమర్శించారు. లక్షల రూపాయల ఫీజులు, డొనేషన్ల పేరుతో దోచుకుంటున్నా కనీసం ప్రభుత్వం తల్లిదండ్రులకు భరోసానిచ్చే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బడ్జెట్ పాఠశాలలకు ఎలాంటి రాయితీలూ ఇవ్వడం లేదని, కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగా కమర్షియల్ ట్యాక్స్, కరెంట్ బిల్లులు, వాటర్ బిల్లులు వసూలు చేస్తున్నారని తెలిపారు. కనీసం కమర్షియల్ పరిధిలో నుంచి డొమెస్టిక్ పరిధిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడి సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు తీవ్ర తోపులాట జరిగింది. లాఠీలతో విద్యార్థులను కొడుతూ.. చొక్కాలు చించి లాక్కెళ్లారు.

ఖమ్మం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దౌర్జన్యం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కానీ ఖమ్మం నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బంద్ నిర్వహించడానికి వెళ్లిన ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులపై పాఠశాల యాజమాన్యం రౌడీలను పట్టి దాడి చేయించింది. గాయపడిన వారు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. దాడిని సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ (ఎంఎల్), ప్రజాపంథా, న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, గోకినపల్లి వెంకటేశ్వరరావు, మందుల రాజేంద్రప్రసాద్ ఖండిస్తున్నట్టు పత్రిక ప్రకటనలో తెలిపారు. అన్ని విద్యా సంస్థలు బంద్‌కు సహకరించాయని, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం మాత్రమే సహకరించకుండా.. అక్కడికి వెళ్లిన విద్యార్థి నాయకులపై నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాసరావు కిరాయి గూండాలతో దాడిచేయించి గాయపరిచారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పైగా పోలీసులకు తప్పుడు రిపోర్టు ఇచ్చి అరెస్టు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా చరిత్రలో ఏ విద్యా సంస్థా ఇటువంటి గూండాగిరికి పాల్పడలేదన్నారు. అన్ని నిబంధనలను ఉల్లంఘించి, విపరీతమైన ఫీజులతో విద్యార్థులను పీడిస్తూ, గూండాలను పెంచి పోషించి బరితెగించి వ్యవహరిస్తున్న ఢిల్లీ స్కూల్ యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు.

22,23న రెజ్లింగ్ ట్రయల్స్

సెలక్షన్స్ రూల్స్‌పై సర్వత్రా ఆసక్తి

న్యూఢిల్లీ : భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) నియమించిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అడ్ హాక్ కమిటీ ఆసియా క్రీడల జట్ల ఎంపికకు సెలక్షన్ ట్రయల్స్‌పై ఎట్టకేలకు నిర్ణయం తీసుకుంది. ఆసియా క్రీడలకు జట్లను పంపేందుకు రెజ్లింగ్ క్రీడాంశం వరకు జులై 10 వరకు గడువు ఇవ్వాలని ఆసియా ఒలింపిక్ కమిటీని (ఓసీఏ) ఐఓఏ అభ్యర్థించగా.. అందుకు ఓసీఏ నిరాకరించింది. దీంతో రెజ్లింగ్ ట్రయల్స్‌కు షెడ్యూల్ ప్రకటించాలని అడ్‌హాక్ కమిటీని ఐఓఏ సూచించింది. జులై 22, 23న న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తామని అడ్‌హాక్ కమిటీ చీఫ్ భూపిందర్ సింగ్ బజ్వా వెల్లడించారు. 'జులై 22, 23న జాతీయ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహణకు నిర్ణయించాం. తొలి రోజు ట్రయల్స్‌లో గ్రీకో రోమన్, మహిళా రెజ్లర్లు పోటీపడతారు. రెండో రోజు ట్రయల్స్‌లో మెన్స్ ఫ్రీ స్టయిల్ రెజ్లర్లకు పోటీలు ఉంటాయి. అండర్-20 రెజ్లర్లకు ట్రయల్స్‌లో పోటీపడే అవకాశం ఇవ్వాలని అనుకున్నాం. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పోటీపడుతున్న యువ రెజ్లర్లు జులై 21న స్వదేశానికి రానున్నారు. సెలక్షన్ ట్రయల్స్ నిబంధనలు, ఫార్మాట్‌పై నిర్ణయం తీసుకోలేదు. ఆ వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని' బజ్వా అన్నారు.

రెజ్లింగ్ వర్గాల్లో ఆసక్తి : బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల కేసులో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన ఆరుగురు రెజ్లర్లకు ట్రయల్స్‌లో మినహాయింపు ఇస్తారా? లేదా ? అనేది ఆసక్తిగా మారింది. ఆందోళనలో పాల్గొన్న ఆరుగురు రెజ్లర్లు శారీరకంగా, మానసికంగా ట్రయల్స్‌లో పోటీపడే స్థితిలో లేనందున.. ప్రాథమిక ట్రయల్స్‌లో విజేతగా నిలిచిన రెజ్లర్‌తో ఆరుగురు రెజ్లర్లకు సింగిల్ బౌట్ నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. అడ్‌హాక్ కమిటీ నిర్ణయంపై కొందరు విమర్శలు గుప్పించారు. దీంతో ఆరుగురు రెజ్లర్లకు ట్రయల్స్ నిర్వహణపై ఏం చేయాలని ఆలోచన చేస్తుంది. భారత ఒలింపిక్ సంఘం, క్రీడా మంత్రిత్వ శాఖలను సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని బజ్వా తెలిపారు. బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్ ప్రస్తుతం విదేశాల్లో శిక్షణలో ఉన్నారు. ఆరుగురు రెజ్లర్లను రిజర్వ్ క్రీడాకారులుగా ఎంపిక చేసి.. ఆగస్టులో రౌండ్ రాబిన్ పద్దతిలో పోటీలు నిర్వహించి ఉత్తమ రెజ్లర్‌ను ఆసియా క్రీడల్లో పోటీలకు ఎంపిక చేయటం సముచితంగా ఉంటుందని అడ్‌హాక్ కమిటీ సభ్యుడు, కోచ్ సింగ్ అన్నారు. ఆసియా క్రీడలకు గ్రీకో రోమన్, ఫ్రీ స్టయిల్ (మెన్), ఫ్రీ స్టయిల్ (ఉమెన్) ఫార్మాట్లలో ఒక్కో ఫార్మాట్‌లో ఆరు వెయిట్ విభాగాల చొప్పున ఓవరాల్‌గా 18 వెయిట్ విభాగాల్లో ఎంపిక ట్రయల్స్ నిర్వహించాల్సి ఉంది.



ఆసియా క్రీడలకు దీప

జిమ్నాస్టిక్స్ జట్టులో చోటు

భువనేశ్వర్ : 21 నెలల నిషేధం ముగించుకుని నేరుగా ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్‌లో పోటీపడిన భారత స్టార్ జిమ్నాస్ట్ దీప కర్మాకర్ ఘనంగా పునరాగమనం చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంది. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో రెండు రోజుల పాటు జాతీయ సెలక్షన్ ట్రయల్స్‌లో దీప కర్మాకర్ పోటీపడింది. వాల్ట్ ఈవెంట్‌లో 360 డిగ్రీల ఫ్రంట్, 360 డిగ్రీల బ్యాక్‌తో పాటు బీమ్‌పైనా మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఆకట్టుకునే ప్రదర్శన చేసిన దీప కర్మాకర్ తొమ్మిది మందితో కూడిన ఆసియా క్రీడల భారత జిమ్నాస్ట్ జట్టులో చోటు సాధించింది. ఆసియా క్రీడల్లో వాల్ట్‌లో దీప కర్మాకర్ 540 ఫ్రంట్, 720 బ్యాక్ ప్రదర్శన కనబర్చనుందని ఆమె కోచ్ బిశ్వేశ్వర్ నంది తెలిపారు.



భారత జిమ్నాస్ట్ జట్టు : దీప కర్మాకర్, ప్రణతి దాస్, ప్రణతి నాయక్, సమంత, బిడిశ గయాన్ (మహిళలు). యోగేశ్వర్ సింగ్, రాకేశ్ పాత్ర, తపన్ మోహంతి, గౌరవ్ కుమార్, సత్యజిత్ మండల్, అనాస్ అలీ షేక్ (పురుషులు).

భారత్, వెస్టిండీస్ తొలి టెస్టు మాయజాలంతో మొదలైంది. టాస్ ఓడిన టీమ్ ఇండియా.. తొలి సెషన్లోనే స్పిన్‌ను ప్రయోగించి ఆతిథ్య కరీబియన్లను కంగుతినిపించింది. అశ్విన్, జడేజాలకు తోడు శార్దుల్ మెరవటంతో లంచ్‌లోపే వెస్టిండీస్ 4 వికెట్లు చేజార్చుకుంది. రోహిత్‌సేన తొలి సెషన్లోనే పట్టు సాధించింది!.

మాయతో మొదలైంది!

- అశ్విన్, జడేజా మాయజాలం
- వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 68/4
- భారత్, విండీస్ తొలి టెస్టు

నవతెలంగాణ-రొజొ



మాయగాళ్లు మెరిశారు. కరీబియన్ గడ్డపై తొలి సెషన్లోనే స్పిన్ మ్యాజిక్‌తో అదరగొట్టారు. ట్రంప్‌కార్డ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ (2/25), రవీంద్ర జడేజా (1/6) బంతిని తిప్పేయగా.. కరీబియన్ బ్యాటర్లు విలవిల్లాడారు. కొత్త బంతితో మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగినా.. వికెట్ కాపాడుకున్న విండీస్ స్పిన్నర్ల రాకతో చతికిల పడింది. తొలి సెషన్‌లో 28 ఓవర్లలో 68 పరుగులు చేసిన వెస్టిండీస్ 4 వికెట్లు కోల్పోయింది.

మ్యాజిక్ షో : టాస్ నెగ్గిన వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇక్కడ తొలి రెండు రోజులు బ్యాటింగ్‌కు అనుకూలం. దీంతో కరీబియన్లు మంచి స్కోరుపై కన్నేశారు. మహ్మద్ సిరాజ్, జైదేవ్ ఉనద్కత్‌లు కొత్త బంతితో విండీస్ ఓపెనర్లను ఇబ్బంది పెట్టారు. అయినా, క్రెయిగ్ బ్రాత్‌వేట్ (20), చందర్‌పాల్ (12) నిలబడ్డారు. ఈ పిచ్ సంప్రదాయంగా స్పిన్‌కు అనుకూలం. దీంతో కెప్టెన్ రోహిత్ శర్మ కాస్త ముందునే స్పిన్నర్ల చేతికి బంతి అందించాడు. రవిచంద్రన్ అశ్విన్ 10 ఓవర్లలో 25 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్లు ఇద్దరూ అశ్విన్ మాయలో పడిపోయారు. తొలి వికెట్‌కు 31 పరుగులు జోడించిన బ్రాత్‌వేట్, చందర్‌పాల్ అశ్విన్ మాయకు పెవిలియన్‌కు చేరారు. శార్దుల్ ఠాకూర్ ఓవర్లో రేమన్ రీఫర్ (2) నిష్క్రమించగా.. లంచ్ విరామానికి చివరి బంతికి జెర్మైన్ బ్లాక్‌వుడ్ (14)ను రవీంద్ర జడేజా సాగనంపాడు. అరంగేట్ర బ్యాటర్ అలిక్ ఆల్తానెజ్ (13 బ్యాటింగ్, 26 బంతుల్లో 2 ఫోర్లు) తొలి సెషన్‌లో అజేయంగా నిలిచాడు.

యశస్వి, కిషన్ ఇన్ : వెస్టిండీస్‌తో తొలి టెస్టుకు భారత్ ఇద్దరు యువ ఆటగాళ్లను బరిలో నిలిపింది. యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్‌లు తొలి టెస్టు అవకాశం దక్కించుకున్నారు. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా రానుండగా.. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ స్థానంలో ఇషాన్ కిషన్ వికెట్ కీపర్‌గా తుది జట్టులో నిలిచాడు. ఆల్‌రౌండర్లు జడేజా, శార్దుల్ నిలువగా.. సిరాజ్‌కు తోడుగా జైదేవ్ ఉనద్కత్ రెండో పేసర్‌గా ఎంపికయ్యాడు.

9.30 గంటల వ్యత్యాసం : వెస్టిండీస్‌తో తొలి టెస్టు మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 7.30 గంటలకు ఆరంభమైంది. కరీబియన్ దీవులతో భారత కాలమానం తొమ్మిది గంటల 30 నిమిషాలు వ్యత్యాసం. దీంతో మూడో సెషన్ ముగిసే సరికి భారత్‌లో అర్థరాత్రి 3 గంటలు అవుతుంది.

స్కోరు వివరాలు :

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ : క్రెయిగ్ బ్రాత్‌వేట్ (సి) రోహిత్ (బి) అశ్విన్ 20, చందర్‌పాల్ (బి) అశ్విన్ 12, రేమన్ రీఫర్ (సి) ఇషాన్ (బి) ఠాకూర్ 2, బ్లాక్‌వుడ్ (సి) సిరాజ్ (బి) జడేజా 14, ఆల్తానెజ్ నాటౌట్ 13, ఎక్స్‌ట్రాలు : 7, **మొత్తం : (28 ఓవర్లలో 4 వికెట్లకు) 68.**

వికెట్ల పతనం : 1-31, 2-38, 3-47, 4-68.

బౌలింగ్ : మహ్మద్ సిరాజ్ 6-2-17-0, జైదేవ్ ఉనద్కత్ 5-2-7-0, రవిచంద్రన్ అశ్విన్ 10-3-25-2, శార్దుల్ ఠాకూర్ 3-1-7-1, రవీంద్ర జడేజా 2-0-6-1.



అభిషేక్ పాల్‌కు కాంస్య పతకం

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్

బ్యాంకాక్ (థాయ్‌లాండ్)

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో టీమ్ ఇండియా బోణీ కొట్టింది. ఆసియా అథ్లెటిక్ సమాఖ్య ఏర్పాటై 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ మెగా పోటీల తొలి రోజే భారత్ పతకం సాధించింది. 10000 మీటర్ల రేసులో భారత స్ప్రింటర్ అభిషేక్ పాల్ కాంస్య పతకం సాధించాడు. పది కిమీ నడక రేసును అభిషేక్ పాల్ 29.33.26 సెకండ్లలో పూర్తి చేశాడు. డెకథ్లాన్ తొలి రోజు పోటీల్లో తేజస్విన్ శంకర్ ఆకట్టుకున్నాడు. 4124 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన తేజస్విన్ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో తొలి పసిడి దిశగా దూసుకెళ్తున్నాడు. మహిళల జావెలిన్ త్రోలో అన్ను రాయ్ 59.10 మీటర్ల త్రోతో నాల్గో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది అన్ను రాయ్ 60 మీటర్ల మార్క్‌ను చేరుకోవాల్సి ఉంది. మెన్స్ 400 మీటర్ల పరుగులో రాజేశ్ రమేశ్, మహ్మద్ అజ్మల్‌లు ఫైనల్స్‌కు అర్హత సాధించారు. 45.76 సెకండ్లతో తొలి సెమీఫైనల్లో నాల్గో స్థానంలో నిలిచిన అజ్మల్.. నాన్ ఆటోమెటిక్ అథ్లెట్లలో వేగవంతమైన స్ప్రింటర్‌గా మెడల్ రేసుకు చేరుకున్నాడు. 45.91 సెకండ్లతో రెండో సెమీఫైనల్లో మూడో స్థానంలో నిలిచిన రమేశ్ నేడు పతకం కోసం పరుగెత్తనున్నాడు. మహిళల 400 మీటర్ల హీట్స్‌లో 53.58 సెకండ్లతో మెరిసిన ఐశ్వర్య మిశ్రా ఫైనల్స్‌కు అర్హత సాధించింది. మహిళల 1500య మీటర్ల రేసు ఫైనల్లో 4.27.61 సెకండ్లతో లిలి దాస్ ఏడో స్థానంలో నిలిచింది.

ప్రత్యేక సందర్భంలో నిర్వహిస్తున్న ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌కు హిందూ దేవుడు 'హనుమంతుడు'ని అధికారిక మస్కట్‌గా ప్రకటించిన సంగతి తెలిసిందే. అథ్లెట్లకు ఉండాల్సిన లక్షణాలు హనుమాన్‌లో ఉన్నాయని ఈ సందర్భంగా ఆసియా అథ్లెటిక్స్ సమాఖ్య వెల్లడించింది.



ఆదుకున్న హనుమ విహారి

- అర్థ సెంచరీతో కెప్టెన్సీ ఇన్నింగ్స్
- సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్ 182/7

దులీప్ ట్రోఫీ ఫైనల్

బెంగళూర్ : తెలుగు తేజం హనుమ విహారి (63, 130 బంతుల్లో 9 ఫోర్లు) అర్థ సెంచరీతో రాణించాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో వెస్ట్ జోన్‌పై కెప్టెన్సీ ఇన్నింగ్స్ నమోదు చేసిన హనుమ విహారి సౌత్ జోన్‌కు గౌరవ ప్రద స్కోరు అందించాడు. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 182/7తో కష్టాల్లో కూరుకుంది. రవికుమార్ సమర్థ్ (7) విఫలం కాగా.. మయాంక్ అగర్వాల్ (28), తిలక్ వర్మ (40) మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. కెప్టెన్ హనుమ విహారి అర్థ సెంచరీతో ఓ ఎండ్‌లో మెరిసినా.. లోయర్ మిడిల్ ఆర్డర్ కుప్పకూలింది. రికీ భుయ్ (9), సచిన్ బేబి (9), సాయి కిశోర్ (5) విఫలమయ్యారు. వాషింగ్టన్ సుందర్ (9 బ్యాటింగ్), విజయ్ కుమార్ వైశాక్ (5 బ్యాటింగ్) అజేయంగా ఆడుతున్నారు. ఆరంభంలోనే రెండు వికెట్లు చేజార్చుకున్న సౌత్ జోన్‌ను తెలుగు తేజాలు తిలక్ వర్మ, హనుమ విహారి ఆదుకున్నారు. కీలక భాగస్వామ్యంతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. అర్థ సెంచరీకి చేరువలో తిలక్ నిష్క్రమించగా.. 103 బంతుల్లో 8 ఫోర్లతో హనుమ విహారి అర్థ శతకం నమోదు చేశాడు. లంచ్ సమయానికి 100/2తో మెరుగ్గానే కనిపించిన సౌత్ జోన్.. టీ సమయానికి 166/6తో కీలక వికెట్లు చేజార్చుకుంది. వెస్ట్ జోన్ బౌలర్లలో అర్జాన్ (2/45), చింతన్ (2/27), శామ్స్ మిలాని (2/19) రెండేసి వికెట్లు పడగొట్టి రాణించారు. హనుమ విహారి, తిలక్ వర్మ మెరిసినా.. తొలి రోజు ఆటలో వెస్ట్ జోన్ పైచేయి సాధించింది. వెస్ట్ జోన్ తరఫున పుజారా, పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్, సూర్యకుమార్ యాదవ్ ఆడుతున్నారు.



దంబుల్లాలో భారత్, పాక్ ఢీ

- ఆసియా కప్ షెడ్యూల్ ఖరారు!

న్యూఢిల్లీ : ఆసియా కప్‌పై మరోసారి నెలకొన్న సందిగ్ధతలు క్రమంగా తొలుగుతున్నాయి. పాకిస్థాన్‌లో నాలుగు మ్యాచులు, శ్రీలంకలో తొమ్మిది మ్యాచుల హైబ్రిడ్ మోడల్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నూతన మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్ జకా అష్రాఫ్ అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. డర్బన్‌లో ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ సమావేశం (సీఈసీ) సందర్భంగా బీసీసీఐ కార్యదర్శి జై షా, జకా అష్రాఫ్‌లు ముఖాముఖి భేటిలో ఆసియా కప్ షెడ్యూల్‌ను ఖరారు చేసినట్టు ఐపీఎల్ చైర్మెన్ అరుణ్ కుమార్ ధుమాల్ తెలిపారు. ఆగస్టు 31-సెప్టెంబర్ 17కు ఆసియా కప్ పాకిస్థాన్, శ్రీలంక వేదికగా జరుగనుంది. స్వదేశంలో నేపాల్‌తో పాకిస్థాన్ ఓ మ్యాచ్ ఆడనుండగా.. మిగతా మూడు మ్యాచుల్లో బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్.. బంగ్లాదేశ్, శ్రీలంక.. శ్రీలంక, అఫ్ఘనిస్థాన్‌లు పోటీపడనున్నాయి. క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న భారత్, పాకిస్థాన్ మ్యాచుకు శ్రీలంకలోని దంబుల్లా స్టేడియం వేదిక కానుంది. గ్రూప్ దశతో పాటు సూపర్-4 పోరు దంబుల్లాలోనే షెడ్యూల్ చేశారు. భారత్, పాకిస్థాన్ ఫైనల్స్‌కు చేరితే టైటిల్ పోరు సైతం దంబుల్లాలోనే నిర్వహించనున్నారు. ఆసియా కప్ కోసం భారత జట్టు పాక్ పర్యటనకు వస్తేనే.. 2023 వన్డే వరల్డ్‌కప్ కోసం పాక్ జట్టు భారత్‌లో అడుగు పెడుతుందని పీసీబీ నూతన మేనేజ్‌మెంట్ పేచి పెట్టిగా.. బీసీసీఐ ఆ వాదనలను తోసిపుచ్చింది. ఐసీసీ ఈవెంట్లకు సంబంధించి సభ్యుల ప్రాతినిధ్య ఒప్పందం (ఎంపీఏ) అమల్లో ఉంటుందని.. లేదంటే లీగల్, ఫైనాన్షియల్ చర్యలకు అవకాశం ఉంటుందని ఐసీసీ సభ్యుడు ఒకరు తెలిపారు. ఐసీసీ ఎంపీఏ 2023లో ముగియనుండగా.. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ఈ నిబంధనలు వర్తించకపోవటం గమనార్హం.




నడికర్ తిలకంతో మలయాళంలోకి మైత్రి ఎంట్రీ

స్టార్ హీరోలతో అనేక బ్లాక్ బస్టర్‌లను అందించి టాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థగా నిలిచిన మైత్రీ మూవీ సంస్థ మలయాళంలోకి అడుగు పెడుతోంది. మలయాళ స్టార్ హీరో టోవినో థామస్‌తో 'నడికర్ తిలకం' అనే భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించ నుంది. 'డ్రైవింగ్ లైసెన్స్' దర్శకుడు లాల్ జూనియర్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, అల్లన్ ఆంటోని, అనూప్ వేణు గోపాల్ ఈ చిత్రానికి నిర్మాతలు. ఈ చిత్ర ముహూర్త వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా కొచ్చిలో ప్రారంభమైంది. 120 రోజుల పాటు వివిధ లొకేషన్లలో ఈ చిత్రాన్ని షూట్ చేయనున్నారు. టోవినో థామస్ ఈ చిత్రంలో అనేక సవాళ్ళతో కూడిన సూపర్ స్టార్ డేవిడ్ పడిక్కల్ పాత్రను పోషిస్తున్నారు. సౌబిన్ షాహిర్ బాల పాత్రలో కనిపించనుండగా, భావన కథానాయిక. ధ్యాన్ శ్రీనివాసన్, అనూప్ మీనన్, షైన్ టామ్ చాకో, అజు వర్గీస్, శ్రీనాథ్ భాసి, లాల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: లాల్ జూనియర్, డీవోపీ: ఆల్బీ, సంగీతం: యక్జాన్ గారి పెరీరా, నేహా నాయర్, స్క్రీన్ ప్లే: సువిన్ ఎస్ సోమశేఖరన్, ఎడిటింగ్: రతీష్ రాజ్, ప్రొడక్షన్ డిజైనర్: ప్రశాంత్ మాధవ్.



లాల్ జూనియర్, టోవినో థామస్

నవచిత్రం



రజనీకాంత్

షూటింగ్ పూర్తి చేసిన మొయిద్దీన్ భాయ్

లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా రజనీకాంత్ కనిపించనున్నారు. జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ సినిమాలో రజని పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయ్యింది. ఈ విషయాన్ని దర్శకురాలు ఐశ్వర్య రజనీకాంత్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. 'మీతో సినిమా చేయటం ఓ అద్భుతం. నాన్నా.. మీరు ఎప్పుడూ నటనతో మ్యాజిక్ చేస్తుంటారు. 'లాల్ సలాం'లో మొయిద్దీన్ పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి' అని ఆమె పేర్కొన్నారు. రజినీకాంత్ సహా యూనిట్ మొత్తం కలిసి దిగిన ఫొటోను కూడా ఆమె షేర్ చేశారు.

ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, 'మా బ్యానర్‌లో రజనీకాంత్ నటించటం మాకెప్పుడూ గర్వకారణంగానే ఉంటుంది. ఆయన్ని ఓ పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారు. ఐశ్వర్యా రజనీకాంత్ పర్‌ఫెక్ట్ ప్లానింగ్‌తో ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ని పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అలాగే మరో వైపు కమల్ హాసన్, డైరెక్టర్ శంకర్ కాంబోలో రూపొందుతున్న 'ఇండియన్ 2', అరుణ్‌విజయ్, ఎమీజాక్సన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న 'మిషన్ చాప్టర్ 1', అజిత్‌తో చేస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'విడా ముయర్చి', '2018' వంటి బ్లాక్ బస్టర్ మూవీని తెరకెక్కించిన దర్శకుడు జూడ్ ఆంథని జోసెఫ్ దర్శకత్వంలోనూ ఓ భారీ చిత్రం.. ఇలా క్రేజీ ప్రాజెక్ట్స్‌లో మా లైకా ప్రొడక్షన్స్ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది' అని తెలిపారు.

ఆరాధ్య..కి ప్రేమికులు ఫిదా

విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న చిత్రం 'ఖుషి'. బుధవారం ఈ చిత్రం నుంచి రెండో పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. 'ఆరాధ్య..' అంటూ సాగే ఈ పాట ఇప్పుడు ప్రేమికుల గీతంగా నిలవడం విశేషం. ఈ పాటను దర్శకుడు శివ నిర్వాణ తెలుగులో రాయగా, తమిళంలో మదన్ కార్కీ సాహిత్యాన్ని అందించారు. తెలుగు, తమిళంలో సిధ్ శ్రీరామ్, చిన్మయి ఆలపించారు. హిందీలో జుబిన్ నాటియల్, పలక్ ముచ్చల్, కన్నడలో హరిచరణ్ శేషాద్రి, చిన్మయి, మలయాళంలో కేఎస్ హరిశంకర్, శ్వేతా మోహన్ ఆలపించారు. హిషామ్ అబ్దుల్ వాహబ్ అందించిన బాణీ శ్రోతలకు వినసొంపుగా ఉంది. అలాగే సమంత, విజయ్ కెమిస్ట్రీ మరింతగా హైలెట్ అవుతోంది. శివ నిర్వాణ కొరియోగ్రఫీ అందరినీ ఆకట్టుకుంటోంది. దీంతో ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ ఫిదా అయిపోయారు. తొలిపాట 'నా రోజా నువ్వే' యూట్యూబ్‌లో వంద మిలియన్లకు చేరువలో ఉంది. ఈ సెకండ్ సింగిల్ 'ఆరాధ్య' కూడా ట్రెండింగ్ అవ్వడం ఖాయమని అంటోంది చిత్ర బృందం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాని సెప్టెంబర్ 1న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నారు. జయరాం, సచిన్ ఖేడేకర్, మురళీ శర్మ, లక్ష్మీ, అలీ నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు : నవీన్ యేర్నేని, రవిశంకర్ యలమంచిలి.



సమంత, విజయ్ దేవరకొండ

మాస్‌కి కనెక్ట్ అయ్యే కాన్సెప్ట్



ఆనంద్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన చిత్రం 'బేబీ'. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్‌కేఎన్ నిర్మించారు. సాయి రాజేష్ దర్శకుడు. ఈ సినిమా ఈనెల 14న రిలీజ్ అవుతోంది. ఈ నేపథ్యంలో హీరో ఆనంద్ దేవరకొండ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'ఇప్పటి వరకు పక్కింటి అబ్బాయిలా కనిపించే సినిమాలు చేశాను. కానీ మొదటి సారి ఓ వైడ్ రేంజ్ ఆడియెన్స్‌ను పలకరించే సినిమాతో వస్తున్నాను. ఇందులోని పాత్రను పోషించగలననే నమ్మకాన్ని నాలో దర్శకుడు సాయి రాజేష్ నింపాడు. నా కెరీర్‌లో బేబీ ఎప్పటికీ నిలిచిపోతుంది. ప్రేమలో సంతోషం, బాధ అన్నీ ఉంటాయి. ఆ ఎమోషన్స్‌ను బాగా చూపించాం. ట్రైలర్‌లో చూపించిన ఎమోషన్ కంటే సినిమాలో మరో యాభై శాతం ఎక్కువే ఉంటుంది. తొలిప్రేమ అనేది ఎప్పటికీ ఓ అందమైన అనుభూతి. దాన్నే ఈ సినిమాలో చక్కగా చూపించాం. ప్రేమ మీద ఎన్నో సినిమాలు వచ్చాయి. కానీ ఈ సినిమాలో ప్రేమను దర్శకుడు సాయిరాజేష్ తన కోణంలోంచి చూపించారు. ఆయన రైటింగ్ కొత్తగా ఉంటుంది. హీరో, హీరోయిన్లు ప్రేమలోఉన్నా, విడిపోతున్నా ప్రేక్షకులు ఫీల్ అవ్వాలంటే దానికి మ్యూజిక్ ముఖ్యం. విజయ్ బుల్గానిన్ అద్భుతమైన సంగీతం, ఆర్ఆర్ అందించారు. ఇందులో వైష్ణవీ చైతన్య అద్భుతంగా నటించింది.

నాకు ఇంత వరకు థియేట్రికల్ హిట్ లేదు. మా సినిమా బజ్ చూసి, ట్రైలర్ రియాక్షన్ చూసి, పాటలకు వచ్చి చూసిన రెస్పాన్స్‌తో వేసిన ప్రీమియర్స్ హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఈ సినిమాకు యూత్‌తో పాటు మాస్ జనాలూ కనెక్ట్ అవుతారు. నా కెరీర్‌లో 'బేబీ'ది గ్రేట్ జర్నీ. ప్రస్తుతం 'గం గం గణేశా' సినిమా షూటింగ్ పూర్తి కాబోతోంది.

హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్



శివ రాజ్‌కుమార్

శివరాజ్ కుమార్ నటిస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఘోస్ట్'. ఈ పాన్ ఇండియా సినిమాకి దర్శకుడు శ్రీని దర్శకుడు. రాజకీయ నాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శివరాజ్ కుమార్ పుట్టినరోజుని పురస్కరించుకుని మేకర్స్ ఈ చిత్రం నుండి బిగ్ డాడీ టీజర్‌ని బుధవారం రిలీజ్ చేశారు.

'ఈ టీజర్‌నిలో షాట్స్, 'మీరు గన్నుతో ఎంత మందిని భయపెట్టారో అంత కంటే ఎక్కువ మందిని నేను నా కళ్ళతో భయపెట్టాను. దే కాల్ మీ ఓ జీ... ఒరిజినల్ గ్యాంగ్ స్టర్" అనే పవర్‌ఫుల్ డైలాగ్, శివన్న (శివరాజ్‌కుమార్) టెర్రిఫిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో సూపర్ స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. అర్జున్ జన్య అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఫిల్మ్‌కి తగ్గ లైటింగ్ మూడ్‌ను అందించిన సినిమాటోగ్రాఫర్ మహేష్ సింహా పనితనం ఆకట్టుకుంటుంది. 'బిగ్ డాడీ'గా ఏకంగా వార్ టాంకర్‌నే తెచ్చిన దర్శకుడు శ్రీని విజన్‌ను మెచ్చుకోకుండా ఉండలేం. నిర్మాత సందేశ్ నాగరాజ్ అత్యంత భారీ వ్యయంతో ఈ చిత్రాన్ని టెక్నికల్‌గా టాప్ లెవెల్‌లో నిర్మిస్తున్నారు అని చిత్ర బృందం పేర్కొంది. అనుపమ్ ఖేర్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్య ప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని కన్నడ, తెలుగు, హిందీ, తమిళం, మలయాళం భాషల్లో దసరా కానుకగా భారీ స్థాయిలో విడుదల చేస్తున్నారు.

థియేటర్లు పెంచుతున్నాం



సుభాష్ కట్టా, దివ్య భావన, ఆర్యన్‌గౌరా

ఆర్యన్‌గౌరా, మిస్టీ చక్రవర్తి జంటగా నటించిన చిత్రం 'ఓ సాథియా'. దివ్యభావన దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తన్వికా-జశ్వికా క్రియేషన్స్ పతాకంపై సుభాష్ కట్టా, చందన కట్టా నిర్మించారు. ఈనెల 7న ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా విడుదలైన ఈ సినిమాకి ప్రేక్షకులనుండి మంచి స్పందన లభిస్తుండటంతో చిత్ర బృందం సక్సెస్‌మీట్ ఏర్పాటు చేసింది.

దర్శకురాలు దివ్యభావన మాట్లాడుతూ,'మా సినిమాకి వచ్చిన చక్కటి రెస్పాన్స్ చూసి చాలా ఆనందపడ్డాను. కానీ చాలా చోట్ల, చాలా జిల్లాల్లో ఈ సినిమా థియేటర్లలో విడుదల కాలేదని డిప్రెషన్‌కి లోనయ్యాను' అని అన్నారు.

సినిమా చూసిన ప్రతి ఒక్కరూ సినిమా గురించి గొప్పగా మాట్లాడుతుండటంతో రెండోవారంలో థియేటర్లను పెంచుతున్నాం. మంచి కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా మరింత మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అని నిర్మాత సుభాష్ కట్టా చెప్పారు.

హీరో ఆర్యన్ మాట్లాడుతూ,' 'నేనూ, మా హీరోయిన్ థియేటర్లకు వెళ్లి పబ్లిక్ టాక్‌ను, రెస్పాన్స్‌ను కళ్లారా చూశాం. వారి స్పందన చూసిన తర్వాత సినిమా రెండో వారం నుండి పెద్ద ఎత్తున సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నాను. ఈ వారం మంచి థియేటర్లను సంపాదించి మీ ముందుకు వస్తున్నాం. ప్రేక్షకులు ఆదరించి మా చిన్న సినిమాను బ్రతికించాలని కోరుకుంటున్నా' అని తెలిపారు.

ప్రయోగాత్మక చిత్రం

'బిగ్ బాస్' ఫేమ్ సయ్యద్ సోహైల్ రియాన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'మిస్టర్ ప్రెగ్నెంట్'. రూపా కొడవాయుర్ హీరోయిన్‌గా మైక్ మూవీస్ బ్యానర్‌లో అన్నపరెడ్డి అప్పిరెడ్డి, రవిరెడ్డి సజ్జల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ వింజనంపాటి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 18న విడుదలకు సిద్ధమవుతోంది. సినిమాలో హీరో సోహైల్ ప్రెగ్నెంట్‌గా కనిపించనున్నాడు. తెలుగు తెరపై ఇదొక కొత్త తరహా ప్రయత్నంగా చెప్పుకోవచ్చు. సినిమా అవుతట్ పుట్ విషయంలో మేకర్స్ సంతృప్తిగా ఉన్నారు. రిలీజ్‌కి కూడా ఆగస్టు 18 మంచి డేట్‌గా భావిస్తున్నారు. వైవిధ్యమైన సినిమాలకు ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో ఈ సినిమా మంచి సక్సెస్ సాధిస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. అలాగే మేకర్స్ సైతం సినిమా విజయంపై గట్టి నమ్మకంతో ఉన్నారు. అందరినీ అలరించే సినిమా' అని చిత్ర యూనిట్ తెలిపింది. సుహాసిని మణిరత్నం, రాజా రవీంద్ర, బ్రహ్మాజీ, అలీ, హర్ష నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ - నిజార్ షఫీ, సంగీతం - శ్రావణ్ భరద్వాజ్, ఎడిటింగ్ - ప్రవీణ్ పూడి, ఆర్ట్ - గాంధీ నడికుడికర్.



రూపా కొడవాయుర్, సోహైల్

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.